

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

16-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 105 పేజీలు : 10+4 వెల : 6.50


బ్రిటన్ పర్యటనకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ 5లో

కర్ణాటక బిజెపిలో సమూల ప్రక్షాళన

# 100 సీట్లు టార్గెట్


సోమవారం కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ పరిశ్రమ భూమి పూజ అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్. చిత్రంలో మంత్రి సబిత ఇంద్రారెడ్డి

## నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి

## హైదరాబాద్ చుట్టూ బిఆర్ఎస్ రెపరెపలు

## ఫాక్స్‌కాన్‌తో 35వేల మందికి ఉపాధి

## ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి

## భూమి పూజ అనంతరం సభలో మంత్రి కెటిఆర్

**ఇబ్రహీంపట్నం, మే 15, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు టార్గెట్‌గా ప్రతి ఒక్కరు కమీట్మెంట్‌తో పనిచేయాలని హైదరాబాద్ చుట్టుముట్టు ఉన్న నియోజకవర్గాలల్లో బిఆర్ఎస్ జెండాలు రెపరెపలాడాలని ఐటి,మున్సిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారవు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం రంగారెడ్డి పరిధిలోని కొంగరకలాన్‌లో ఏర్పాటు చేయనున్న ఎలక్ట్రానిక్ దిగ్గజం ఫాక్స్‌కాన్ పరిశ్రమకు మంత్రి కెటిఆర్,సబితా రెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలు ఆ సంస్థ చైర్మెన్ సిడ్నిలూతో కిలిసి భూమి పూజ చేయడం జరిగింది. ఉద్యోగాల కల్పనపై ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కెటిఆర్ పాల్గొని మాట్లాడారు.. కొంగరకాలాన్‌లో రూ.4000కోట్ల వ్యాయంతో ఏర్పాటు చేయబోయే ప్రపంచ ప్రక్యాతి గాంచిన ఎలక్ట్రానిక్ దిగ్గజం ఫాక్స్‌కాన్‌కు భూమి పూజ చేయడం సంతోషకరమన్నారు. ఫాక్స్‌కాన్ కంపనీ ఏర్పటుతో మొదటి దఫగా ప్రత్యేక్షంగా 35 వేల ఉద్యోగాలు వస్తున్నాయని పరోక్షంగా వేల మందికి ఉపాది లభిస్తుందన్నారు. ఐదేళ్ల తరువాత కొంగరకలాన్ ప్రాంతం గుర్తుపట్టరానంతగా అభివృద్ధి చెందుతుందని దీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వంతో కిలిసి ఫాక్స్‌కాన్ సంస్థ సంయుక్తంగా స్కిల్ డవలప్‌మేంట్ సెంటర్ ఏర్పాటు చేసి ≫2



# కొలిక్కిరాని కర్ణాటకం

## ఢిల్లీకి రావాలని ఇద్దరు నేతలకు వర్తమానం

## హైకమాండ్‌ను కలిసేందుకు సిద్ధరామయ్య యత్నాలు

## ఆల్‌దిబెస్ట్ చెప్పిన డికె శివకుమార్

## 135 మంది మద్దతు నాకే: డికె

**న్యూఢిల్లీ, మే 15:** కర్ణాటకలో భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్‌పార్టీలు ఇపుడు ముఖ్యమంత్రి అభ్యర్థిపై నెలకొన్న ఉత్కంఠ ఇప్పటికీ వీడలేదు. సీఎం రేసులో ఉన్న ఇద్దరునేతల్లో ఎవరిని వరిస్తుందన్న అంశంపై ఇప్పటికీ అధిష్టానం కొలిక్కి తీసుకురాలేదు. ఇరువురు నేతలను ఢిల్లీకి రమ్మన్న హైకమాండ్ ఆదేశాలతో సిద్ధరామయ్య ఇప్పటికే ఢిల్లీలో మకాంవేసారు. డికె మాత్రం అస్వస్థతగా ఉందని చివరిని మిషంలో పర్య టనను రద్దుచేసుకున్నారు. రేసులో ఉన్న ఇద్దరు నేత మాజీ సిఎం వెనువెంటనే ఢిల్లీకి పయనం కడితే సీనియర్ నాయకుడు, ట్రబుల్‌షూటర్ డికెశివకుమార్ మాత్రం ≫2



# 2 వేల కోట్ల అప్పు కోసం ఇండెంట్

## ఆర్బీఐకి అర్జీ పెట్టిన సర్కార్

## తొలి త్రైమాసికంలో అప్పు రూ.12,500 కోట్లు

## 2023-24 ఆర్థికంలో మొత్తం రూ.40,615.68 కోట్ల రుణం

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మరో 2 వేల కోట్ల అప్పుకోసం తెలంగాణ సర్కార్ ఇండెంటు పెట్టింది. 25 ఏళ్ల కాల పరిమితితో ఈ రుణాన్ని తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు దీనికి ≫2

# కర్ణాటకలో కాంగ్రెస్ హామీల అమలుకు రూ.62వేల కోట్లు!



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** కర్ణాటకలో అధికారంలో ఉన్న బిజెపిని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీతో గెలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వ ఏర్పాటులో తలమునకల వుతోంది. ముఖ్యమంత్రి పదవిలో ఎవురు కూర్చుపెట్టా లో తేల్చులేకపోతోంది. కాగా, కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి అనేక అంశాలు దోహదం చేసినప్పటికీ... మేనిఫెస్టోలో ప్రకటించిన ఐదుఉచిత పథకాలు మాత్రం సానుకూల ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన ఐదు గ్యారంటీలు అమలు చేస్తే.... ఏడాదికి సుమారు రూ.62వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఇది ఆ రాష్ట్ర బడ్జెట్‌లో దాదాపు 20శాతంతో సమానమని పలు సంస్థలు అంచనా వేస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలో ఇచ్చిన గ్యారంటీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత కరెంటుతో పాటు మహిళలకు నెలకు రూ.2వేలు, బిపిఎల్ కుటుంబానికి ఉచితంగా పది కిలోల బియ్యం, నిరుద్యోగులకు 3వేల భృతి,మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలు కీలకమైనవి. మత్స్యకారులకు ఉచితంగా 500 లీటర్ల డిజీల్ వంటివి వీటికి అదనం.ఇలా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలంటే ప్రభుత్వానికి ఏటా రూ.62వేల కోట్ల ఖర్చువుతుందని ఎకనామిక్ టైమ్స్ అంచనా వేసింది. జిఎస్టీ వసూళ్లలో (పెద్ద రాష్ట్రాల విభాగంలో)కర్ణాటక రికార్డు స్థాయి వృద్ధి కనబరుస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రెవెన్యూ వసూళ్ల లక్ష్యం రూ.72వేల కోట్లు, అయితే, జనవరి నాటికి దీన్ని అధిగమించి మొత్తం రూ.83వేల కోట్లను వసూలు చేసింది. బడ్జెట్ అంచనాల కంటే ఇది 15శాతం అధికం. ఈ నేపథ్యంలో కొత్తగా అధికారం చేపట్టబోయే కాంగ్రెస్ పార్టీకి... ఇచ్చిన హామీలను నెరవేర్చడం పెద్ద కష్టమేమీ కాకపోవచ్చని తెలుస్తోంది. అయినప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.5 లక్షల ఉద్యోగాలను భర్తీతో పాటు మొత్తంగా పది లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇది కూడా అమలు చేస్తే మాత్రం రాష్ట్ర బడ్జెట్‌పై ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్‌టీపీ విలీనం?

## డికె శివకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** కర్ణాటక పీసీసీ చీఫ్ డికె శివకుమార్‌కు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల సోమవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయనను కలిసిన ఫోటోను ఆమె ట్విట్టర్ వేదికగా షేర్ చేశారు. 'ప్రియమైన సోదరుడు డికె శివకుమార్ గారికి నా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు, అసెంబ్లీ ఎన్నికల్లో మీ పార్టీ ≫2

## గ్రాండ్ మాస్టర్ ప్రణీత్‌కు

# రూ.2.5 కోట్లు

## శిక్షణ కోసం కేటాయించిన సిఎం కెసిఆర్


సోమవారం సెక్రటేరియట్‌లో గ్రాండ్ మాస్టర్ ప్రణీత్‌ను అభినందిస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** అత్యంత పిన్న వయస్సులోనే చెస్ క్రీడల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన తెలంగాణ చెస్ క్రీడాకారుడు ఉప్పల ప్రణీత్(16) వరల్డ్ చెస్ ఫెడరేషన్ గ్రాండ్ మాస్టర్' హోదాకు అర్హత సాధించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఫెడరేషన్‌వారు గ్రాండ్ మాస్టర్ హోదాను ప్రకటించిన నేపథ్యంలో సిఎం కెసిఆర్ ప్రణీత్‌ను, వారి తల్లిదండ్రులను సోమవారం సెక్రటేరియట్‌కు పిలిపించుకుని ప్రణీత్‌ను దీవించారు. కష్టపడి ప్రణీత్‌కు శిక్షణ ఇప్పించి, గొప్పగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా సిఎం అభినందించారు. చెస్ క్రీడ పట్ల ప్రణీత్‌కు ఉన్న అభురుచి,కఠోర సాధనే తనను గ్రాండ్ మాస్టర్‌గా తీర్చిద్దాయని సిఎం అన్నారు. భవిష్యత్‌లో ప్రణీత్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తెలంగాణకు,భారత దేశానికి గొప్ప పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం తీసుకురావాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు. ≫2



# ఖర్గేపై రూ.100 కోట్ల పరువునష్టం దావా

**ఛండీగఢ్, మే 15:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు పంజాబ్ కోర్టు సోమవారం సమన్లు జారీచేసింది. బజరంగ్ దళ్ వివాదంలో ఆయనపై దాఖలైన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో ఈ సమన్లు ఇచ్చింది. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశమే అందుకు కారణమైంది. అధికారంలోకి వస్తే బజరంగ్‌దళ్, పిఎఫ్ఐ సంస్థలపై నిషేధం విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కర్ణాటక ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ప్రకటించింది. బజరంగ్‌దళ్‌పై నిషేధం విధిస్తామని ఆ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొనడం రాజకీయ రగడకు తెరతీసింది. దీనిపై హిందూ సంఘం నేత ఒకరు పరువు నష్టం కేసు వేయగా, పంజాబ్‌లోని సంగ్రూర్ కోర్టు ఖర్గేకు సమన్లు జారీచేసింది. అయితే ఎన్నికలకు ముందే తీవ్ర విమర్శలు రావడంతో కాంగ్రెస్ తన హామీపై వెనక్కి తగ్గిన విషయం విదితమే. బజరంగ్‌దళ్‌ను నిషేధించి ప్రతిపాదన ఏదీలేదని స్పష్టం చేసింది. ఇటీవల వెల్లడైన కర్ణాటక ≫2




## జిల్లాల్లో 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు

## మరో 3 రోజుల పాటు ఇదే తీరు

## 18 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్

## మంచిర్యాల జిల్లాలో వడదెబ్బకు కానిస్టేబుల్ మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 15:** రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. భానుడు సెగలు కక్కుతున్నాడు. నిప్పుల కుంపటిని తలపిస్తోంది. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడి ప్రతాపం ప్రారంభమవుతోంది. సాయంత్రం 5 గంటల వరకు కాలు బయటపెట్టలేని పరిస్థితులు రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్నాయి. మధ్యాహ్నం సమయంలో వీధులన్నీ నిర్మానుషంగా మారిపోతున్నాయి. నిత్యం ప్రయాణికులతో కిటకిట లాడే బస్టాండ్లు,ప్రధాన కూడళ్లు జన ≫7



# రేపు పాలీసెట్ పరీక్ష

## 296 కేంద్రాలు ఏర్పాటు..

## 1,05,656 మంది దరఖాస్తు

## ఉదయం 11 గంటల నుంచి 1.30 వరకు కొనసాగింపు: సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులలో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023 పరీక్ష రేపు(బుధవారం) జరగనుంది. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 1,05,656 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రాష్ట్రంలో 296 కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు సాంకేతిక విద్యామండలి కార్యదర్శి డాక్టర్ శ్రీనాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల ≫2

# అవినాష్‌కు మళ్లీ సిబిఐ నోటీసులు



## నేడు విచారణకు రావాలని ఆదేశం

## వివేకానంద రెడ్డి హత్య కేసు:

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి పక్షం రోజుల తరువాత ఈ కేసును విచారిస్తున్న సిబిఐ మరోసారి నోటీసులు జారీ చేసింది. మంగళవారం ఉదయం 11 గంటలకు హైద రాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి విచారణకు రావాలని వాట్సాప్ ద్వారా పంపిన నోటీసులో సిబిఐ అధికారులు ఆదేశించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే వున్న అవినాష్ రెడ్డి మంగళవారం నాడు ముందుగా వున్న కార్యక్రమాల నిమిత్తం పులివెందులకు వెళ్లాల్సి వుండగా, ఎట్టి పరిస్థితుల్లో అయినా విచారణకు రావాల్సిందేనని సిబిఐ అధికారులు ఆదేశించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించడం తెలిసిందే. ఆయన తండ్రి భాస్కర్ రెడ్డితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేయడం విదితమే. ఒక దశలో అవి నాష్ రె డ్డిని అరెస్టు చేస్తారని వార్తలు వచ్చినా సిబిఐ అధికారులు అరెస్టు చేయలేదు. ఇదే సమయంలో అవినాష్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు కూడా తిరస్కరించడ ం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే విచారణకు ప్రాధాన్యం ఏర్పడింది. ఈ విచారణలో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు ఏ అంశాలపై ప్రశ్నిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

**ఉదయ్‌కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్**

మరోవైపు ఈ కేసులో ఉదయ్‌కుమార్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. తనకు బెయిల్ ఇవ్వాలని ఉదయ్‌కుమార్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన నాంపల్లిలోని సిబిఐ కోర్టు, దీనిపై సిబిఐ అధికారుల నుంచి వచ్చిన అ భ్యంతరాలను పరిగణలోకి తీసుకుని దీనిని డిస్మిస్ చేసింది. ఉదయ్‌కుమార్‌కి బెయిల్ ఇస్తే దాని ప్రభావం వివేకా హత్య కేసు విచారణపై వుంటుందని, ఇదే సమయంలో సాక్షులను అతను ప్రభావితం చేస్తాడని సిబిఐ అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తి కానందున, ఈ తరుణంలో ఉదయ్‌కుమార్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం సరైంది కాదని సిబిఐ అధికారులు కోర్టుకు తెలిపారు. హత్య తరువాత వివేకా మృతదేహానికి కుట్లు వేసి, ఆయన రక్తపు వాంతులతో చనిపోయాడని నమ్మించడంలో ఉదయ్‌కుమార్ రెడ్డిదే కీలక పాత్రగా సిబిఐ అధికారులు కోర్టుకు తెలిపారు.

## చీకోటిని 7 గంటలు

# విచారించిన ఇడి

## థాయ్‌లాండ్ గ్యాంబ్లింగ్ కేసు దర్యాప్తు



**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన క్యాసినో నిర్వాహకుడు చీకోటి ప్రవీణ్ తన గ్యాంగ్‌తో థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ ఆడుతూ దొరికిపోయిన వైనంపై విచారణకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మరోమారు రంగంలో దిగింది. ఈ వ్యవహారంపై నిజాలను వెలికితీసేందుకు ఈడీ అధికారు లు సోమవారం నాడు చీకోటి ప్రవీణ్‌ను ఏడు గంటల పాటు విచారించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి వెళ్లిన చీకోటి ప్రవీణ్ రా త్రి ఎనిమిది గంటలకు బయటకు వచ్చారు. గత ఏడాది జూలై నుంచి సెప్టెంబర్ నెలల మధ్య చీకోటి సహా అనేక మందిని ఈడీ అధికారులు అప్పట్లో వెలుగుచూసిన క్యాసినో వ్యవహారంపై పలుమార్లు విచారించడం తెలిసిందే. తాజాగా థాయ్‌లాండ్‌లో చీకోటి ముఠా దొరికిపోయిన క్రమంలో ఈడీ వీరందరికి మరోసారి తాఖీదులు ఇచ్చి విచారణ మొదలు పెట్టింది. ఈ విచారణలో భాగంగా ఇప్పటికే చీకోటి అనుచరులు ఇద్దరిని విచారించిన ఈడీ అధికారులు సోమవారం నాడు చీకోటిని ఏడు గంటల పాటు భిన్న అంశాలపై ప్రశ్నించారు. గత నెల చివరి వారంలో చీకోటి గ్యాంగ్ థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ ఆడుతూ అక్కడి పోలీసులకు దొరికిపోవడం సంచలనం రేపడం తెలిసిందే. ఈ సందర్భంగా కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు అక్కడి పోలీసులు తేల్చారు. వాస్తవానికి లక్ష రూపాయలకు పైగానే డబ్బులు లభించినా కోట్లాది రూపాయల ≫2



కొంగరకలాన్‌లో సోమవారం ఫాక్స్‌కాన్ పరిశ్రమ భూమి పూజలో పాల్గొన్న మంత్రులు కెటిఆర్,సబిత

# 100 సీట్లు టార్గెట్

≫ స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించినట్లు చెప్పారు.స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయడానికి స్థలం పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించినట్లు వివరించారు.కంపనీ ప్రారంభించిన మొదటి రోజునుండే స్థానిక యువత కంపనీ నడిపేవిదంగా చూడాలని కోరారు.గత ప్రభుత్వాలకు ఇంటింటికి మంచి నీరు అందించాలనే సోయి లేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక సిఎం కెసిఆర్ కృషితో మిషన్ భగీనథ పథకంతో మంచి నీరందించిన మొట్టమొదటి రాష్ట్రమని పేర్కొన్నారు.ఈ పథకాన్ని కాపి కొట్టి కేంద్రం హార్‌గర్‌కు జల్ అనే పథకాన్ని తీసుకొచ్చారన్నారు.తెలంగాణలో రైతన్నలకు రైతు బంధు పథకంతో పంట పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు రూ.65వేల కోట్లు ఇస్తే పథకం ప్రారంభించిన 3సంవత్సరాల తరువాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పిఎం కిసాన్ అనే పథకం తీసుకొచ్చిందన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని,నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చూసి ఓర్వలేక ప్రతి పక్షాలు కుట్రపన్ని పరిక్షా పత్రాలు లీకు చేసాయని ఆరోపించారు.దేశ జన జనాభాలో తెలంగాణ జనాభా 3శాతం కంటే తక్కువ కాని కేసిఆర్ నాయకత్వంలో జరిగే అభివృద్ధిలో 30శాతం కంటే ఎక్కువ అవార్డులు సాధిస్తుందని అన్నారు.రైతు బంధు సమితి ఆధ్వర్యంలో రైతులందరితో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను చూపించుకరమ్మని మంత్రి సబితా రెడ్డి,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిలకు సచించారు.దశాబ్దాలుగా జరగని అభివృద్ధిప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తోమ్మిదేండ్లలో జరిగిందందని స్పష్టం చేసారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఎలిమినేడు,తాళ్ళపల్లి గూడ,బలిజగూడ ప్రాంతాల్లో టిఎస్ఐఐసి పరిధిలో ఉన్న భూముల్లో జాబ్ ఓరియంటెడ్ కంపనీలు తీసుకరావాలని స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌ను కోరారు.ఫాక్స్‌కాన్ కంపనీతో రంగారెడ్డి జిల్లాలోని యువతకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో లక్ష ఉద్యోగాలు రాబోతున్నాయని స్పష్టం చేశారు.తెలంగాణను ఉన్నత స్థానంలో నిల బెట్టాలని కమిట్మెంట్ ఉన్న నాయకులు కెసిఆర్,కెటిఆర్ అని మంత్రి సబితా రెడ్డి కొనియాడారు. రజినీకంత్ వంటి గొప్ప యాక్టర్ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని మెచ్చుకున్నారంటే ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్,కెటిఆర్ పనితీరుకు నిర్శనమని చెప్పుకొచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మెన్ సాయి చంద్,రాష్ట్ర గ్రంధాలయకమిటీ చైర్మెన్ శ్రీధర్,జిల్లా జెడ్పి చైర్‌పర్సెన్ అనితహరినాద్ రెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్,మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి,డిసిసిబి చైర్మెన్ మనోహర్ రెడ్డి,జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి,జిల్లా గ్రాంధాలయ సంస్థ చైర్మెన్ సత్తువెంకటరమణారెడ్డి,తెలంగాణ రెడ్కో అధ్యక్షులు సతీష్ రెడ్డి,డిసిసిబి వైస్ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య,వివిద గ్రామల ఎంపిటిసిలు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ప్రభావం ఎంత?

### 17న బిఆర్ఎస్ లెజిస్లేటీవ్, పార్లమెంటరీ పార్టీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** ఈనెల 17 (బుధవారం) తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పార్టీ లెజిస్లేటీవ్,పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సమావేశంలో ఆ పార్టీ ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. ఈ సమావేశానికి పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షత వహించనున్నారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయాలు, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన విధానాలపై సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేగాక కర్ణాటక ఎన్నికల ఫలితాలు అనంతరం మొదటి సమావేశం కావడంతో ఆ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్రంలో ఈ మేరకు ప్రభావం చూపుతాయి. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్,బిజెపి పార్టీలు చేస్తున్న ఆరోపణలు ఎలా తిప్పికొట్టాలి అనే దానిపై పార్టీ పెద్దలు సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్‌టీపీ విలీనం?

≫ అఖండ విజయం సాధించిన తర్వాత జరుపుకునే ఈ పుట్టిన రోజు మీకు మరింత మధురమైనదని, ముఖ్యమైనదని భావిస్తున్నాను. కర్ణాటక ప్రజలకు సేవ చేసేందుకు మీకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అంటూ ట్విట్టర్‌లో వ్యాఖ్యానించారు. కాగా, షర్మిల పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకోవాలని, ఆమెను కాంగ్రెస్‌లో చేర్చుకోవాలని కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వైఎస్సార్టీపని విలీనం చేసుకోవడం ద్వారా తెలంగాణలో వైఎస్ అభిమానుల ఓట్లను పొందడంతో పాటు ఏపీలో సిఎం జగన్‌కు చెక్ పెట్టాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు సమాచారం. షర్మిల చేరిక ద్వారా ఏపీలో నామమాత్రంగా ఉన్న తమ పార్టీ బలం పెంచుకోవచ్చని కాంగ్రెస్ భావిస్తున్నది. ఇటు తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండటంతో పాటు వైఎస్సార్ అభిమానులు,రెడ్డి,క్రిస్టియన్ సామాజిక ఓట్లను తమ వైపు తిప్పుకొనేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. తెలంగాణలో ఇప్పటికే పలుమార్లు పాదయాత్రలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై పోరాడుతున్న షర్మిలను చేర్చుకోవడం తెలంగాణలో కొంత మేర కలిసిసొస్తుందని భావిస్తున్నది. కర్ణాటక ఎన్నికల్లో విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం తెలంగాణపై దృష్టి సారించినట్లు సమాచారం. కర్ణాటకలో ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే షర్మిల బెంగుళూరు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల వ్యూహకర్త సునీల్ కొనుగోలు కూడా షర్మిలతో అంతర్గత చర్చలు జరుపుతున్నారని తెలుస్తోంది.

## తెలంగాణ ఎంసెట్ ఇంజనీరింగ్ 'కీ' విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే15:** తెలంగాణ ఎంసెట్ ఇంజనీరింగ్ ప్రాథమిక కీ విడుదలైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన వివిధసెంటర్లలో నిర్వహించిన ఎంసెట్ పరీక్షలు ఆదివారంతో ముగిసిన విషయం తెలిసిందే.దీంతో ఉన్నతవిద్యామండలి సోమవారం రాత్రి8గంటలకు ఎంసెట్-2023 (ఇంజనీరింగ్ స్ట్రీమ్) పరీక్ష ప్రాథమిక కీని విడుదల చేసింది. ఈనెల 12 నుంచి 3రోజులపాటు 6విడుతల్లో నిర్వహించిన ఎంసెట్ ఇంజినీరింగ్ పరీక్షలకు సంబంధించి విద్యార్థుల రెస్పాన్స్ పత్రాలను సైతంవెబ్‌సైట్‌లో ఉంచారు. ఈప్రాథమిక కీపై ఈనెల 17రాత్రి 8 గంటలవరకు అభ్యంతరాలను పంపా చ్చని అధికారులు సూచించారు.

# కొలిక్కిరాని కర్ణాటకం

≫ బెంగళూరులోనే ఉండిపోయారు. పైగా సిద్ధరామయ్యకు ఆల్‌దిబెస్ట్ చెప్పడంతో దాదాపుగా ముఖ్యమంత్రి పదవి ఎవరిని వరించిందన్నది అర్థం అయిపోయిందనే చెపుతున్నారు. ఇందుకు సంబంధించి డికెఎస్ వర్గం మాత్రం పార్టీ అధికారంలోకి రావడానికి అవిరళ కృషిచేసిన తమ నేతకే సీఎం పదవిని అప్పగించడం న్యాయబద్ధం అవుతుందని వాదనలు వినిపిస్తున్నారు. దీనికితోడు తానేమీ బ్లాక్‌మెయిలర్‌ను కాదని, తిరుగుబాటుచేయనని, పార్టీలోను, సొంతంగాను తాను వ్యక్తిత్వం ఉన్నవాడినని డికె చేసిన వ్యాఖ్యలుచూస్తుంటే సిద్ధరామయ్యకే సీఎం పదవి ఖరారయిందా అని ప్రశ్నలు ఉదయించాయి. అయితే హైకమాండ్ వద్ద ఇప్పటికీ డికెఎస్‌కు కెపిసిసిచీఫ్‌తోపాటు డిప్యూటిసిఎం ఇవ్వాలని ఒక ప్రతిపాదన ఉంది. లేనిపక్షంలో ఇద్దరునేతలు చెరి రెండున్నరేళ్లు సిఎం పదవిలో కొనసాగేవిధంగా సోనియా సమక్షంలోప్రతిపాదనలు సిద్ధంచేసినట్లు సమాచారం. ముందురోజు బెంగళూరులోని ప్రైవేటు హోటల్‌లో హైకమాండ్ పంపించిన జాతీయ పరిశీలకులు మొత్తం ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకున్నారు. ఏకవాక్య తీర్మానంప్రతిపాదించి సోనియా, రాహుల్, హైకమాండ్ నిర్ణయానికే వదిలివేసినట్లు చెప్పినా మెజార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు చెపుతున్నారు.వీరితోపాటుచూస్తుంటే మెజార్టీ ఎమ్మెల్యేలంతా విడిగా సమావేశం అయి తమతమ ప్రాధాన్యతలను కూడా పరిశీలకులకు చెప్పినట్లు తేలింది. అయితే తాజాగా డికె శివకుమార్‌చేసిన వ్యాఖ్యలను బట్టిచూస్తుంటే సిద్ధరామయ్య హైకమాండ్‌లో తనపరపతిని ఉపయోగించారా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. చివరినిమిషంలో తన ఢిల్లీపర్యటనను రద్దుచేసుకున్న శివకుమార్ మీడియా ప్రశ్నలపై స్పందిస్తూ అస్వస్థతో ఉన్నందునేవెళ్లలేదని, సోనియా గాంధీ తనపై ఎంతో విశ్వాసం ఉంచారని, మీరు కర్ణాటకలో గెలిపించి నాకు ఇస్తారన్న నమ్మకం ఉందని చెప్పారని నేను ఇక్కడూ ఉంటున్నా నా రోజువారి కార్యక్రమాలు కొనసాగించుకుంటూ పోతున్నానని అన్నారు. మనకు పార్టీపై విధేయత ఉండాలని, కృతజ్ఞత భావం ఉండాలని, అలాగే పార్టీకిసైతం ఎవరు వెనుక ఉండి పార్టీని గెలిపించారో అన్నది గుర్తుంచుకోవాలని అన్నారు. ఢిల్లీలో ఉన్న సిద్ధరామయ్య ఇప్పటికే మల్లిఖార్జున్‌ఖర్గేను కలిసి చర్చలుజరిపారని తెలుస్తోంది. శివకుమార్ ఢిల్లీకి వెళ్లకపోయినా ఆయన ధీమాతో ఉన్నారు. కర్ణాటకలో నాపవర్ అంటేనే 135 మంది ఎమ్మెల్యేలని, నానాయకత్వంలోనే వారంతా గెలిచనవారని శివకుమార్‌చెప్పారు. సంఖ్యాపరంగా మద్దతునే పరిశీలిస్తే మొత్తం ఎమ్మెల్యేలందరినీ బాధ్యతగా గెలిపించానని శివకుమార్ తెలిపారు. అంతేకాకుండా ఎంపిక అంశం అధిష్టానానికే వదిలేస్తామని సిఎల్పీ సమావేశంలో తీర్మానంచేసాం. ఇతరుల సంఖ్యాబలం గురించి నేను మాట్లాడనని, అదే చెప్పాలంటే అందరిమద్దతు నాకే ఉంటుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో నా పర్యవేక్షణలోనే గెలిచారన్నారు. క్షేత్రస్థాయిలో మరింత సహకారం ఉంటే మరింత సీట్లుపెరిగేవని, అయినా ఫలితాలపట్ల సంతోషంగా ఉన్నామన్నారు. ఒకే ఒక వ్యక్తి ధైర్యంతోపార్టీని పునర్నిర్మించి ఎమ్మెల్యేలు, పార్టీని ఏకతాటిపైకి నడిపించి గెలిపించి చూపించానని, సోనియాకు ఇచ్చిన మాటను నిలబెట్టానన్నారు. పార్టీ ఎమ్మెల్యేలు తిరుగుబాటుచేసినా ఆనాడు తాను సహనం కోల్పోలేదని, ధైర్యంతోనే పార్టీని క్షేత్రస్థాయినుంచి పటిష్టంచేసానన్నారు. ఇక సిఎం పదవి అంటారా హైకమాండ్‌కే వదిలేసా అంటూ చెప్పుకొస్తున్న శివకుమార్ అంతరంగం పార్టీకేడర్‌కు అంతుబట్టడంలేదు. శివకుమార్‌పై ఎన్నో కేసులు విచారణజరిగాయి. అవినీతి ఆరోపణలను సైతం ఆయన ఎదుర్కొన్నారు. అందుకుభిన్నంగా సిద్ధరామయ్యకు రాష్ట్రంలో క్లీన్ ఇమేజ్ ఉంది. 75ఏళ్ల సిద్ధరామయ్యకే పదవి ఇచ్చినా శివకుమార్‌కు తర్వాత రెండున్నరేళ్లు లేదా పార్టీ చీఫ్ పదవితోపాటు డిప్యూటిసిఎం పదవిని కూడా కల్పించాలన్నది రాష్ట్రనేతలనుంచి ఢిల్లీకి డిమాండ్‌గా వెళ్లింది. అయితే హైకమాండ్ ఈ వ్యవహారాన్ని నాన్చకుండా తక్షణమే ప్రకటిస్తే ప్రభుత్వ కార్యాచరణ షురూచేస్తుందని కూడా పార్టీకేడర్‌నుంచి వినవస్తోంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:15/05/23

DAY - SINGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 157917
2nd Prize Rs.7000/- 76337
3rd Prize Rs.3500/-
02901 24932 38519 39206 49820
52577 53659 65501 75683 93874
4th Prize Rs.200/-
0201 0216 0251 1132 1768 3276 3531
3878 8735 9058
5th Prize Rs.100/-
0166 1413 1719 2212 3668 4476 5555
7019 8772 9973
6th Prize Rs.50/-
0016 1318 2961 4566 6095 7724 9236
0074 1345 3182 4586 6133 7865 9237
0271 1415 3420 4610 6195 8024 9277
0303 1539 3624 4617 6216 8149 9365
0320 1772 3634 4619 6538 8197 9452
0392 2144 3761 4665 6632 8230 9731
0396 2243 3794 4761 6695 8366 9850
0435 2334 3883 4893 6715 8377 9863
0437 2591 4137 5096 6786 8461 9966
0641 2621 4144 5167 6970 8559 9995
0728 2687 4190 5195 6998 8647
0759 2690 4225 5575 7002 8674
1044 2777 4385 5697 7075 8721
1222 2855 4390 5831 7120 8841
1290 2900 4424 5877 7719 8886

DAY - KUIL SERIES Dr No:187
1st Prize Rs.100000/- 432875
2nd Prize Rs.7000/- 34176
3rd Prize Rs.3500/-
02809 40662 47969 55475 58431
65093 76902 90166 92218 93159
4th Prize Rs.200/-
3296 5614 6081 7061 7507 8088 8999
9337 9477 9931
5th Prize Rs.100/-
0155 0842 1335 3927 4213 5592 6548
6987 7190 7573
6th Prize Rs.50/-
0162 1592 2969 4236 5549 6769 8836
0237 2025 3000 4303 5581 6951 8885
0385 2130 3026 4603 5601 7028 8895
0512 2231 3058 4607 5702 7110 9254
0739 2244 3415 4672 5794 7181 9438
0813 2255 3452 4756 5803 7544 9576
0814 2326 3484 4837 5837 7655 9677
1033 2422 3589 4855 5920 7876 9801
1038 2431 3831 4870 5948 7890 9812
1068 2608 3919 4972 6157 8148 9821
1175 2646 3939 4974 6256 8556
1208 2727 4048 5212 6607 8573
1248 2760 4052 5268 6629 8695
1254 2866 4115 5378 6718 8743
1437 2961 4192 5478 6758 8813

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:15/05/23

DAY - ROSA SERIES Dr No:187
1st Prize Rs.100000/- 981682
2nd Prize Rs.7000/- 24749
3rd Prize Rs.3500/-
11745 26088 27564 29074 31560
34607 46036 48531 66954 71889
4th Prize Rs.200/-
1838 3216 3377 6379 6965 7707 7910
8538 8769 8939
5th Prize Rs.100/-
1142 2495 3106 3929 4684 4729 5793
6786 9416 9820
6th Prize Rs.50/-
0017 1135 3049 4758 6049 7401 8465
0047 1213 3133 4898 6144 7434 8507
0070 1412 3266 4965 6148 7441 8812
0075 1549 3385 5089 6154 7584 8840
0150 1883 3510 5100 6272 7659 8961
0156 2032 3647 5114 6497 7668 9208
0204 2043 3815 5175 6544 7719 9275
0238 2114 4115 5180 6567 7836 9446
0343 2145 4157 5197 6734 7906 9565
0512 2243 4198 5233 6852 7939 9671
0774 2597 4268 5307 6857 8097
0781 2713 4323 5391 6875 8124
0834 2715 4346 5419 7032 8352
0851 2742 4486 5738 7099 8355
1104 3021 4698 5783 7311 8447

DAY - DEAR SERIES Dr No:187
1st Prize Rs.100000/- 768721
2nd Prize Rs.7000/- 51183
3rd Prize Rs.3500/-
15683 24571 35091 54272 59359
59535 64874 74738 76805 94650
4th Prize Rs.200/-
0333 0717 1254 1538 2503 4435 5620
6299 7595 8606
5th Prize Rs.100/-
1310 4680 5865 8641 9148 9172 9260
9262 9517 9543
6th Prize Rs.50/-
0082 1440 3018 4629 5946 7688 9055
0196 1474 3051 4682 5952 7797 9090
0305 1548 3099 4721 6022 7811 9111
0365 1657 3421 4777 6062 8065 9139
0378 1747 3461 4992 6065 8134 9144
0392 2118 3559 5277 6257 8153 9240
0422 2305 3659 5337 6304 8296 9435
0664 2354 3661 5421 6318 8471 9491
0703 2361 3915 5463 6768 8538 9497
0756 2387 3958 5499 6830 8620 9985
0762 2480 4228 5503 6866 8637
0820 2482 4248 5560 7036 8666
0868 2803 4412 5565 7049 8675
1132 2812 4467 5579 7348 8686
1201 2841 4616 5695 7399 8785

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:15/05/23

DAY - THANGAM SERIES Dr No:187
1st Prize Rs.100000/- 816760
2nd Prize Rs.7000/- 62139
3rd Prize Rs.3500/-
06733 07279 10778 13763 62632
68588 81494 82196 85515 99866
4th Prize Rs.200/-
0000 1245 1394 1661 3625 4024 7368
8591 8998 9006
5th Prize Rs.100/-
1090 2209 4527 4625 5025 5292 6968
7256 7866 8132
6th Prize Rs.50/-
0009 1294 3242 4458 6356 7337 8758
0253 1520 3248 4560 6664 7451 8858
0264 1542 3445 4779 6709 7493 8956
0275 1770 3500 5159 6731 7544 9067
0299 1808 3582 5430 6764 7664 9073
0329 1826 3762 5549 6769 7682 9450
0549 2108 3881 5550 6781 7794 9558
0799 2132 3884 5677 6799 8131 9853
0805 2284 3922 5745 6933 8162 9932
0970 2345 3957 5783 7009 8179 9990
1051 2356 4109 5791 7044 8264
1056 2418 4223 5961 7080 8306
1174 2817 4337 5979 7159 8602
1179 3080 4364 6202 7223 8693
1285 3121 4436 6355 7237 8715

DAY - VAIRAM SERIES Dr No:46
1st Prize Rs.50000/- 571523
2nd Prize Rs.7000/- 20307
3rd Prize Rs.3500/-
06393 08508 28135 33473 54749
66522 67238 72343 76581 95778
4th Prize Rs.200/-
1319 2163 4455 4725 6905 7420 7487
7510 7910 8334
5th Prize Rs.100/-
0088 2539 3253 3304 3315 4132 5108
5497 6641 8182
6th Prize Rs.50/-
0162 1229 2835 4541 6196 7755 9085
0330 1401 2882 4672 6313 7821 9169
0359 1529 3169 4690 6439 7930 9227
0401 1538 3309 4750 6855 7990 9270
0418 1689 3310 5140 6859 8072 9420
0530 1730 3470 5281 7040 8148 9583
0623 1807 3745 5669 7044 8174 9616
0634 1931 3765 5706 7048 8314 9751
0695 2031 3813 5815 7062 8347 9844
0707 2179 3831 5826 7484 8379 9997
0806 2202 3876 5861 7527 8541
0846 2382 3945 5908 7536 8737
0947 2429 4200 6050 7544 8775
1006 2440 4258 6075 7550 8927
1143 2632 4481 6113 7636 9044

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:15/05/23

DAY - NALLANERAM SERIES Dr No:187
1st Prize Rs.50000/- 265105
2nd Prize Rs.7000/- 27906
3rd Prize Rs.3500/-
12601 16013 16024 20538 39942
59376 63479 80310 89313 94834
4th Prize Rs.200/-
0954 2960 4023 5618 7347 7660 7915
8067 9250 9930
5th Prize Rs.100/-
0142 1739 2735 3089 3090 3656 3856
4408 7572 8374
6th Prize Rs.50/-
0091 1731 2845 4183 5207 6692 8620
0202 1785 2943 4270 5229 6720 8679
0234 1845 3030 4283 5255 6990 9200
0242 1853 3080 4332 5463 7060 9333
0269 1953 3127 4387 5466 7283 9355
0581 2027 3148 4604 5476 7307 9372
0610 2332 3195 4610 5705 7381 9393
0670 2334 3203 4620 5734 7423 9509
0710 2406 3239 4673 6045 8168 9784
0897 2467 3276 4856 6191 8185 9996
0974 2502 3658 5017 6209 8312
1124 2597 3787 5044 6307 8510
1257 2678 4041 5082 6577 8551
1642 2688 4128 5143 6588 8590
1707 2810 4168 5174 6594 8615

DAY - MANI SERIES Dr No:46
1st Prize Rs.50000/- 398993
2nd Prize Rs.7000/- 12160
3rd Prize Rs.3500/-
10020 51156 63742 70336 72931
75526 75982 88447 91920 94425
4th Prize Rs.200/-
1071 1286 1932 2329 3846 6498 7047
8863 9806 9888
5th Prize Rs.100/-
2899 3433 4534 5941 6771 6995 7115
7944 8104 9896
6th Prize Rs.50/-
0059 1299 2724 4079 5950 7454 8891
0060 1465 2732 4433 6226 7473 8956
0172 1475 2733 4499 6423 7510 8990
0328 1486 2744 4595 6462 7618 9119
0343 1524 2847 4929 6493 7676 9127
0346 1809 3076 5015 6501 7867 9286
0593 2012 3431 5052 6534 7989 9413
0641 2170 3484 5388 6717 7995 9585
0729 2204 3642 5562 6741 8042 9673
0791 2247 3775 5572 6918 8320 9983
0931 2275 3794 5598 7244 8440
0950 2287 3817 5611 7247 8665
1212 2373 3835 5666 7311 8788
1225 2383 3845 5700 7324 8789
1274 2525 3994 5789 7399 8886

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:15/05/23

DAY - KUMARAN SERIES Dr No:187
1st Prize Rs.50000/- 246704
2nd Prize Rs.7000/- 36307
3rd Prize Rs.3500/-
11673 14562 23340 45965 64636
69093 70947 74596 85368 99859
4th Prize Rs.200/-
2795 3287 3736 6386 6940 7072 7875
8010 8387 9522
5th Prize Rs.100/-
0279 0521 0533 2437 3429 4379 5956
8624 9863 9870
6th Prize Rs.50/-
0002 2148 3080 4591 5803 7276 8971
0101 2153 3138 4723 5857 7424 9061
0111 2158 3151 4787 5881 7554 9202
0381 2529 3639 5176 5962 7637 9417
0473 2539 3664 5195 5995 7690 9435
0497 2632 3966 5225 6094 7732 9510
0542 2729 4099 5302 6148 7877 9617
0647 2784 4135 5311 6350 8061 9650
0802 2821 4152 5391 6393 8105 9771
0831 2946 4195 5396 6624 8167 9981
1078 2983 4224 5401 6735 8651
1085 2989 4254 5557 6756 8705
1681 3039 4337 5689 6764 8717
1732 3064 4390 5693 7026 8950
1895 3072 4399 5756 7170 8956

DAY - VISHNU SERIES Dr No:187
1st Prize Rs.50000/- 954851
2nd Prize Rs.7000/- 42623
3rd Prize Rs.3500/-
06184 07318 13397 18328 52982
70597 71711 75741 88811 91439
4th Prize Rs.200/-
3165 4324 5051 5405 5851 5946 6736
8385 8630 8740
5th Prize Rs.100/-
4531 4903 4964 6249 6641 8548 8571
8709 9618 9969
6th Prize Rs.50/-
0157 2009 3319 4705 5915 7015 8500
0167 2015 3431 4744 5977 7178 8525
0268 2186 3495 4911 6025 7250 8596
0275 2309 3620 4967 6225 7363 8662
0447 2322 3642 4998 6283 7467 8747
0710 2410 3652 5107 6379 7662 9390
0882 2416 3674 5110 6382 7664 9757
1242 2463 3756 5266 6410 7702 9825
1285 2532 3873 5276 6559 7726 9893
1341 2555 3914 5311 6585 7981 9948
1372 2666 3960 5434 6615 8001
1444 2871 4207 5439 6950 8247
1459 3094 4457 5490 6961 8352
1666 3242 4499 5498 6994 8442
1893 3284 4685 5635 7003 8447

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:15/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:187
1st Prize Rs.50000/- 347139
2nd Prize Rs.7000/- 58117
3rd Prize Rs.3500/-
14290 25307 36425 47505 58826
69703 71628 82242 82922 93535
4th Prize Rs.200/-
1433 1550 2037 3172 6277 7193 7255
7840 7895 8461
5th Prize Rs.100/-
0905 1695 1921 3132 4050 4431 7181
8891 9283 9614
6th Prize Rs.50/-
0085 1446 2683 4961 6151 7789 9016
0207 1549 2883 5101 6208 7806 9332
0224 1560 3027 5203 6384 7844 9341
0329 1755 3138 5262 6441 8067 9347
0344 1881 3218 5394 6602 8124 9378
0644 1917 3475 5518 6785 8236 9576
0746 2004 3563 5519 6788 8261 9585
0986 2021 3684 5528 6890 8341 9853
1102 2066 3752 5545 6973 8376 9905
1171 2282 3926 5585 7004 8420 9973
1242 2384 4523 5685 7122 8525
1273 2392 4543 5790 7163 8770
1356 2522 4678 5872 7306 8865
1404 2549 4696 6018 7323 8960
1412 2581 4952 6083 7548 8967

DAY - LION SERIES Dr No:46
1st Prize Rs.50000/- 513286
2nd Prize Rs.7000/- 68504
3rd Prize Rs.3500/-
13684 24476 35183 35692 46542
57962 68790 79393 81690 92199
4th Prize Rs.200/-
1074 2312 2505 2691 4078 5387 6636
7350 9112 9277
5th Prize Rs.100/-
0636 3045 3393 4641 6448 7972 8282
8354 9234 9644
6th Prize Rs.50/-
0014 1428 2975 4536 6329 8068 9321
0141 1511 2991 4797 6361 8181 9385
0153 1538 3190 4890 6506 8309 9596
0258 1603 3221 5036 6576 8339 9602
0361 1683 3310 5039 6584 8428 9698
0443 1989 3331 5046 6610 8453 9827
0536 2197 3488 5090 6757 8494 9835
0574 2298 3512 5124 6975 8512 9857
0621 2310 3580 5364 7367 8529 9863
0884 2346 3611 5487 7462 8594 9875
0909 2488 3736 5725 7516 8631
0966 2558 3823 5847 7564 8830
1013 2582 3932 5863 7614 8957
1145 2669 4180 6003 7629 9145
1168 2720 4380 6061 7869 9220



సోమవారం మహారాష్ట్రలోని పుణేలో డిఫెన్స్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సంస్థ స్నాతకోత్సవంలో పట్టాలను ప్రదానం చేస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# 2 వేల కోట్ల అప్పు కోసం ఇండెంట్

≫ సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు రిజర్వ్ బ్యాంక్‌కు నోట్ పెట్టారు. ఈ నెల 16వ తేదీన జరిగే బహిరంగ మార్కెట్‌లో ఈ వేలం ద్వారా బాండ్లను తనఖా పెట్టి ఈ అప్పును తీసుకోనుంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత నెలలో 1,000 కోట్ల రూపాయల మేర అప్పు చేసేందుకు రాష్ట్ర సర్కార్ ఇండెంట్ పెట్టింది. ఇందుకు 21 సంవత్సరాల కాలపరిమితితో తిరిగి చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టి ఈ అప్పును తీసుకుంది. కాగా ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరం మొదటి క్వార్టర్‌లో 12,500 కోట్ల రూపాయల మేర రుణం సేకరించేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. దీనికి సంబంధించి ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ మూడు నెలల ఇండికేటివ్ క్యాలెండర్‌లో పేర్కొంది. ఈ రుణాన్ని ఏప్రిల్, మే, జూన్ నెలల్లో సేకరించనుంది. రిజర్వ్ బ్యాంక్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను తనఖా పెట్టి ఈ వేలం ద్వారా ఈ మొత్తాన్ని తీసుకోనుంది. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 40,615.68 కోట్ల రూపాయల మేర రుణంగా సేకరించాలని తెలంగాణ సర్కార్ 2023-24 వార్షిక అంచనా బడ్జెట్‌లో వెల్లడించింది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో 53,970 కోట్ల రూపాయల చొప్పున రుణం సేకరించాలని నిర్ణయించినా, కేంద్ర ఆర్థిక నియంత్రణ కింద విధించిన ఆంక్షల కారణంగా 44,970 కోట్ల రూపాలకే పరిమితం అయింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది కంటే దాదాపు 4 వేల కోట్ల రూపాయలకు కుదించి 40,615.68 కోట్ల రూపాయలకే పరిమితం అవుతోంది.

# చీకోటిని 7 గంటలు విచారించిన ఇడి

≫ చెల్లింపుల కోసం టోకెన్లు లభించాయి. అక్కడ పట్టుబడ్డ వారిపై థాయ్‌లాండ్ పోలీసులు కేసులు నమోదు చేసి నిబంధనల ప్రకారం కోర్టులో హాజరుపరిచి, జరిమానాలు విధించి, బెయిలు ఇప్పించారు. దీంతో ప్రస్తుతానికి అక్కడ పట్టుబడ్డ వారికి తాత్కాలిక ఊరట లభించింది. అయితే థాయ్‌లాండ్‌లో చట్టాలు కఠినంగా వు ఒడడంతో అక్కడ గ్యాంబ్లింగ్ ఆడుతూ దొరికిపోతే శిక్షలు కూడా కఠినంగానే వుంటాయని వార్తలు వచ్చాయి. అయితే చీకోటి అతని అనుచరులు వెంటనే భారత్‌కు వచ్చే శారు. వీరు భారత్‌కు రాగానే రంగంలో దిగిన ఈడీ అధికారులు మొదట చీకోటి అనుచరులు ఇద్దరిని విచారించారు. ఆ తరువాత సోమవారం నాడు చీకోటిని విచారిం చారు. థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ ఆడుతూ దొరికిపోయిన వారిలో చీకోటి సహా తెలుగు రాష్ట్రాలకు చెందిన కొందరు రాజకీయ నేతలు, ఇంకొందరు సర్కారీ విభాగాల అధికారులు వుండడం దుమారం రేపింది. వీరంతా అక్కడ అరెస్టయి బెయిలుపై విడుదలవడం సంచలనం రేపింది. ఇందులో రాజకీయ నేతల విషయం ఎలావున్నా సర్కారీ విభాగాల అధికారులు సస్పెండ్ అయ్యారు. థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్‌కు వెళ్లిన వారు ఎంత మంది...? వీరిలో ప్రముఖులు ఎందరు...? అక్కడ గ్యాంబ్లింగ్‌కు అవసరమైన డబ్బులను సర్దుబాటు చేసింది ఎవరు...? ఈ డబ్బులను భారత్ నుంచి థాయ్‌లాండ్‌కు తీసుకు వెళ్లింది ఎవరు...? ఇందులో హవాలా పాత్ర ఎంత వరకు వుంది...? అనే అంశాలపై ఈడీ అధికారులు చీకోటిని ప్రశ్నించినట్లు సమాచారం. కాగా విచారణ అనంతరం చీకోటి తన న్యాయవాదులతో కలిసి వెళ్లిపోయారు.

## వారం - వర్జ్యం

**16-5-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఉత్తరాయనం వైశాఖ మాసం, కృష్ణ పక్షం,
కార్తి కృత్తిక
ద్వాదశి రా.11-31; ఉత్తరాభాద్ర ఉ.08-40
వర్జ్యం రా. 08-13 ల 09-45
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులుంటాయి.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**సింహం:** వృథా ఖర్చులను నియంత్రించడంలో విఫలమవుతారు.

**కన్య:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. చిరు వ్యాపారులకు పోటీ.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. రుణాలు చేతికందివస్తాయి.

**వృశ్చికం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. అధిక ధనం ఖర్చు చేస్తారు.

**ధనుస్సు:** అధికారుల వత్తిడి ఉంటుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మకరం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**మీనం:** ముఖ్యమైన ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

-పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఖర్గేపై రూ.100 కోట్ల పరువు నష్టం దావా

≫ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించింది. 224 అసెంబ్లీ స్థానాలకు గానూ, 135 చోట్ల హస్తం పార్టీ జెండా రెపరెపలాడింది. ఇక బిజెపి 66 స్థానాలతో రెండో స్థానానికి పరిమితమైంది. జెడిఎస్ 19 చోట్ల గెలుపొందగా, ఇతరులు 4 చోట్ల విజయం సాధించారు.

## పాలీసెట్ పరీక్ష

≫ ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలను పాలీసెట్ ద్వారా చేపట్టనున్న సంగతి తెలిసిందే. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని అధికారులు పేర్కొన్నారు. పరీక్ష కోసం రాష్ట్రంలో 1,05,656 మంది దరఖాస్తు చేసుకున్నారు.
దరఖాస్తు చేసుకున్న వారిలో ఎంపీసీలో 83,210 మంది ఉండగా.. అందులో 47,618 బాలురు, 35,592 మంది బాలికలు ఉన్నారు. బైపీసీలో 22,446 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 10,850 బాలురుండగా.. బాలికలు 11,596 మంది ఉన్నారు. పరీక్షను ఉదయం 11 గంటగల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నారు.
ఉదయం 10 గంటల నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించనున్నారు. విద్యార్థులు బ్లాక్ పెన్సిల్ లేదా.. బ్లూ,బ్లాక్ బాల్‌పెన్‌ను తీసుకొచ్చుకోవాలని సూచించారు. ఓఎంఆర్ షీట్‌ను రెండు వైపుల జాగ్రత్తగా భర్తీ చేసి సంతకం చేయాలని సూచించారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

## గ్రాండ్ మాస్టర్ ప్రణీత్‌కు రూ.2.5 కోట్లు

≫ అందుకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంటుందని సిఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్‌లో ప్రణీత్ చెస్ క్రీడలో సూపర్ గ్రాండ్ మాస్టర్‌గా ఎదిగేందుకు కావాల్సిన శిక్షణ,ఇతర ఖర్చుల కోసం రూ.2.5 కోట్లను సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రణీత్ తల్లిదండ్రులు సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తూ క్రీడా రంగాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయనడానికి ప్రణీత్ గ్రాండ్ మాస్టర్‌గా ఎదిగిన తీరే నిదర్శనమని సిఎం అన్నారు.

# భర్త వేధింపులు తాళలేక గృహిణి ఆత్మహత్య


ఆత్మహత్య చేసుకున్న పార్వతి(ఫైల్)

హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 15 ప్రభాతవార్త: భర్త వేధింపులు తాళలేక ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లికి చెందిన పార్వతి వివాహం గత 10 సంవత్సరాల క్రితం నరిగేళ్ల విజయ్‌కుమార్‌తో జరిగింది. కాగా వీరికి కుమార్తె చందన(9), కుమారుడు మనీష్(7)లు ఉన్నారు. గతకొన్ని రోజుల క్రితం విజయ్ ఎకుమార్ తన భార్య పార్వతి, కుమార్తె చందన, కుమారుడు మనీష్‌తో కలిసి నగరానికి వలస వచ్చి రాయదుర్గంలో నివాసం ఉంటున్నారు. విజయ్‌కుమార్ కూలి పనులు చేస్తుండగా, పార్వతి ఇళ్లలో పనులు చేస్తూ కుటుం బాన్ని పోషిస్తున్నారు. కాగా కొంతకాలంగా భర్త వేధింపులకు పాల్పడుతుం డడంతో పార్వతి సోమవారం ఉదయం 6గంటల ప్రాంతంలో తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న స్థానికులు, పోలీసులు సొంతగ్రామంలో ఉన్న పార్వతి తల్లితండ్రులు బిచ్చన్న, వెంకమ్మలకు సమాచారం అందిం చారు. సంఘటనా స్థలికి చేరుకున్న కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం తన అల్లుడు విజయ్‌కుమార్, అతని కుటుంబ సభ్యులు వేధింపులకు పాల్పడడంతోనే పార్వతి ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. పెళ్లి సమయం లో 20తులాల బంగారు ఆభరణాలు, 10లక్షల నగదు కట్నంగా ఇచ్చామని, కానీ అదనపు కట్నం కావాలని విజయ్‌కుమార్ నిత్యం వేధించసాగాడని వాపోయారు. రోజు మద్యం సేవించివచ్చి పార్వతిని మానసికంగా,శారీరకంగా వేధిస్తుండడంతో భర్తవేధింపులు తాళలేక పార్వతి ఆత్మహత్యచేసుకుందని పిర్యాదు చేశారు. దీంతో కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకున్న పోలీసులు పార్వతి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

# రానున్న ఎన్నికల్లో విశ్వకర్మల శక్తిని బిఆర్ఎస్ ప్రభుత్వానికి చూపించాలి

## జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి

### ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ రాష్ట్ర స్థాయి సభలో వందలాదిగా హాజరైన విశ్వకర్మలు


సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి,చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్

హైదరాబాద్ (నాచారం), మే 15 ప్రభాతవార్త: విశ్వకర్మలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో విశ్వకర్మల శక్తిని చూపించాలని జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పిలుపునిచ్చారు. మల్లాపూర్ లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో బిజెపి విశ్వకర్మ సెల్ కన్వీనర్ పుసాల బ్రహ్మాచారి అధ్యక్షత ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీసీ కమిషన్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశ్వకర్మలు ఆర్థికంగా ఎదుగేందుకు కౌశల్ వికాస్ యోజన స్కీమ్‌ను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ స్కీమ్‌కు ఇప్పటికే కోటాది నిధులను కూడ విడుదల చేసిందన్నారు. నిరుపేదల వైద్యం కోసం ఆయుష్మాన్ భారత్ స్కీంను కేంద్రం ప్రవేశపెట్టిందన్నారు. కుల వృత్తులను పూర్తిగా విస్మరిస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రొ.జయశంకర్ ఆశయాలను అడిఆశలు చేసిందని ఆయన ఇప్పుడు బతికి ఉంటే ఆత్మహత్య చేసుకునే వారని ఆరోపించారు. అమరుడు శ్రీకాంతాచారి తల్లికి గెలువని టికెట్ ఇచ్చి ఓడించి ఇప్పుడు ఎలాంటి పదవి ఇవ్వని ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో కేంద్రప్రభుత్వ పథకాలు అమలు కావాలంటే బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మలు ఆర్థికంగా,రాజకీయంగా ఎదుగాలంటే అందరు సంఘటితంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు వివిధ రకల స్కీంలను ప్రవేశపెట్టిందన్నారు. బడ్జెట్‌లో ఎంబీసీల సంక్షేమానికి రూ.1000కోట్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పిన సీఎం కేసీఆర్ వందకోట్లను కూడ కేటాయించలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో కులవృత్తులు నిర్వీర్యం అయ్యాయన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ సమ్మాన్ యోజన పథకం విశ్వకర్మలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విశ్వకర్మలను గుర్తించిన ఏకైక ప్రధాని నరేంద్రమోది అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగాలని కోరారు. అందరు సంఘటితంగా ఉండి బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ విశ్వకర్మ సెల్ కోకన్వీనర్ పడకంటి బ్రహ్మాచారి, గోవర్ధనాచారి,ఓబీసీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు ఆలే భాస్కర్,దరువు అంజన్న, శ్రీనివాసచారి, ఆమంచి మురళి, వీరబ్రహ్మం, జితేందర్, ఎదునోజు యాదగిరి,బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మునిగంటి రాంప్రసాద్, శ్రీపాద నరేష్‌చారి, జగన్నాదం, వీరబ్రహ్మాచారి, సంజీయ్, నాగభూషణంతో పాటు వివిధజిల్లాలనుంచి నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం...మరో ఇద్దరికి బెయిల్

హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంలో నాంపల్లి కోర్టు సోమవారం నాడు మరో ఇ ద్దరికి బెయిలు మంజూరు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు 10 మంది నిందితులకు బెయిల్ లభించినట్లయ్యింది. ఈ కేసులో ఇప్పటికే రేణుకా రాథోడ్, రమే ష్, ప్రశాంత్, నీలేష్ నాయక్, కేతావత్ శ్రీను, రాజేందర్ నాయక్ సహా ఎనిమిది మందికి బెయిల్ మంజూరవడం తెలిసిందే. తాజాగా ఇదే కేసులో ఏఈ పరీక్ష ప్రశ్నా పత్రం లీకేజీలో కీలక నిందితులుగా వున్న డాక్యా నాయక్, రాజేశ్వర్ నాయక్‌లకు నాంపల్లి కోర్టుషరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారంలో సోమ, బుధ,శుక్రవారాల్లో సిట్ విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దీంతోపాటు పాస్‌పోర్టులను పోలీసులకు ఇవ్వాలని కూడా ఆదేశించింది.

# హైదరాబాద్‌లో మరో ఇద్దరు ఉగ్ర అనుమానితుల అరెస్టు

హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త: ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) తరహాలో భారత్‌లో వేళ్లూనుకునేందుకు యత్నించిన హిజ్బ్‌ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సం స్థకు చెందిన మరో ఇద్దరు ఉగ్ర అనుమానితులను పాతబస్తీలో సోమవారం అరెస్టు చేశారు.గత మంగళవారం ఈ సంస్థకు చెందిన ఐదుగురిని, బుధవారం మరొ కడిని మధ్యప్రదేశ్ పోలీసు, రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకోవడం తెలిసిందే. ఇదే సమయంలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో మరో 11మందిని అరెస్టు చేయడం విదితమే. వీరందరిని భోపాల్‌లో మధ్యప్రదేశ్‌లోని ఉగ్రవాద వ్యతిరేక విభాగం పోలీసులు విచారిస్తున్నారు. వీరిని విచారించగా వెలుగుచూసిన సమాచారం ఆధారంగా సోమవారం పాతబస్తీలోని చాంద్రాయణగుట్టలో గల బాబానగర్‌లో ఇదే సంస్థకు చెందిన ఇద్దరు అనుమానితులను ఇరు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకున్నారు. వీరిద్దరిని కూడా భోపాల్‌కు తరలించి విచారించసాగారు. ఇతరి వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. ఇతని అరెస్టులో హెచ్‌యుటి సంస్థకు చెందిన ఎనిమిది మంది హైదరాబాద్‌లో పట్టుబడినట్లయ్యింది.


సిటీ ట్రాఫిక్ విభాగం ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన అనంతరం చిన్నారులతో పాల్గొన్న సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు.

# హైదరాబాద్-విజయవాడ మార్గంలో 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఎసి బస్సు

## 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నడపాలని టిఎస్‌ఆర్టీసి నిర్ణయం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15: పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్-విజయవాడ మార్గంలో 50 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులను నడపాలని టిఎస్ ఆర్టీసి నిర్ణయించింది. వాటిలో 10 బస్సులను మంగళవారం నుంచి అందుబాటులోకి తీసుకురానుంది. మిగతా బస్సులను విడతలవారీగా ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి తీసుకొస్తారు. అత్యున్నత నాణ్యత ప్రమాణాలు, హైటెక్ హంగులతో అందుబాటులోకి తీసుకొస్తున్న ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులకు ఈ-గరుడగా నామకరణం చేసినట్లు టిఎస్ ఆర్టీసి ఎండీ సజ్జనార్ వెల్లడించారు. మంగళవారం మియాపూర్‌లోని బస్‌పాయింట్ వద్ద




ఈ-గరుడ బస్సులను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించనున్నారు. హైదరాబాద్-విజయవాడ మార్గంలో ప్రతి 20 నిమిషాలకో ఎలక్ట్రిక్ ఏసీ బస్సు నడిపేలా ప్రణాళిక రూపొందించినట్లు టిఎస్ ఆర్టీసి వెల్లడించింది. రాబోయే రెండేళ్లలో కొత్తగా 1860ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు తెలిపింది. వాటిలో 1300 బస్సులను హైదరాబాద్ సిటీలో, 550 బస్సులను సుదూర ప్రాంతాలకు నడుపుతామని పేర్కొంది. దీంతో పాటు హైదరాబాద్‌లో 10 డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభిస్తామని వివరించింది. ఈ గరుడ బస్సు పొడవు 12 మీటర్లు, ప్రయాణికులకు మెరుగైన,నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో ప్రతి సీటు వద్ద మొబైల్ చార్జింగ్ సౌకర్యంతో పాటు రీడింగ్ ల్యాంప్‌లను ఏర్పాటు చేశారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు ప్రతి సిటు వద్ద పానిక్ బటన్ సదుపాయం కల్పించారు. వాటిని టిఎస్ ఆర్టీసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. ప్రతి బస్సులోనూ మూడు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంటుంది. బస్సులోని ప్రయాణికులను లెక్కించే ఆటోమెటిక్ ప్యాసింజర్ కౌంటర్(ఏపీసీ) కెమెరాను ఏర్పాటు చేశారు. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా ఉంటుంది. బస్సుకు ముందు వెనక ఎల్‌ఈడీ బోర్డులుంటాయి. అందులో గమ్యస్థానాల వివరాలు కనిపిస్తాయి. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డిఎస్‌ఎస్)ను ఏర్పాటు చేశారు. ప్రయాణికులకు సమాచారం చేరవేసేందుకు వీలుగా పబ్లిక్ అడ్రస్ సిస్టం బస్సులో ఉంటుంది. ఈ బస్సులకు ఒక్కసారి చార్జింగ్ చేస్తే 325 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చని అధికారులు తెలిపారు.

# మతతత్వాన్ని మట్టి కరిపించాలి

### కార్పొరేట్‌శక్తులకు కొమ్ముకాస్తూ..ప్రజాస్వామ్యం ఖూనీ

### కేరళ సరే గుజరాత్ సంగతేంది..

### మీ జెండాల్లా ఎర్ర జెండా అలసిపోదు...

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ


సోమవారం హుజురాబాద్ బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

హుస్నాబాద్,మే15,ప్రభాతవార్త: ఇటీవల కర్నాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో మతం పేరు చెప్పి ఓట్లు రాబట్టుకోవాలని కలలుగన్న బిజెపి మోడీ ప్రభుత్వాన్ని అక్కడి ప్రజలు మట్టికరిపించారని ఇదే తరహాలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ బిజెపి మత రాజకీయాలను మట్టి కరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బిజెపిహటావో దేశ్‌కు బచావో నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా సంగ్రామయాత్ర ముగింపు బహిరంగ సభకు ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మండిపడ్డారు.మోడీ అధికారంలోకి వచ్చాక రైతులకు 7వేల కోట్లు అప్పు అడిగితే ఇవ్వని ప్రభుత్వం కార్పోరేట్‌శక్తులకు 13లక్షల కోట్ల రూపాయలు కార్పోరేట్ శక్తుల రుణాలు మాఫీ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం కాదా అన్నారు.దేశ ప్రజల సంపదను మోడీ కార్పోరేట్‌శక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు.కేరళాలో ముగ్గురు యువతులు తప్పిపోతే దానిని లవ్‌జిహాద్ పేరిటా సినిమా తీసి మతాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. గుజరాత్‌లో ఇప్పటి వరకు 46 వేల మంది యువతులు తప్పిపోతే ఎందుకు సినిమా తీయలేదని,అసలు విషయమే ఎందుకు భయటకు రావడం లేదని ప్రశ్నించారు.మీ పార్టీల జెండాలలా సిపిఐ పార్టీ జెండా అలసిపోదని..రోజు రోజుకు ఎరుపెక్కుతుందని స్పష్టం చేశారు.దేశ వ్యాప్తంగా బిజెపి వ్యతిరేక పార్టీలను ఏకం చేసి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వాని కూల్చేందుకు సన్నద్ధమౌతున్నట్లు తెలిపారు.రానున్న ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ తరుపున మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ఉంటారని స్పష్టం చేశారు.ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలని అభ్యర్థించారు.
ఈప్రాంతంలో పోటీ చేసే నాయకులు డబ్బులు లేకుం డా పోటీ చేసి చాడపై గెలిసే దుమ్ముందా అని సవాలు విసిరారు.ఈ కార్యక్ర మంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి,పార్టీ అగ్రనాయకులు తక్కళ్ళపల్లి శ్రీనివాస్ రావు,పల్లా వెంకటరెడ్డి ఆయా జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంశాలపై బాలల్లో చైతన్యం తెచ్చేందుకు సమ్మర్ క్యాంప్

హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త: బాలల్లో ట్రాఫిక్ అంశాలపై చైతన్యం తెచ్చేందుకు, తద్వారా భవిష్యత్తులో వారు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు వీలుగా సిటీ ట్రాఫి క్ విభాగం బాలల కోసం సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించింది. గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీ ర్‌బాబు సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. వారం రోజుల పాటు సాగనున్న ఈ సమ్మర్ క్యాంప్‌లో పది నుంచి 15 ఏళ్ల వయస్సు వున్న బాలలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ భారత్‌లో రోడ్డు ప్రమాదాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని తెలిపారు. యుద్దాలలో చనిపోతున్న వారికంటే రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా వుంటోందని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాటు ఇబ్బందులకు గురవుతు న్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భావి పౌరులైన బాలలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ అందరికి ఆదర్శంగా వుండాలని ఆయన కోరారు. ఈ సమ్మర్ క్యా ంప్‌లో బాలలకు అనేక అంశాలపై శిక్షణ ఇస్తారి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్‌ఐ సేఫ్టీ ఎడ్యుకేషన్ చీఫ్ మేనేజర్ జోబిన్ జోస్, ఆర్యన్ డ్యాన్ అకా డమి ప్రతినిధు లు సరోజ బాల, అనంత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ కార్యాలయం, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
ఇ-నిట్ నెం.10&11/SE/R&B/Elec/Hyd/2023-2024 తేది: 12.05.2023
(2) పనులు. హైదరాబాద్ హైకోర్టు పాలనా భవనంలోని 4వ అంతస్తు వివిధ సెక్షన్‌లకు కొత్త విద్యుత్ స్థాపనకు రీవైరింగ్ ఏర్పాటు. రంగారెడ్డి జిల్లాలో చెర్లపల్లి యొక్క కిమీ 0/2-4లో సికింద్రాబాద్-ఖాజీపేట సెక్షన్ యొక్క రైల్వే కిమీ 206/28-30 యొక్క చెర్లపల్లి వద్ద ROB విద్యుద్దీకరణ ఏర్పాటు. మొత్తం ECV సుమారుగా 48.60 లక్షలు. చివరి తేదీ : 22.05.2023 & 29.05.2023 మ.12.00గం. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in, సంప్రదించవలసిన నెం.9440818170.
DIPR.No.361-DP/CL/Advt/1/2023-24 తేదీ: 15.05.2023 సం/-. సూపరింటెండింగ్ ఇంజినీర్.

తెలంగాణ ప్రభుత్వం
నోటిఫికేషన్
ఫారం-C
(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టం యొక్క సెక్షన్-11 క్రింద) (రూల్ 6/12 చూడండి)
స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్ వారి కార్యాలయం.
గజిట్ నం.GHMC-58 తేది: 26.04.2023
నం.A/68/2023 తేది: 26.04.2023
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం మైలార్‌దేవ్‌పల్లి గ్రామం మరియు హైదరాబాద్ జిల్లా బండ్లగూడ గ్రామం మరియు మండలంలోని మొత్తం 2259.37 చ.గజాల భూమి, వట్టెపల్లి మీదుగా ఫలక్‌నుమా బస్‌డిపో నుండి శాస్త్రిపురంనకు 100'-0" వెడల్పు రోడ్ కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వ/స్పెషల్ కలెక్టరు, (L.A) మరియు కమిషనర్, GHMC, హైదరాబాద్ వారు భావిస్తున్నారు.
కావున హైదరాబాద్ జిల్లా బండ్లగూడ గ్రామం మరియు మండలంలోని మరియు రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, మైలార్‌దేవ్‌పల్లి గ్రామంలోని 2259.37 చ.గజాల ప్రామాణిక కొలతలకు కొంచెం ఎక్కువ లేదా తక్కువగా గల భూమి పైన పేర్కొన్న ప్రాజెక్టు కొరకు ప్రకటింపబడి, భూసేకరణ నిమిత్తం ఈ విధంగా సవివరణతో ప్రతిపాదించబడింది.

| క్ర. సం. | గ్రామ గణం నం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గజాలు | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు రకం | సంఖ్య | నిర్మాణములు రకం | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 19-3-262/2/11 | - | - | 58.03 | అబ్దుల్ రవూఫ్ | | | | | - | - | - | - |
| 2 | 19-3-262/2/10 | - | - | 93.12 | లేట్ అమీనా బేగం భర్త ఆలీట్ అబ్దుల్ రహమాన్ | | | | | - | - | - | - |
| 3 | | - | - | 25.46 | యజమాని/ఆక్రమణదారు | | | | | - | - | - | - |
| 4 | 19-3-262/2/5 | - | - | 109.56 | మొహమ్మద్ యాసీన్ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |
| 5 | 19-3-262/2/5/A | - | - | 90.57 | జఫేరీ బేగం | | | | | - | - | - | - |
| 6 | 19-3-262/2/5/B | - | - | 110.16 | సయ్యద్ తాజ్ | | | | | - | - | - | - |
| 7 | 19-3-262/5/C | - | - | 111.37 | అన్‌జుమ్ | | | | | - | - | - | - |
| 8 | 19-3-262/2/5/D | - | - | 94.31 | ఖయూమ్ అబ్దుల్‌రహ్మాన్ | | | | | - | - | - | - |
| 9 | 19-3-262/4/3/A | - | - | 178.41 | మఖ్సూద్ | | | | | - | - | - | - |
| 10 | 19-3-262/4/A/2 | - | - | 187.08 | జావీద్ షరీఫ్ | | | | | - | - | - | - |
| 11 | 19-3-262/4/A/2 | - | - | 105.90 | జావీద్ షరీఫ్ | | | | | - | - | - | - |
| 12 | 19-3-262/5 | - | - | 72.68 | నఫీజ్ బేగమ్ | | | | | - | - | - | - |
| 13 | 19-3-262/8 | - | - | 78.06 | మొహమ్మద్ ఇద్రిస్ | | | | | - | - | - | - |
| 14 | 19-3-262/8 | - | - | 70.68 | మొహమ్మద్ ఇద్రిస్ | | | | | - | - | - | - |
| 15 | 19-3-262/9/1 | - | - | 107.50 | మొహమ్మద్ ఒమర్‌ఖురేషి | | | | | - | - | - | - |
| 16 | 19-3-262/9/A | - | - | 29.36 | మొహమ్మద్ మతీన్ | | | | | - | - | - | - |
| 17 | 19-3-262/9 | - | - | 29.13 | సయ్యద్ ఇలియాస్ | | | | | - | - | - | - |
| 18 | 19-3-269/9/A | - | - | 22.83 | తబస్సుమ్ పర్వీన్ షకీర్ హుస్సేన్ | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |
| 19 | 19-3-262/11/A | - | - | 82.90 | మొహమ్మద్ షరీఫ్ | | | | | - | - | - | - |
| 20 | 19-3-262/11/B | - | - | 96.95 | మొహమ్మద్ తహీర్‌పాషా | | | | | - | - | - | - |
| 21 | 19-3-262/12 | - | - | 106.63 | అమ్మీద్ ఉన్నీసా | | | | | - | - | - | - |
| 22 | 19-3-262/12/A | - | - | 101.75 | సయ్యద్‌మునావర్‌హుస్సేన్ | | | | | - | - | - | - |
| 23 | 19-3-262/12/4 | - | - | 72.05 | సయ్యద్ నవాజ్ | | | | | - | - | - | - |
| 24 | 19-3-262/13 | - | - | 148.35 | మొహమ్మద్ ఖాన్ | | | | | - | - | - | - |
| 25 | 19-3-262/13/A | - | - | 76.13 | రహ్మాన్ షరీఫ్ | | | | | - | - | - | - |
| | | మొత్తం | | 2259.37 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2016 (తెలంగాణ సవరణ) (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహారం హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్.30/2013)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహార హక్కు యొక్క సెక్షన్-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ నోటిఫికేషన్ ఇవ్వబడినది.
భూమి ప్లాన్‌ను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), GHMC హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏదైనా పని రోజున పని వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూసేకరణ, GHMC హైదరాబాద్ మరియు వారి సిబ్బంది సదరుచట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దేశించబడిన మరియు ఏర్పాటు చేసిన విధంగా తమ పనిని తగిన విధంగా నిర్వర్తించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు మరియు సబ్ సాయిల్‌లోనికి బోరు లేదా తవ్వుట, భూమి యొక్క లెవెల్స్ తీసుకొనుట, భూమి సర్వే మరియు ప్రవేశించటానికి సిబ్బందికి అధికారం అధీకృతంగా ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారు.
చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద, స్పెషల్ కలెక్టరు యొక్క ముందస్తు ఆమోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏదైనా చిక్కులను సృష్టించుట లేదా భూమి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు వగైరాలకు కారణమగుట లేదా ఏదైన లావాదేవీలను ఏ వ్యక్తి చేయుటకు అవకాశం లేదు. స్పెషల్ కలెక్టరు/అధీకృత అధికారి సముఖమునకు సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంటు కొరకు ప్రభావిత/ఆసక్తిగల వ్యక్తులందరూ ఏదైనా క్లెయిములు మరియు ఏదైనా భూమి విషయంలో అభ్యంతరాలను ఫైల్ చేయవచ్చును.
సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టరు LA, GHMC, హైదరాబాద్
సం/-స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్
DIPR RO.NO: 211/LA/PP/Advt/Pub/2023-24

# ఎన్టీఆర్ శతజయంతి వేడులకు జూనియర్ ఎన్టీఆర్‌కు ఆహ్వానం



ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15: ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు జూనియర్ ఎన్టీఆర్‌కు ఆహ్వానం అందింది. తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా టీడీ జనార్దన్ నేతృత్వంలోని ఎన్టీఆర్ సావనీర్ కమిటీ మే 20న కూకట్‌పల్లిలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఎన్టీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా' జయహో ఎన్టీఆర్' పేరుతో వెబ్‌సైట్ ఆవిష్కరణ, ఎన్టీఆర్‌పై ప్రత్యేకంగా రూపొందించిన' శక పురుషుడు' సావనీర్‌ను విడుదల చేయనున్నారు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకల కార్యక్రమానికి ఎవరెవర్ని ఆహ్వానించాలనే దానిపై తొలుత టిడిపి అధినేత చంద్రబాబు నివాసంలో సావనీర్ కమిటీ సభ్యులు చర్చించారు. చంద్రబాబు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నందమూరి బాలకృష్ణ,రామకృష్ణ పర్యవేక్షించనున్నారు. ఈ మేరకు ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు ఆహ్వానాలు అందజేశారు. సావనీర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్,నందమూరి రామకృష్ణలు స్వయంగా వెళ్లి వీరికి ఆహ్వానపత్రిక అందజేశారు. వీరితో పాటు నందమూరి జయకృష్ణ, నందమూరి మోహనకృష్ణ, గారపాటి లోకేశ్వరి, కంఠమనేని ఉమ శ్రీనివాస ప్రసాద్, నందమూరి కళ్యాణ చక్రవర్తి, కాట్రగడ్డ హనుమంతరావులను ఈ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు.

# పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై ఆగని ప్రమాదాలు

## ఐదు పోలీసు స్టేషన్ల సరిహద్దులు వుండడంతో ప్రమాదాల నివారణ విషయంలో పోలీసుల మీమాంస

హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై ప్రమాదాలు ఆగడం లేదు. కేవలం ఫోర్ వీలర్లు, బస్సులకు మాత్రమే ఈ మార్గంపై అనుమతి వుండగా అనేక సందర్భాలలో ద్విచక్ర వాహనదారులతో పాటు ఆటోలు ఇష్టారా జ్యంగా దీనిపై దూసుకు వస్తుండడంతో ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. ఇదే సమయంలో ఈ మార్గంపై రెండు వైపులా రెండు ర్యాంపులు ఎక్కేందుకు, రెండు ర్యాంపులు దిగేందుకు వుండగా అనేకమార్లు కార్లను నడిపే డ్రైవర్లు నిర్లక్ష్యంగా రాంగ్ సైడ్‌లో ఎక్కడం లేదా దిగేందుకు ప్రయత్నిస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. ఈ తరహా ప్రమాదాలను నివారించేందుకు పోలీసుశాఖ చర్యలు తీసుకోవాల్సి వుండగా ఈ రహదారి హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధుల్లో ఐదు పోలీసు స్టేషన్ల సరిహద్దుల్లో వుండడంతో తరచూ సరిహద్దుల సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే శనివారం రాత్రి గుడిమల్కాపూర్ వద్ద మైత్రి హాస్పిటల్స్ సమీపంలో గల దిగేందుకు వున్న ర్యాంప్‌పై ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువతులతో కలిసి వెళుతున్న యువకుడు అదుపుతప్పి పడిపోయి తీవ్రంగా గాయపడి మరణించాడు. ఇతని తో పాటు వున్న ఇద్దరు యువతులు స్వల్పంగా గాయపడి ప్రాణాలుదక్కించుకున్నారు.కాగామరణించిన యువకుడు కృష్ణా జిల్లాకు చెందిన చరణ్ (22)గా తేలింది. ఇ తను హైదరాబాద్‌లో ఇటీవలే సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. మృతుడి శవాన్ని తీసుకువెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో ఉస్మానియా మార్చురీలో భద్రపరిచారు.

నగర శివార్లలోని శంషాబాద్‌లో గల రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాకపోకలు సాగించే ప్రయాణీకుల కోసం రెండు వేల దశకంలో నిర్మించిన పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతోంది. నగరంలోని మొహదీపట్నం వద్ద గల సరోజినిదేవి కంటి ఆసుపత్రి నుంచి శివార్లలోని ఆరాంఘర్ వ రకు సుమారు 12 కిలోమీటర్ల దూరం వరకు నిర్మించిన ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై భారీ వాహనాలకు, ద్విచక్ర వాహనాలకు, ఆటోలకు అనుమతి లేదు. కేవలం కార్లు తదిత ర ఫోర్ వీలర్లు, బస్సులకు మాత్రమే అనుమతి వుంది. ఈ మార్గంపై ఇరు వైపులా ఎక్కేందుకు, దిగేందుకు రెండేసి ర్యాంపులు వున్నాయి. మొహదీపట్నం నుంచి వెళ్లే మార్గంలో గుడిమల్కాపూర్, ఉప్పర్‌పల్లి డి మార్ట్ వద్ద ఎక్కేందుకు రెండు ర్యాంపులు వుండగా ఉప్పర్‌పల్లి వద్ద గల ఆర్‌డిఓ కార్యాలయం వద్ద, ఆరాంఘర్ వద్ద దిగేందు కు మరో రెండు ర్యాంపులు వున్నాయి. ఇక ఆరాంఘర్ నుంచి మొహదీపట్నం వైపున ఆరాంఘర్, ఉప్పర్‌పల్లి వద్ద ఎక్కేందుకు రెండు ర్యాంపులు, ఉప్పర్‌పల్లి హ్యాపీ హోమ్స్ వద్ద, గుడిమల్కాపూర్ వద్ద మైత్రి హాస్పిటల్స్ వద్ద దిగేందుకు మరో రెండు ర్యాంపులు వున్నాయి. ఇక ఈ ఫ్లై ఓవర్ హైదరాబాద్ పరిధిలో హుమాయూన్ నగ ర్, గుడిమల్కాపూర్, లంగర్‌హౌస్ పోలీసు స్టేషన్లు, సైబరాబాద్‌లో అత్తాపూర్, రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్లు సరిహద్దులు పంచుకుంటున్నాయి. అంటే ఈ ఫ్లై ఓవర్‌పై ఏదైనా ప్రమాదం జరిగితే ఈ ఐదు పోలీసు స్టేషన్లలో ఏదో ఒక పోలీసు స్టేషన్‌కు చెందిన అధికారులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టాలి. ఒకరకంగా ఇది ఇబ్బందికరమైన సమస్యగా చెప్పాలి. రెండు కమిషనరేట్ల పరిధిలో ఈ ఫ్లై ఓవర్ వుండడంతో హైదరాబాద్ నుంచి ఒక పోలీసు స్టేషన్, సైబరాబాద్ నుంచి మరో పోలీసు స్టేషన్ దీనిపై జరిగే ప్రమాదాలను విచారించే బాధ్యతను అప్పగిస్తే బాగుంటుందని గతంలో పోలీసు ఉన్నతాధికారులు అనుకున్నా ఇది ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు. ఈనేపథ్యంలో పి.వినరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై ఎక్కడ ప్రమాదం జరిగినా పోలీసులు మొదట సరిహద్దులను చూసుకునే పనిలో వుంటారనే విమర్శ వుంది. గతం లో ట్యాంక్‌బండ్ ఐదు పోలీసు స్టేషన్ల పరిధుల్లో వున్న సమయంలో ఏదైనా శవం నీటిలో తేలియాడితే రోజుల తరబడి అలాగే వున్న సందర్భాలు గుర్తుకు రాకమానదు.

**పక్కాగా అమలుకాని ద్విచక్ర వాహనాలు, ఆటోలపై నిషేధం**

**ర్యాంపులపై పోలీసు వాహనాలే రాంగ్ రూట్లో వస్తుంటే సాధారణ వాహనాలను పట్టించుకునే దెవరు...?**

ఇక పి.వి నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వేపై ప్రమాదాలు జరిగేందుకు గల కారణాలను పరిశీలిస్తే ఎక్కువగా ఈ ఫ్లై ఓవర్‌పై ద్విచక్ర వాహనాలు, ఆటోలు ఇష్టానుసారంగా వెళుతుండడం ఒక కారణంగా చెప్పాలి. ఈ మార్గంపై ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు వెళ్లేందుకు అనుమతి లేదు. అయితే కొందరు పోలీసులతో పాటు మరికొంద రు సర్కారీ విభాగాలకు చెందిన అధికారులు వీటిని ఖాతరు చేయకుండా ద్విచక్ర వాహనాలపై ఈ మార్గంపై వెళుతుండడం గమనార్హం. దీనిపై ఈ మార్గంలో అక్కడ క్కడ బందోబస్తులో వున్న వారు ఏమీచేయలేక పోతుండడం విశేషం. ఇదే సమయంలో అనేక సందర్భాలలో క్రిక్కిరిసిన ప్రయాణీకులతో ఆటోలు కూడా రయ్..మంటూ దూసుకు వస్తున్నాయి. అయితే దిచక్ర వాహనాల వల్ల ఈ మార్గంపై ప్రమాదాలు జరిగిన సందర్భాలు వున్నా, ఆటోల వల్ల ఇటువంటివి జరిగిన ఉదంతాలు లేక పోవడం గమనార్హం. ఇక ఈ ఫ్లై ఓవర్‌పై గల ర్యాంపుల వద్ద రాంగ్ రూట్లో వచ్చే వాహనాల వల్ల అనేకసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనల ప్రకారం రాంగ్ రూట్లో ఏ ర్యాంపుపైన కూడా ఎటువంటి వాహనం వచ్చేందుకు వీల్లేదు. అయితే ఇక్కడ చెప్పుకోవాల్సిందేమిటంటే అనేక సందర్భాలలో పోలీసు వాహనాలే రాంగ్ రూ ట్లో దూసుకు వస్తున్నాయి. ఈ ఫ్లై ఓవర్‌పై సిఎం, గవర్నర్ సహా ఇతర వివిఐపిల ప్రయాణాల సమయంలో బందోబస్తు నిమిత్తం వచ్చే పోలీసులు తిరుగు ప్రయాణం లో చాలా దూరం ప్రయాణించి వెనక్కు రావడం ఎందుకని, ర్యాంపుల వద్ద రాంగ్ రూట్లో దిగడం లేదా ఎక్కడం చేస్తూ నిబంధనలను తామే ఉల్లంఘిస్తున్నారు. రాం గ్ రూట్లో వచ్చే వాహనాలకు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఇలా చేస్తే జరిమానాలు విధించే పోలీసులు రాంగ్ రూట్లో వచ్చే తమవారి వాహనాలను చూసీచూడన ట్లు వదిలేస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. ఇక రాంగ్ రూట్లో ర్యాంపులపై వచ్చే వాహనాల వల్ల అనేకసార్లు వాహనాలు ఎదురెదురుగా ఢీకొని అందులోని ప్రయాణీకులు గాయపడ్డ ఉదంతాలున్నాయి. మైత్రీ హాస్పిటల్ వద్ద శనివారం అర్ధరాత్రి సమయంలో ఓ ద్విచక్ర వాహనదారుడు ఈ ఫ్లై ఓవర్‌పై వస్తూ అదుపుతప్పి కిందపడి మరణించి న ఘటన తరువాతైనా ఈ ఫ్లై ఓవర్‌పై వాహనాల రాకపోకలకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సి న అవసరం వుంది.

వార్త


మౌనం మనసుకు, శరీరానికి విశ్రాంతినిస్తుంది. విశ్రాంతిని మించిన ఔషధం లేదు.

- బార్బడోస్ అడ్వకేట్

# రహదారుల రక్తదాహం!

ఒకరు కాదు,ఇద్దరు కాదు పదులు, వందల్లో కాదు. యేటా వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని పాలకులు ఎంతగా చెప్తున్నా,ఎన్ని సమీక్షలు, సమావేశాలు జరుపుతున్నా ప్రమాదాలు అంతకంతకు పెరిగి పోతున్నాయి.ప్రమాదాల్లో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంటే భారతదేశంలో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. సోమవారం కడపజిల్లా కొండాపురం మండలం ఏటూరువద్ద చిత్రావతి వంతెన వద్ద జరిగిన ప్రమాదంలో ఏడుగురు అక్కడికక్కడే మరణించగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. తిరుమల శ్రీవారిని దర్శించుకొని తిరిగి సొంతవూరు తాడిపత్రికి మరో పావుగంటలో చేరుకోనున్న సమయంలో లారి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ కాకినాడజిల్లా తాళ్లరేవు మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మహిళలు మృతి చెందారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. రెక్కాడితే కానిడొక్కాడని ఈ మహిళా బృందం సమీపంలోని రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లో ఉదయంషిఫ్టులో పని ముగించుకొని మధ్యాహ్నం ఆటోలో ఇళ్లకు బయలుదేరి వస్తుండగా మరో ఇరవైనిమిషాల్లో ఇళ్లకు చేరుకుంటున్నారనే సమయంలో ట్రావెల్స్ బస్సు ఎదురుగా వచ్చి ఢీకొన్నది.ఆటోను దాదాపు ఇరవై మీటర్ల మేర ఈడ్చుకుపోయిందంటే ఎంతటివేగంతో ఉందో అర్థం చేసుకోవచ్చు. బస్సు ఢీకొన్న తాకిడికి ఆటో నుజ్జునుజ్జు అయిపోయింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరొకరు కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. అయితే ఆటోడ్రైవర్ మాత్రం ఎదురుగా వేగంగా వస్తున్న బస్సుతో ప్రమాదాన్ని గుర్తించి ఆటో నుంచి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు. ఇక అంతకు ముందురోజు శనివారం హైదరాబాద్ శివారులో పటాన్ చెరువు మండల పరిధిలో జరిగిన మరోరోడ్డు ప్రమా దంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మరణించారు. వివాహ అనంతరం వరుడు ఇంట్లో జరిగే విందుకు హాజరయ్యేందుకు నవదంపతులతోపాటు నలభైఏడు మంది డిసిఎంలో బయలుదేరారు. డ్రైవర్ అతిగా మద్యంసేవించి వాహనాన్ని నడుపుతూ లారీని వెనుకనుంచి ఢీకొట్టాడు. ఇద్దరు మహిళలు మరణించగా మరో పదిమందివరకు గాయాలయ్యాయి. అందులో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యవర్గాలు పేర్కొంటున్నాయి.కేబిన్‌లో కూర్చుకున్న నవవధువు కాళ్లువిరగగా, వరుడికి తలకు గాయాలయ్యాయి. ఇలా ప్రమాదాలు దేశవ్యాప్తంగా అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది.దేశవ్యాప్తంగా చూసినా యేటా దాదాపు రెండులక్షల యాభైవేలమందికి పైగా మృత్యువాతపడుతున్నట్లు అధికార లెక్కలే చెబుతున్నాయి. గతపదేళ్లలో దేశవ్యాప్తంగా పదమూడు లక్షల మందికి పైగా మరణించినట్లు యాభైలక్షలకుపైగా గాయపడినట్లు గణాంకాలే తెలుపుతున్నాయి.ప్రపంచం మొత్తం వాహనాల్లో కేవలం ఒక్కశాతం కలిగి ఉన్న ఇండియాలో రోడ్డుప్రమాదాలు మాత్రం పదిశాతానికి పైగా చోటు చేసుకుంటున్నాయి. భర్తలను కోల్పోయిన భార్యలను, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు,పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులు ఇలా ఒక్కరేమిటి తెలుగురాష్ట్రాల్లోనే గత పదేళ్లుగా లక్షకుపైగా కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతం. ప్రమాదాల్లో కుటుంబసభ్యులను కోల్పోయిన వారి శవాలను స్వగ్రామాలకు తీసుకువెళ్లే ఆర్థికస్తోమత లేకబంధువులు అక్కడికక్కడే ఖననం చేసిన సంఘటనలు ఎన్నోఉన్నాయి. పెరుగుతున్న ప్రమాదాల్లో బలైపోతున్న ఈ అమాయకుల గూర్చిపెద్దలకు తెలియంది కాదు.వేలాది మందిని పొట్టన పెట్టుకుంటున్న ఈ ప్రమాదాల నివారణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం జరగడం లేదేమోననిపిస్తున్నది. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు, లేక ప్రమాదాల్లో పెద్దలు చనిపోయినప్పుడు నేతలు చేసే హడావుడి అంతాఇంతా కాదు. ఇలాంటివి పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటనల మీద ప్రకటనలు గుప్పించడం, ఆ తర్వాత మరిచిపోవడం సాధారణమైపోయింది. అలాని ప్రమాదాల నియంత్రణకు ప్రయత్నాలు చేయడంలేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. నిబంధనలు విధిస్తున్నారు. తనిఖీలుచేసి అతిక్రమించిన వారిపై జరిమానా వసూలు చేస్తున్నారు. దేశస్థాయిలో రోడ్డుభద్రత, ట్రాఫిక్ నివారణపై ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ మాజీ కార్యదర్శి అధ్యక్షతన 2005లోనే కమిటీని ఏర్పాటు చేశారు. జాతీయ రోడ్డుభద్రతా ట్రాఫిక్ నియంత్రణ బోర్డును, జాతీయ భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తూ ఆ కమిటీ 2007లో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించింది. ఆమేరకు కేంద్ర కేబినెట్ 2010లో జాతీయ రోడ్డు భద్రతా విధానాన్ని రూపొందించింది. ప్రజల్లో అవగాహన పేరుతో ప్రామాణిక రోడ్డు నిర్మాణం,సురక్షిత వాహనాల తయారీ, కట్టుదిట్టమైన లైసెన్సుల విధానం, ప్రమాద బాధితులకు ఎలాంటి జాప్యంలేకుండా తక్షణవైద్యసహాయం వంటి ఎన్నో హామీలు ఇందులో పొందుపరిచారు. ఆ తర్వాత కూడా చట్టానికి ఎంతో పదునుపెట్టారు. అయినా ఆశించిన ఫలితాలు రావడంలేదు.అన్నింటికంటే ముఖ్యంగా మద్యం సేవించి ఇష్టానుసారంగా వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవడంలో పటిష్టంగా వ్యవహరించలేకపోతున్నారు. ఎంత మందిని చంపినా, జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావనపోవాలి. అమెరికాలో లాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడునెలలు లైసెన్స్ సస్పెన్షన్, ఆ తర్వాత కూడా అలాగేచేస్తే ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్‌పట్టుకునే అవకాశం లేకుండా చేయడం వంటి నిబంధనలను అమలుచేయాలి. అందుకు అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి.అప్పుడే ఇవి తగ్గుముఖం పడతాయి.ఈ చావులను ఆపగలుగుతాం.

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా, మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రోష్ షోకాల్డ్

ముందుచూపు మరీ మించకూడదు. అసలే లోపిస్తే తెలివి తక్కువ అవుతుంది.



సెసిల్

## ప్రజావాక్కు



### కర్ణాటక ఫలితాలు కనువిప్పు కావాలి

లాభాల్లో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలు అనుయాయులకు అయినాకాడికి అమ్మకం, అంతర్జాతీయ విపణిలో పెట్రో ధరలు తగ్గినా దేశంలో వినియోగదారులకు ఏమాత్రం తగ్గకపోవడం, విదేశీ బ్యాంకుల్లో మూలుగుతున్న భారతీయుల నల్లధనాన్ని రప్పించి కుటుంబానికి లక్షలు పంచుతానన్న మాట తొమ్మిదేళ్ల గడిచినాఒక్కరూపాయి తీసుకురాకపోవడం, రూపాయి మారక విలువ నానాటికీ దిగజారడం, లక్షల కోట్లు దోచేసిన ఆర్థిక నేరగాళ్లకుఅండగా నిలవడం, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నటడం,ప్రతిపక్ష పాలనలో ఉన్నరాష్ట్రాలను హస్తగతం చేసుకునేందుకు కుయుక్తులు, సక్రమంగా చెందవలసిన నిధులు చెల్లించకపోవడం, ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిలో ప్రధాని స్వయంగా శంకుస్థాపనచేశారు.అధికార మారిన పిదప ప్రస్తుత పాలకులు మూడు రాజధానులంటూ భూములిచ్చిన రైతులపైదాడుదలతో గతిలేక గతపన్నెండు వందల రోజులుగా దేవస్థానాలు, న్యాయస్థానాల చుట్టూ తిరిగి ఆందోళనలు చేస్తున్నా కేంద్రం కిక్కురుమనకపోవడం, ప్రతిపక్ష రాష్ట్రాలను కుంగదీసే విధంగా ఉందని మేధావులు మాటగా ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఇసుకపై ప్రకటనలు ఎందుకు?

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇసుక ధర ఏడు రెట్లు పెరిగింది. ఆపైన దోపిడీదారుల మధ్య కొట్లాట, పెద్దల పంచాయతీలు, నిత్యకృత్యమైపోయింది. సామాన్యులు ఇళ్ల మరమ్మతులకు కూడా ఇసుక కొనలేని పరిస్థితి తీసుకొచ్చారు! వాస్తవ పరిస్థితి ఇలావుంటే అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారంవారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వ సొమ్మును సొంత పత్రికకు దోచిపెట్టే మోసపూరిత విధానాలు సిగ్గుచేటు. ఇంకా నాకు సొంత పత్రిక లేదంటూ దొంగ ఏడ్పులు. ప్రజలకు వాస్తవాలు తెలియదన్న భ్రమలో ఉన్నారు. ప్రజల చేతిలో పరాభవం తప్పదు.

-జి.ఆర్.కృష్ణ, కృష్ణాజిల్లా

### పదోన్నతులు ఇవ్వాలి

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తెరిచేలోగా రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులు ఇవ్వాలి. ఇప్పటికే ఉపాధ్యాయులు అసంతృప్తిగా ఉన్నారు. రేపు, మాపు అంటూ కాలయాపన జరుగుతూ ఉంది. బదలీల మీద స్టే కొనసాగుతున్న క్రమంలో మొత్తం ప్రక్రియ నిలిచిపోయింది. అన్ని పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగాఉన్నాయి.కావున విద్యాశాఖమంత్రి,అధికారులు స్పందించి టీచర్ల బదలీలు, పదోన్నతులు నిర్వహించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఎవరు పేదలు? ఎవరు పెత్తందార్లు?

తాను పేదలతరపున పెత్తందార్లతో పోరాడుతున్నానని ముఖ్యమంత్రి చేస్తున్న ప్రేలాపనలు హ్యాస్యాస్పదంగా ఉన్నాయి. మాస్క్ అడిగిన పాపానికి ఒక దళిత వైద్యున్ని ఎన్ని చిత్రహింసలు పెట్టారో ప్రజలు మరిచిపోలేదు. ఒక దళిత డ్రైవరును కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేస్తే నిందితుని పక్షాన ఉన్నది ఎవరు?హతునికుటుంబసభ్యుల తరుపున పోరాడుతుందెవరు? తమ సమస్యలపై నోరు విప్పుతున్న సామాన్యులపై పోలీసుల జులుం ఎందుకు? రైతులను ఎన్ని విధాలుగా క్షోభకు గురిచేస్తున్నారు? వ్యవసాయ పంప్‌సెట్లకు మీటర్లా? ఎవరికి దోచి పెట్టడానికి ఈవిన్యాసాలు? పులివెందులలో ఎంతమంది పేదవాళ్లకు ఇళ్లు కట్టించిఇచ్చారు? తమరి తాతగారు భూపరిమితి చట్టాలకు విరుద్ధంగా సేకరించి వెయ్యి ఎకరాల ఇడుపులపాయ భూమిని పేదలకు పంచి పేదల పక్షంఅని చెప్పాలి.

-ఉప్పలపాటిరాజా, ఏలూరుజిల్లా

### సీట్ల సంఖ్య పెంచాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గురుకులసంఖ్య పెంచింది. అందులో 2023-24 విద్యాసంవత్సరం నుండి ప్రతి తరగతిలో విద్యార్థుల సీట్ల సంఖ్యను కూడా పెంచాలి. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, సంక్షేమ హాస్టళ్లలో సీట్లను పెంచవలసిన అవసరం ఉంది.విద్యాసంవత్సరం ప్రతి సంవత్సరం జూన్‌లో మొదలైతే ఆగస్టు,సెప్టెంబర్ నెలవరకు కూడాసీట్లు కావాలని విద్యాసంస్థల చుట్టూ, ఆఫీసుల చుట్టూపేద విద్యార్థులు సీట్ల కోసం తిరుగుతున్నారు. వికలాంగులు పేరెంట్స్ కలిగిన కుటుంబాల విద్యార్థులకు గురుకులాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలి. వైకల్యం వలన తల్లి లేదా తండ్రి ఒక్కరు పనిచేస్తేనే కుటుంబాలు గడవడం విద్యార్థులకు విద్యాబోధన,హాస్టల్ వంటి సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### తెలంగాణ ఏ ఒక్కరిదో కాదు

ఎన్నికల్లో గెలిచినా, గెలవకపోయినా అధికారంలోకి వచ్చినా రాకపోయినా వివిధ పార్టీలకు చెందిన నాయకులు రాష్ట్రాల్లో పర్యటిస్తూ ప్రచారం చేసుకుంటారు. అది వారి జన్మహక్కు. అయితే రాష్ట్రనాయకులు కొందరు వీరిపర్యటనలను విమర్శిస్తున్నారు. జాతీయ నేతలురాష్ట్రంలో అడుగు పెట్టకూడదన్నట్టుగా మట్లాడుతున్నారు. కెసిఆర్ మహారాష్ట్రకు వెళుతూ బిఆర్‌ఎస్‌కు ప్రచారం చేసుకుంటున్నట్టుగానే వివిధ పార్టీలకు చెందిన జాతీయ నేతలు కూడా తెలంగాణకు వస్తూ తమ పార్టీలకు ప్రచారం చేసుకుంటున్నారు. ఇందులో తప్పుపట్టాల్సి ఏమీ లేదు.

-రాశి, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తెలంగాణపై కర్ణాటక ఫలితాల ప్రభావమెంత?

ఇప్పుడు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌కి కూడా ఎన్నికల వ్యూహకర్తగా వ్యవ హరిస్తున్న సునీల్ కనుగోలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ని కూడా ప్రక్షాళన చేయగలిగితే రాష్ట్రకాంగ్రెస్‌కి కాయకల్ప చికిత్స చేయగలిగితే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మార్చగలిగితే కర్ణాటకలో లాగా బలమైన మేనిఫెస్టోని తయారు చేసి ప్రజలలోకి తీసుకువెళ్లగలిగితే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో సమష్టిగా పోరాడగలిగితే తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు రాబట్టే అవకాశం లేకపోలేదు. తెలంగాణ తెచ్చిన పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వరా? ఒకవేళ ఇవ్వకపోతే ప్రజలు సానుకూలతను అవకాశంగా మార్చుకోలేకపోయిన ఆపార్టీ, ఆ పార్టీ నాయకుల తప్పిదమే అవుతుంది. కానీ ప్రజలది కాదు కర్ణాటక ఎన్నికల ఫలితాలేకాదు తెలంగాణరాష్ట్రఎన్నికల ఫలితాలు కూడా దేశ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి.



డాక్టర్ తిరునవారి శేషు

కాంగ్రెస్ ముక్తభారత్‌తోపాటు దక్షిణాదిలో విస్తరించాలంటే బిజెపి బలమైన ఆకాంక్షలకు కర్ణాటక శాసనసభ ఎన్నికల ఫలితాలు అడ్డుపడ్డాయనే చెప్పాలి. కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందే బిజెపి ఓటమి ఖాయమైనా మోడీ ముఖం చూసైనా కన్నడిగులు బిజెపిని గెలిపిస్తారని కమలనాథుల ఆశలపై కర్ణాటక ఎన్నికల ఫలితాలు నీళ్లు చల్లాయి. ఉత్తరప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఏపార్టీ వరుసగా గెలిచి అధికారం చేపట్టని సంప్రదాయాన్ని తిరగరాసి వరుసగా రెండోసారి ఆ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన విధంగానే కర్ణాటకలో కూడా వరుసగా రెండోసారి అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నాలను విజయవంతంగా అడ్డుకొని కాంగ్రెస్ పార్టీ 136 శాసనసభ స్థానాలను గెలిచి కర్ణాటకలో జయకేతనం ఎగురవేసింది. గత 38 సంవత్సరాలలో 1999, 2013లో తప్ప కర్ణాటకలో ప్రతి ఎన్నికలతో ఏ పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజార్టీని పార్టీలు సాధించలేకపోవడం వలన హంగ్ పరిస్థితిలే ఏర్పడినాయి. కానీ ఇప్పుడు జరిగిన కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కావలసిన మెజార్టీ కంటే 23 శాసనసభ స్థానాలు అదనంగా గెలిచి ఒక సుస్థిర ప్రభుత్వాన్ని సిద్ధరామయ్య నేతృత్వంలో మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బిజెపిలు సర్వశక్తులు వడ్డిపోరాడినా తుది ఫలితాలు కాంగ్రెస్ పక్షాన నిలిచాయి. ఈ విజయంతో దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రాన్ని బిజెపి కోల్పోతే దక్షిణాదిలో ఒకే ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం కాకతాళీయమే. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ఆ విజయం సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై కూడా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకి కూడా మరొక ఆరు నెలలో ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ఎంత ప్రభావం పడుతుంది. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉంటుందనే చర్చ రాజకీయ వర్గాలలో పెద్ద ఎత్తున జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన రెండు శాసనసభ ఎన్నికలలో అధికార బిఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీపై ముఖాముఖి పోరులో సునాయాసంగా విజయం సాధించింది. కానీ రాబోయే శాసనసభ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా బి.ఆర్.ఎస్ కాంగ్రెస్ బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరిగే



అవకాశం ఉంది. కాబట్టి ఈ త్రిముఖ పోరులో ఏ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకి కావలసిన మెజార్టీ సాధిస్తుంది లేదా ఏ పార్టీకి మెజార్టీ రానీ పక్షంలో హంగ్ ఏర్పడితే ఏ పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనేది ఒక చర్చనీయాంశంగా మారిపోయింది. కర్ణాటక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయం సరిహద్దు రాష్ట్రమైన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ గెలుపుపై కాంక్షను పెంచుతుంది. అలాగే కర్ణాటక కాంగ్రెస్ పార్టీ నుండి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కి కూడా సహాయ సహకారాలు అందే అవకాశం లేకపోలేదు. కర్ణాటక విజయం ఒక్క తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌కే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీకి ఆ పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసం పెంచుతుంది అనటంలో సందేహంలేదు. కర్ణాటకలో సాధించిన విజయస్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తరువాత లోక్‌సభ ఎన్నికలకు ముందు జరిగే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలవగలిగితే 204లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ 100కుపైగా లోక్‌సభ స్థానాలు గెలిచే అవకాశం ఉంటుంది. కర్ణాటక,తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ బలంగా ఉంది. ఈ రాష్ట్రాలలో ఉన్న 109లోక్‌సభ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ లోక్‌సభ స్థానాలను గెలవగలిగితే మళ్లీ కాంగ్రెస్ జాతీయ రాజకీయాలలో నిర్ణయాత్మకశక్తిగా ఎదుగుతుంది.కర్ణాటక రాజకీయాలలో రెండు జాతీయ పార్టీల మధ్య గెలుపు కోసం ముఖాముఖి పోరు జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు కర్ణాటక రాజకీయాల కంటే భిన్నమైనవి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఒక బలమైన ప్రాంతీయ పార్టీకి కాంగ్రెస్ బిజెపి లాంటి జాతీయ పార్టీలు బలమైన ప్రత్యామ్నాయంగా నిలబడగలుగుతాయా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణలో ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉంది. కానీ బలమైన నాయకత్వం గెలుపునకు కావలసిన రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడలు లేవనేది అంగీకరించాల్సిన విషయం సమష్టిగా కలిసి పనిచేయడం బలమైన మేనిఫెస్టో (ఐదు గ్యారంటీలు)దాన్ని ప్రజలలోకి తీసుకెళ్లటం అహిందా సోషల్ ఇంజినీరింగ్ లాంటి రాజకీయ వ్యూహం కాంగ్రెస్‌కి కర్ణాటకలలో విజయం సాధించి పెట్టింది. కర్ణాటక కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కనుగోలు సెందిల్ వ్యూహాలు,కర్ణాటకలో కాంగ్రెస్‌ని విజయతీరాలకు చేర్చాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్‌కి కూడా ఎన్నికల వ్యూహకర్తగా వ్యవహరిస్తున్న సునీల్ కనుగోలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌ని కూడా ప్రక్షాళన చేయగలిగితే రాష్ట్రకాంగ్రెస్‌కి కాయకల్ప చికిత్స చేయగలిగితే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ఓట్ల రూపంలోకి మార్చ గలిగితే కర్ణాటకలో లాగా బలమైన మేనిఫెస్టోని తయారు చేసి ప్రజలలోకి తీసుకువెళ్లగలిగితే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఎన్నికలలో సమష్టిగా పోరాడగలిగితే తెలంగాణ రాష్ట్రశాసనసభ ఎన్నికలలో కూడా సానుకూలమైన ఫలితాలు రాబట్టే అవకాశం లేకపోలేదు. తెలంగాణ తెచ్చిన పార్టీకి రెండుసార్లు అవకాశం ఇచ్చిన ప్రజలు తెలంగాణ ఇచ్చిన పార్టీకి అవకాశం ఇవ్వరా? ఒకవేళ ఇవ్వకపోతే ప్రజలు సానుకూలతను అవకాశంగా మార్చుకోలేకపోయిన ఆపార్టీ, ఆ పార్టీ నాయకుల తప్పిదమే అవుతుంది. కానీ ప్రజలది కాదు కర్ణాటక ఎన్నికల ఫలితాలేకాదు తెలంగాణరాష్ట్రఎన్నికల ఫలితాలు కూడా దేశ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయి. ●

# విద్యావాక్కు పరిరక్షణ అందరి బాధ్యత!

సంగన భట్ల రామకిష్టయ్య

విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు. సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యాయులను అధికంగా తయారు చేయలేకపోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్పఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80 కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశంలోనే ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు.న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు. వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా పదవీకాలం ముగియగానే చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు.యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు.జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. నీతివంతమైన



జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దగలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలి. విద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని, విద్యార్థులకు అందించవలసి ఉంటుందని కొఠారికమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. ఉపాధ్యాయుడు తన బోధాన పద్ధతుల్ని పునఃసమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి.ఒకప్పుడు గుమస్తాలను తయారు చేసే విధంగా విద్యాలక్ష్యం ఉండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారిపోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్‌కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణబద్ధులై వృత్తిని నిబ్ధతతో నిర్వర్తించాలి. కొవిడ్-19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొం టున్న సవాళ్లకు ఊతమిచ్చింది. ఇప్పుడు గతంలో కంటే విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. ఉపాధ్యాయలోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించడానికి, వెనుకబడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వ డానికి, పాఠశాలలో అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యా యులు కృషిపరంగా ఇది చాలా కీలక సమయం. విద్య భవిష్యతును బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం. ●

# ఆడిట్ వ్యవస్థపై నిఘా అవసరం!

బి. లలితానంద ప్రసాద్

అదానీ ఉదంతంతో మరోసారి మనదేశంలో కార్పొరేట్ వ్యవహారాలలో లొసుగులు తెరపైకి వచ్చాయి. బహిరంగమయ్యాయి. ఎన్నెన్నో ప్రశ్నలుసంధిస్తున్నాయి. సమాధానాలు కోరుతున్నాయి. వీటికి దీర్ఘకాల ప్రజావిస్తృత ప్రయోజనాల రీత్యా సరిదిద్దాల్సిన అవశ్యకతను నొక్కి వక్కాణిస్తున్నాయి.వీటికి బాధ్యుల బాధ్యతారాహిత్యాన్ని ప్రపంచానికి తెలిపాయి. ఆయా గ్రూపులో సంస్థలతోపాటు యావత్ దేశ ప్రతిష్టను మంటగలిపాయి. వీటి నుండి ఎన్నోపాఠాలు, గుణపాఠాలు వీటి వెనుకగల ప్రతి ఒక్కరూ తెలుసుకుని శాశ్వత ప్రాతిపదికన పునరుద్ధరణ జరగాలి. ఇందుకు ఈ అంశాల పట్ల నిష్పాక్షిక విశ్లేషణ జరగాలి, జరపాలి. సమస్త రుగ్మతలు నిర్మూలించాలి. రాగద్వేషాలకు అతీతంగా సర్వమానవ శ్రేయస్సు దృష్ట్యా సత్వర కార్యాచరణకు పూనుకోవాలి. సంస్థల ఆవిర్భావం నుండి కడవరకు అన్నిరకాల ఆర్థిక వ్యవహారాలు ప్రత్యక్షంగా పరోక్షంగా ఆడిట్ వ్యవస్థలతో నిరంతర అనుబంధం ఉంటుంది. అది అవిభాజ్యం.ఆయా సంస్థల మంచిచెడులు, తీరుతెన్నులలో వీరి ప్రభావం అపారం. అవగాహన వనరులు ఎవరూ కాదనలేనిది ఇది. శంఖంలో పోస్తే గాని తీర్థం కాదన్నట్లు ప్రతిదీ వీరి ముద్రపడితే కానీ దానికి ఒక గుర్తింపు,అంగీకారం, ఆమోదం లభించవు. ఇది స్థానిక, నుండి అనేక ప్రభుత్వసంస్థల ప్రతిపనికి అంతర్జాతీయ ఆర్థికం వరకు, కార్పొరేట్ రంగం గురించి ఏమాత్రం తెలిసిన వారికి అయినా ఇది సువిదితం. మనదేశంలో గతంలో కన్నా ఆర్థిక సంస్కరణల అనంతరం ప్రపంచీకరణ నేపథ్యంలో విశ్వవ్యాప్తంగా దేశీయంగానూ, ఆర్థిక,వ్యవస్థ పునాదులని, నాడులని కుంగదీసే దుష్పరిణామాలు ఎన్నో సంభవించాయి. ప్రయోజనాలతోపాటు వాటిలో పాత్రధారులు, సూత్రధారులు ఎందరెందరో కనిపించేవారు. కనిపించనివారు ఉన్నారు. రెండో తెగకు చెందిన వారు ఆడిటర్లు, వీరి ప్రత్యక్ష పరోక్ష సౌజన్యంతోనే మనదేశంలోనే గాక ప్రపంచమంతటినీ కొన్ని సంవత్సరాలు విజయవంతంగా మభ్య పెట్టగలిగారు సత్యం కంప్యూటర్స్ వారు. అలాగే జగమెరిగిన ఎన్రాన్ లెమాన్ బ్రదర్స్ లాంటి ఉదంతాలు అనేకం. పైగా ఇలాంటి వాటిల్లో అనేక ఆడిట్ చేసినవారు అంతర్జాతీయ ఖ్యాతి గాంచినవారు. ఈ పరంపరలో సహారా, శారద, కృషి బ్యాంక్, అగ్రిగోల్డ్, తాజాగా మార్గదర్శిలాంటివి ఎన్నెన్నో ఉన్నాయి. నిత్యం మీడియాలో వచ్చే బ్యాంకుల నిరర్థక ఆస్తుల వెనుక ఘనత వహించిన సంస్థల వారేగాక వీరి అండదండలు కాదనలేనవి. ఖాయిలాపడిన ప్రతిసంస్థ ఆదిలో వీరు ఉజ్వలంగా ఉంటుందని స్పష్టం చేసిందనేది సుస్పష్టం. అన్ని రంగాల్లో లాగానే ఈ రంగంలో వారిలోనూ ఉత్తములు ఉంటారు. వారి పరిధిలో వారు వారి విధులను సక్రమంగా నిర్వహిస్తుంటారు. కేవలం కొందరి కారణంగా వారు చేసే పాతకం అందరికి అంటుకుంటుంది. కానీ సంస్థాగత లోపాలు వారు సైతం అధిగమించలేరు. వాటిని సరిచేయగలిగి చేస్తే తప్ప సమూల మార్పులు ఆశించలేం. అందుకు బయటి వారితోపాటు ఆడిట్ సంస్థలు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి.ఏమి చేయాలి? ఏమి చేస్తున్నాం?అంతరాన్ని ఎలా పూరించాలి? ఏమిటి అనేది గతంలో నిర్వచించింది కాదు.దాన్ని పూర్తిగా తిరగరాయాలి.అలాగే ఎవరి కోసం చేస్తున్నాం? ఎవరికోసం చేయాలనేది కూడా. ఇంతవరకు ఎవరి కోసం అనేది అందరికీ తెలిసిందే. వారిని నియమించుకున్న సంస్థ కోసం.ఎలా అంటే నిర్దేశిత ప్రమాణాల్లో,ఎవరికోసం అంటే తాముఉన్న, తనకు చెందిన దేశంకోసం. అక్కడి ప్రజల అందరికి కోసం. కేవలం స్టేక్‌హోల్డర్ల కోసం మాత్ర



మే కాదు.ఎందువలన అంటే వారు ఉపయోగించు సమస్తసహజ, ప్రకృతి వనరులన్నీ ఆ భౌగోళిక ప్రాంతంలో ప్రతిఒక్కరికీ చెందినందున. ఈ ఆడిట్ వ్యవస్థలో భాగస్వాములు కేవలం ఆడిటర్లేగాక వారి సేవలు పొందు వారు, వీరి ధ్రువీకరణ అనంతరం ప్రక్రియలో వీటిని పరిగణనలోకి తీసుకునేవారు. తీసుకుని అనుమతులు ఇచ్చేందుకు అవసరమైన రాయితీలు, ఉత్తర్వులు జారీ చేసేందుకు ఉన్నటువంటి సమస్త నిబంధనలు అమలుపరిచే నియంత్రణదారులు, నియంత్రణలు, ఆయా సంబంధిత చట్టాల రూపకల్పనలో పాత్రధారులు భాగస్వాములు. సమకాలీన దుష్పరిణామాల నేపథ్యంలో వాటిలో మార్పులువస్తే తప్ప వీటిలో సమూల మార్పులు రావు. అన్ని రంగాల్లో లాగానే వీరుకూడా సమస్త మంచికి తాము కారణమనే వ్యతిరేకతలకు లేక ఆయా లొసుగులకు ఇతరులు కారణమని ఆరోపిస్తుంటారు. వాస్తవానికి ఏ ఒక్కరు తక్కువ కాదు. సామాన్యునని పలు విధాల పీక్కు తినడంలో విడివిడిగా మూకుమ్మడిగా అందరూ అత్యంత సమర్థులే. పరస్పర ప్రయోజనాలను కాపాడుకునే ప్రయత్నంలో మానవళి బహుముఖ,శాశ్వత ప్రయోజనాల్ని పణంగా పెట్టడానికి ఏమాత్రం వెనుకాడరు. అన్ని వ్యవస్థల్లోలాగే లక్ష్యాలు, ఉద్దేశ్యాలలో అమోఘమైన అపరిమిత ఆశయాలు ఆదర్శాలుంటాయి. తేడా అంతా ఆచరణలోనే.ఎన్ని నిబంధనలతో, ఎంతటి నియంత్రణలో అయినా సునాయసంగా అతిక్రమించగల వీరి నైపుణ్యానికి దాఖలాలు అనేకం. అవన్నీ ముంజేతి కంకణం. అసలు ఆదిలోనే సంస్థలు ఆడిటర్ను ఎవరికి వారే అర్హత, అనుభవం గలవారిని నియమించుకుంటారు. వారికి పరస్పర అంగీకారం మేరకు ఫీజులుచెల్లిస్తారు. వాటిని కాలానుగుణంగా పెంచుతారు. అంటే వారు ఎవరిచే నియమించబడ్డారో, అందుకు మూల్యం పొందుతున్నారో వారిపైనే తనిఖీ అన్నమాట. ఈ ప్రకారం పరోక్షంగానైనా వారికా సంస్థ యజమాని వీరికి కూడా యజమాని అనేది స్పష్టం. ఇక సహజంగానే అది ఎంత లక్షణంగా ఉంటుందో తెలుస్తుంది.ఊహించవచ్చు. అంచనా వేయవచ్చు. యజమానిపైన ఎవరైనా తప్పులు బట్టి ఆరోపణలు చేసి అక్కడేమనగలరా? ఇది మేధో ప్రమేయం లేని కేవలం ఇంగితజ్ఞానానికి సంబంధించినది. పైపెచ్చు నియంత్రణానిర్దేశితల్లో తరచూ వాడే వారి భాష మనచట్టాల్లో వాటికి ఏమాత్రం తీసిపోదు.ఎక్కడికక్కడవారు అంటే ఆడిటర్స్ ఏమాత్రం దొరక్కుండా అన్ని జాగ్రత్తలు ఉంటాయి. అందులో మచ్చుకి మాకు అందిన సమాచారం ప్రకారం సమర్పించిన రికార్డులప్రకారం, మాకు వివరించిన ప్రకారం వగైరా లాంటి ప్రకారం లాంటి ప్రాకారాలు ఎన్నో ఉంటాయి. అక్షరాల మాటల, వాఖ్యాల మాటున ఎవరూ ఎవరికీ ఏమాత్రం దొరకని నైపుణ్యం అంతరాంతరాల్లో అంతా ఇమిడి ఉంటుంది. అచ్చంగా చట్టాన్ని చట్టబద్ధంగా అతిక్రమించడమంటే ఇదే. ఇవి చాలవన్నట్లు వీరి ప్రమాణాల ప్రకారం స్టాండింగ్ అకౌంటింగ్ ప్రమాణాలు పాటిస్తున్నారని ధృవీకరిస్తూఉంటారు. దాని ప్రమాణాల ప్రమాణాన్ని తగు రీతలో సవరించి ధ్రువీకరించాల్సిన తక్షణ అవసరం ఎంతైనాఉంది. వర్కింగ్ క్యాపిటల్ బాగోతాలు తక్కువేం కాదు.యాసిడ్ లాంటి ద్రవపదార్థాలు పైప్‌లైన్ ద్వారా వచ్చేస్టోరేజ్ ట్యాంకులో నిలువ ఉంచుతారు. వాటి వాస్తవ నిల్వలు తారుమారు చేసి రుణాలు పొందుతుంటారు. మూలాల్లో సంపూర్ణ, సమగ్ర ప్రక్షాళన జరిగితే తప్పవీటిలో మార్పులు రావడం అసంభవం. 2008-09లో అమెరికాలో సబ్‌ప్రైమ్ సంక్షోభంలో ఈ ఆర్థికనిపుణులు నిర్వాహకాలతో ఆదేశం పరిస్థితి తలకిందులైంది. హౌసింగ్ రంగంతోపాటు సమస్తం కుదేలైంది. వాస్తవంలో లేని ఊహాజనిత లాభాలు అక్కడకాగితాలపై విపరీతంగా చూపించారు. వివిధ రూపాల విపరీతంగా వారుప్రతిఫలం పొందారు. ఒక్కసారిగా ఆర్థికవ్యవస్థ గాలిబుడగ పగిలింది.అంతబలమైన ఆర్థిక వ్యవస్థ కూడా అక్కడ బజారున పడింది. అలాంటి దారుణ పరిస్థితులు ఇక్కడ దాపురించకుండా ఉండాలి అంటే తగురీతిలో జాగ్రత్తపడక తప్పదు. మన గత,ప్రస్తుత చేదు అనుభవాలతోపాటు బొప్పి కట్టిన ఇతరుల అనుభవాల నుండి కూడా గుణపాఠాలు నేర్చుకుని సరిదిద్దుకోవడంలోనే విజ్ఞత ఉంది. ఏమైనా ఇప్పటికైనా సర్వ సమగ్రంగా ఆడిట్ వ్యవస్థపై ఆడిట్ జరగాల్సిందే. ఒడిదుడుకులు అన్నింటినీ సత్వరం సరిదిద్దాల్సిన అవసరం ప్రస్తుత భవిష్యత్ ప్రజల ప్రయోజనాల దృష్ట్యా తప్పనిసరి. వీటికై ప్రజలంతా వేచి ఉన్నారని ఏలినవారు గుర్తెరిగి తగు ఆచరణకు ఉపక్రమించాలి. ●

# కర్ణాటక బిజెపిలో సమూల ప్రక్షాళన!

**బెంగళూరు, మే 15:** కర్ణాటకలో మరోసారి అధికారంలోకి రావాలని ఆశించిన బిజెపికి ఎదురుదెబ్బ తగిలింది. ప్రధాని నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్‌షా రంగంలోని దిగినా, ముమ్మరంగా ప్రచారం చేసినా శాసన సభ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. ఓటమి నేపథనయంలో బిజెపి రాష్ట్ర నాయకత్వంలో సమూల మార్పులు జరగబోతున్నట్లు తెలుస్తోంది. ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ బిజెపి కర్ణాటక శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తానని నళజన్ కుమార్‌కటీల్ సిద్ధమయినట్లు తెలిసింది. ఆయన స్థానంలో కేంద్ర మంత్రి శోభ కరాంద్లజేను బిజెపి రాష్ట్ర అధినేతగా నియమించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు శాసన సభలో ప్రతిపక్ష నేత పదవికి నలుగురు పోటీలో ఉన్నాయి. 66 స్థానాల్లో గెలిచిన బిజెపి పార్టీలో కుల సమీకరణాలు కూడా చేసుకొని ప్రతిపక్ష నేతను అధిష్టానం ఖరారు చేయనుంది. మరోవైపు రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రశాఖలో అన్ని స్థాయుల్లోనూ మారునవలు చేయాలని బిజెపి ఆలోచిస్తోందని తెలుస్తోంది. కర్ణాటక బిజెపిలో మోర్చా స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు మార్పులు తప్పవని ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు తెలిపారు. కుల సమీకరణాలను సమతుల్యం చేసేందుకు బిజెపి కూడా ప్రతిపక్ష నాయకుడిగా సరైన అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది. 66 స్థానాలతో బిజెపి ప్రాథమిక ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో ప్రతిపక్ష నేత పదవికి నలుగురు ప్రధాన పోటీదారుల పరిశీలనకు దారితీసింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు



కటీల్ మాత్రమే కాదు, మోర్చా స్థాయి నుంచి అగ్రస్థాయి వరకు మొత్తం బిజెపిని మార్చేస్తారు. ఎన్నికల్లో ఎక్కవ తప్పు జరిగిందో, బిజెపిపై ఓటర్లకు ఎందుకు నమ్మకం సన్నగిల్లిందో కేంద్ర నాయకత్వం విశ్లేషించిన తర్వా త మారునవలు జరుగుతాయి.

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 28సీట్లలో 25 సీట్లను బిజెపి గెలుచుకునేలా చేయగల బలమైన ఆర్గనైజర్, లీడర్ పార్టీకి కావాలి అని బిజెపి సీనియర్ నేత ఒకరు చెప్పారు.

# ఒంటరితనం భరించలేనంటూ జైన్ లేఖ
# వివాదంగా తీహార్ జైలు సిబ్బంది నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 15:** ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత సత్యేందర్ జైన్ జైలు జీవితం తరచూ వివాదం అవుతూనే ఉంది. తాజాగా ఆయన ఉంటున్న జైలు గదిలోకి ఇద్దరు ఖైదీలను తరలించడంపై తిహాడ్ జైలు సూపరింటెండెంట్‌కు నోటీసులు అందాయి. జైన్ రాసిన లేఖే ఈ వివాదానికి కారణమైంది. నగదు అక్రమ చలామణి కేసులో ఢిల్లీ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ చాలాకాలంగా తిహాడ్ జైల్లో అత్యంత భద్రత కలిగిన గదిలో ఉంటున్నారు. ఈ క్రమంలో



ఆయన మే 11న జైలు అధికారులకు లేఖ రాశారు. ఒంటరితనం వల్ల నేను చాలా ఆందోళనకు గురవుతున్నాను. ఒంటరిగా ఉండకుండా తరచూ ఎక్కువ మందితో కలవాలని వైద్యులు సూచించారు. నేనుంటున్న గదిలో కనీసం ఇద్దరు వ్యక్తుల్ని నాకు తోడుగా ఉంచాలని కోరుతున్నా అని జైన్ అభ్యర్థించారు. ఆ లేఖలో ఆయన ఇద్దరు వ్యక్తుల పేర్లను ప్రస్తావించారు. దాంతో సూపరింటెండెంట్, ఆ ఇద్దరు ఖైదీలను ఆయన గదికి తరలించారు. జైలు పాలనాధికారులతో చర్చించకుండా ఆ అధికారి తీసుకున్న నిర్ణయం వివాదానికి దారితీసింది. దీనిపై ఆయనకు వెంటనే నోటీసులు అందడమే కాకుండా చర్యలు ప్రారంభమయ్యాయని అధికారులు తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆ ఇద్దరు ఖైదీలను మునుపటి స్థానాలకు మార్చారు. గతంలో కూడా జైన్ జైలు జీవితానికి సంబంధించిన కొన్ని దృశ్యాలు వెలుగులోకి రాగా, అవి చర్చనీయాంశంగా మారాయి. తిహాడ్ జైల్లో ఆయనకు ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారంటూ బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేశారు. అయితే వాటిని ఆప్ తోసిపుచ్చింది. కోర్టు అనుమతి ప్రకారం వైద్య చికిత్సలో భాగంగా ఈ సదుపాయాలు, ఆక్యుప్రెజర్ అందిస్తున్నట్లు వెల్లడించింది.

## ట్రాఫిక్‌లో చిక్కుకున్న అమితాబ్ బచ్చన్
## సామాన్యుడి బైక్‌పై షూటింగ్‌కు!

**ముంబయి, మే 15:** దారిలో సెలబ్రిటీలు కనిపిస్తేనే అభిమానుల ఆనందానికి హద్దులుండవు. అలాంటిది అనుకోకుండా ఓ పెద్ద సెలబ్రిటీ మన బైక్‌పై ప్రయాణిస్తే ఆ సంతోషం ఎలా



ఉంటుందో ఊహించుకోండి. అది కూడా అమితాబ్ బచ్చన్ లాంటి అగ్ర హీరో అయితే ఆ అనుభూతి చెప్పడానికి మాటలు చాలవు. ముంబయిలో బిగ్ బి చేసిన ఈ పనికి ప్రస్తుతం ఓ వ్యక్తి తెగ సంబరపడిపోతున్నాడు. నిరాడంబరంగా ఉండే సినీ తారల్లో అమితాబ్ ముందు వరుసలో ఉంటారు. ఇప్పటికే ఎన్నో సందర్భాల్లో ఆయన చాలా సింపుల్‌గా ఉంటూ అందరి దృష్టినీ ఆకర్షిస్తారు. తాజాగా మరోసారి ఓ సామాన్యుడి బైక్‌పై షూటింగ్ స్థలానికి వెళుతూ ముంబయి వీధుల్లో కనిపించారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నాయి. తనకు లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తికి థాంక్స్ చెబుతూ బిగ్‌బి ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. 'నువ్వు ఎవరో నాకు తెలీదు. కానీ సమయానికి నన్ను షూటింగ్ జరిగే ప్రదేశానికి తీసుకెళ్లావు.

ట్రాఫిక్‌లో చిక్కుకుపోకుండా సాయం చేశావు' అంటూ అతడికి ధన్యవాదాలు చెప్పారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తున్నారు. అతడెవరో చాలా లక్కీ అని ఓ యూజర్ కామెంట్ చేయగా, మీరు నిజంగానే మెగాస్టార్ అని మరొకరు అన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ఇటీవలే 'గుడ్‌బాయ్' చిత్రంతో అమితాబ్ అలరించారు. ప్రస్తుతం ఆయన ప్రభాస్ హీరోగా తెరకెక్కుతోన్న ప్రాజెక్ట్ కె లో నటిస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌కు జోడీగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటిస్తోంది.

## బిడ్డ మృతదేహంతో బస్సులో ప్రయాణం

**కోల్‌కతా, మే 15:** కన్నబిడ్డను కోల్పోయిన బాధ ఓవైపు, చిన్నారి మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు అంబులెన్స్‌కు డబ్బులివ్వలేని దీనస్థితి మరోవైపు. నిస్సహాయ స్థితిలో ఆ తండ్రికి మరో మార్గం కనిపించక, పుట్టెడు దుఃఖాన్ని దిగమింగుకుని 5 నెలల తన కుమారుడి మృతదేహాన్ని తీసుకుని బస్సులో పయనమయ్యాడు. ఆ మృతదేహం ఎవరికీ కనిపించకుండా బ్యాగులో దాచుకుని 200 కిలోమీటర్లు ప్రయాణించాడు. ఈ అమానవీయ ఘటన పశ్చిమ బెంగాల్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, ఉత్తర్ దినాజపూర్ జిల్లాలోని కలియాగంజ్ ప్రాంతానికి చెందిన ఆసిమ్ దేవశర్మ ఓ వలస కూలి. అతడికి ఐదు నెలల వయసున్న కవలపిల్లలు ఉన్నారు. ఇటీవల వీరిద్దరూ అనారోగ్యానికి గురవడంతో కలియాగంజ్ జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఆ చిన్నారులను సిలిగురిలోని ఉత్తర బెంగాల్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కవలల్లో ఒకరి ఆరోగ్యం కాస్త మెరుగుపడింది. దీంతో దేవశర్మ భార్య ఆ బిడ్డను తీసుకుని ఇంటికెళ్లింది. అయితే మరో కుమారుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బిడ్డ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు



అంబులెన్స్ ఏర్పాటు చేయాలని దేవశర్మ ఆసుపత్రి సిబ్బందిని కోరారు. అయితే ఇందుకు రూ.8వేలు చెల్లించాలని అంబులెన్స్ డ్రైవర్లు డిమాండ్ చేశారు. అయితే అప్పటికే చికిత్స నిమిత్తం రూ.16వేలు ఖర్చవ్వగా, అంబులెన్స్‌కు ఇచ్చేందుకు అతడి దగ్గర డబ్బు లేదు. దీంతో చేసేదేం లేక చిన్నారి మృతదేహాన్ని బ్యాగులో దాచి 200కి.మీలు బస్సులో ప్రయాణించాడు. కలియాగంజ్ చేరు కున్నాక, అక్కడి నుంచి అంబులెన్స్ మాట్లాడుకుని ఇంటికి తీసుకెళ్లాడు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

# యూకే పర్యటనకు జెలెన్‌స్కీ!

**మాస్కో, మే 15:** ఎలాంటి ముందస్తు ప్రకటనలు, హడావుడి లేకుండా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హఠాత్తుగా యుకే పర్యటనకు వెళ్లారు. ఆయన ఈ పర్యటనలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ కానున్నారు. ఈ విషయాన్ని జెలెన్‌స్కీ ఓ ట్వీట్‌లో తెలిపారు. కీలకమైన చర్చల కోసం మిత్రుడు రిషిసునాక్‌తో సమావేశం కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మరింత సూనిక సాయం కోరే అవకాశాలున్నాయి. మరోవైపు యుకే కూడా ఉక్రెయిన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులను సరఫరా చేసేందుకు సానుకూలంగా ఉంది. గత



గురువారం ఈ మేరకు లండన్ నుంచి ప్రకటన వెలువడింది. రష్యా దురాక్రమణ నుంచి కాపాడుకోవడానికి ఉక్రెయిన్‌కు వీటిని అందించనున్నట్లు వెల్లడించింది. దీనిపై జెలెన్‌స్కీ ట్విట్టర్‌లో స్పందిస్తూ, మా పదాతి, వాయుసేన సామర్థ్యాలను పెంచుకొనే విషయానికి వస్తే యుకే పాత్ర చాలా కీలకం. ఈ సహకారం నేడు కూడా కొనసాగనుంది అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సుకాన్-జెలెన్‌స్కీ మధ్య చర్చలు సుదీర్ఘంగా సాగే అవకాశం లేదని బ్రిటన్ అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఐరోపాలోని ప్యారిస్, రోమ్, బెర్లిన్‌ను సందర్శించిన జెలెన్‌స్కీ బ్రిటన్‌కు చేరుకొన్నారు. మరోవైపు ఈ పర్యటనపై సునాక్ కూడా స్పందించారు. 'మేము ఉక్రెయిన్‌ను వదిలేయం. యుద్ధంలో ఇది చాలా కీలకమైన సమయం. పుతిన్ యుద్ధ క్షేత్రం ఇప్పుడు ఉక్రెయిన్ భూభాగం లోపల ఉంది. దీని ప్రభావం ప్రపంచమంతా విస్తరించి ఉంది. ఉక్రెయిన్ విజయం సాధించి పుతిన్ దౌర్జన్యానికి ప్రతిఫలం దక్కఉండా చేయడమే మా లక్ష్యం అని వెల్లడించారు.

## ప్రపంచదేశాల్లో 68.83 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 68.74 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మరింతగాపెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.83 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.74 లక్షలమందిచనిపోయారు.మరో 39,964 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.07 కోట్లకపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.56 లక్షలమంది చనిపోయారు. మరో 6296 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.51 కోట్లకుపైగా ఉంటే మరో 20.12 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.30 లక్షలమంది చనిపోయారు. మరో 6318 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 12.22 కోట్లకుపైగా ఉంటే మరో 25.37 లక్షలమంది మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.71 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,591 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లమందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.55 లక్షలమందిచనిపోయారు. మరో 10,122మంది పరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,15,761 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా భాదితు లుంటే వారిలో 2,58,750 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా 4,78,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు విడుదలచేసిన హెల్త్‌బులిటెన్ల కారణంగా తెలుస్తోంది.

# పెళ్లిళ్లు, సంతానోత్పత్తిని ప్రోత్సహించేందుకు
# చైనాలో సరికొత్త ప్రాజెక్టు

**చైనా, మే 15:** చైనా వీలైనంత వేగంగా జనాభా పెంచేందుకు చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా దేశంలోని 20 నగరాల్లో కొత్తతం పెళ్లిళ్ల,



సంతానోత్పత్తి సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలను మొదలుపెట్టనుంది. దేశంలో సంతానోత్పత్తి రేటును పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు. చైనా ఫ్యామిటీ ప్లానింగ్ అసోసియేషన్ సంస్థ వీటిని సిద్ధం చేసింది. ముఖ్యంగా మహిళలు పెళ్లిళ్లు చేసుకొని పిల్లలను కనేట్లు ప్రోత్సహించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని కూడా ఒక కథనం వెల్లడించింది. ఈ సరికొత్త ప్రాజెక్టు కింద సరైన సమయంలో యువతీయువకులకు పెళ్లిళ్లు అయ్యేట్లు చూడడం, పిల్లల బాధ్యతలను భార్యభర్తలు పంచుకొనేలా చేయడం, పెళ్లికూతుళ్లకు చెల్లించే అధిక కట్నాలు అడ్డుకోవడం, ఇతర ఆచారాలను పరిరక్షించడం వంటివి చేపట్టనున్నారు.

యువతరానికి పెళ్లి, పిల్లలపై అవగాహన కల్పించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు డెమోగ్రాఫర్ హెయాపు గ్లోబల్ టైమ్స్‌కు వెల్లడించారు. మరోవైపు చైనాలోని పలు రాష్ట్రాల్లో జననాల రేటును పెంచేందుకు ఆయా ప్రభుత్వాలు పన్నురాయితీలు, గృహాలపై సబ్సిడీలు, మూడో బిడ్డను కంటే రాయితీ విద్య వంటి సౌకర్యాలను కల్పించారు. 1980-2015 వరకు చైనాలో వన్‌చైల్డ్ పాలసీని బలవంతంగా అమలు చేశారు. ఫలితంగా జననాల రేటు పడిపోతూ వచ్చింది. ఇటీవల కాలంలో ఇది ప్రమాదకర స్థాయికి చేరుకొంది. గత 60యేళ్లలో తొలిసిరా జననాల రేటు పడిపోయింది. దీంతో అప్రమత్తమైన చైనా ప్రభుత్వం దీనిని అడ్డుకోవడానికి చర్యలు చేపట్టింది.

## దంచికొడుతున్న ఎండలు
# వడదెబ్బతో ముగ్గురి మృతి

**ముంబై, మే 15:** తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో దేశంలోని అన్ని ప్రాంతాలు ఉడికిపోయాయి. వారం రోజుల వ్యవధిలోనే ఎండ తీవ్రత అమాంతం పెరిగింది. మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో



ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. విదర్భ, మరాఠ్వాడాలో 20 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వడగాల్పులు వీస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో ఇటీవల కాలంలో వడదెబ్బతో ముగ్గురు మృతి చెందారు. వీరిలో జల్‌గావ్ జిల్లాలోని రావేర్‌లోని నమ్రతా చౌదరి, అమల్‌నేర్‌లోని రూపాలి రాజ్‌పుత్ ఉండగా, నాందేడ్ జిల్లాలోని విశాల్ మాదస్‌వార్ ఉన్నారు. ఈ ముగ్గురు వడదెబ్బతోనే మృతి చెందినట్లు సంబంధిత డాక్టర్లు తెలిపారు. ఈ వార్త భయాందోళనతో పాటు విషాదాన్ని నింపింది. మరోవైపు ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

## కల్తీ మద్యం తాగి 13 మంది మృతి
## 30 మందికి అస్వస్థత, నలుగురు పోలీసులపై వేటు

**చెన్నై, మే 15:** తమిళనాడులోని విల్లుపురం జిల్లా మరక్కానంలో కల్తీ మద్యం సేవించి 13 మంది మరణించారు. పలువురు ఆసుపత్రి పాలయ్యారు. చెంగల్‌పట్టు జిల్లా మధురాంతకం వద్ద కల్తీ మద్యం సేవించి నలుగురు మృతి చెందారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు,నలుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసినట్లు నార్త్‌జోన్ ఐజీ కన్నన్ తెలిపారు. కల్తీ మద్యం, గుట్కా తయారు చేసి సరఫరా చేసిన 9 మందిని పోలీసులు 57 కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. పుదుచ్చేరి నుంచి అక్రమంగా కల్తీసారా తీసుకొచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలపై అమరన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అతనితో పాటు మరో తొమ్మిది మందిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరికొంతమంది పరారీలో ఉన్నారని వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నట్లు వెల్లడించారు. మృతి చెందిన వారు ఇండస్ట్రియల్ మిథనాల్ మిక్స్ కల్తీ మద్యం సేవించి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మృతుల కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

## నాకు జీతం పెంచడం లేదు
## కోర్టుకెక్కిన ఐబిఎం ఉద్యోగి.. కంగుతిన్న సంస్థ!

**న్యూఢిల్లీ, మే 15:** ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ ఐబిఎంకు భారీ షాకిచ్చాడో ఓ ఉద్యోగి. పనిచేయకుండా 15 ఏళ్ల నుంచి నెల నెలా ఠంచన్‌గాజీతం తీసుకుంటున్నాడు. పైగా సంస్థ తనకు జీతం పెంచడం లేదని, కంపెనీ తన వైకల్యం పట్ల వివక్ష చూపుతుందని కోర్టు మెట్లెక్కాడు. ఇయాన్ క్లిఫోర్డ్ సీనియర్ ఐటి ఉద్యోగి. అనారోగ్యం కారణంగా 2008 సెప్టెంబరు నుంచి సిక్ లీవ్‌లో ఉన్నాడు. సహృదయంతో నిబంధనలకు అనుగుణంగా ఐబిఎం ప్రతినెల జీతాన్ని ఇయాన్ ఖాతోలో జమచేసేది. ఈ క్రమంలో 2013లో ఐబిఎంపై ఫిర్యాదు చేశాడు. అయిదేళ్ల నుంచి తన జీతాన్ని ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించాడు. అధికారుల వద్ద మొరపెట్టుకున్నాడు. దీంతో కంగుతిన్న ఐబిఎం యాజమాన్యం అతనితో ఓ ఒప్పందానికి వచ్చింది. సంస్థపై ఫిర్యాదు చేయకూడదు. అందుకు ప్రతిఫలంగా 8,685 పౌండ్లు అదనంగా చెల్లించింది. పైగా ఉద్యోగిగానే పరిగణిస్తూ వేతన ప్యాకేజిలో 75 శాతం మేర ఏటా 54,000 పౌండ్లు 65 ఏళ్లకు వచ్చే వరకు ఐబిఎం వేతనం అందిస్తూ వచ్చింది. ఈ తరుణంలో ఇయాన్ మరోసారి ఐబిఎం ఉన్నతాధికారుల్ని ఆశ్రయించాడు. పెరిగిన ఖర్చులతో పోల్చితే హెల్త్‌ప్లాన్ కింద తనకు అందే వేతనం చాలా తక్కువ. కాబట్టి తన వేతనం పెంచాలని కోరాడు. అందుకు సంస్థ నుంచి ఎలాంటి ప్రతిస్పందన రాలేదు. దీంతో చేసేది లేక 2022 ఫిబ్రవరిలో ఎంప్లాయిమెంట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాడు. తన వైకల్యం పట్ల ఆ కంపెనీ వివక్ష చూపుతుననదని ఆరోపించాడు. ఇయాన్ క్లిఫోర్డ్ ఆరోపణలను కోర్టు ఖండించింది. సంస్థ వైద్యం చేయిస్తుంది. ప్రయోజనం చేకూర్చే ప్యాకేజీని



అందిస్తుందని న్యాయమూర్తి తెలిపారు. కాకపోతే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఇయాన్‌కు సంస్థ ఇచ్చే వేతనం సరిపోకవచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా సంస్థపై అతను చేసిన వివక్ష ఆరోపణల్ని శాలరీ పెంచాలన్న అభ్యర్థనను సున్నితంగా తిరస్కరిస్తూ తీర్పిచ్చారు.

## సిబిఐకి కొత్త డైరెక్టర్ రాకతో..
## ట్రెండింగ్‌లో సన్‌రైజర్స్ స్టార్ క్రికెటర్

**బెంగళూరు, మే 15:** సిబిఐ నూతన డైరెక్టర్‌గా కర్ణాటక డిజిపి ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. ప్రధానమంత్రి మోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌధురితో కూడిన ఉన్నతస్థాయి కమిటీ ఆయన్ను ఎంపికచేసింది. మూడేళ్ల పాటు కర్ణాటక డిజిపిగా పనిచేసిన ప్రవీణ్, రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిజెపికి అనుకూలంగా వ్యవహరించారంటూ ఆ రాష్ట్ర



కాంగ్రెస్ చీఫ్ డి.కె.శివకుమార్ విమర్శలు చేయడంతో ప్రవీన్ వార్తల్లో నిలిచారు. ఇదిలా ఉండగా, ఆయన సిబిఐ డైరెక్టర్‌గా ఎంపికైన తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడు మయాంక్ అగర్వాల్ పేరు ట్రెండింగ్‌గా మారింది. మయాంక్‌ను అభినందిస్తూ సోషల్ మీడియాలో సందేశాలు వస్తున్నాయి. దాంతో అసలు ప్రవీణ్‌కు, మయాంక్ అగర్వాల్‌కు సంబంధం ఏంటీ? అన్నచర్చ మొదలైంది. సిబిఐ నూతన డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మయాంక్‌కు పిల్లనిచ్చిన మావయ్య. ప్రవీణ్ పెద్దకూతురు ఆషితన సూద్‌ను పెళ్లి చేసుకున్నాడు. బెంగళూరులో పుట్టిన మయాంక్‌తన స్నేహితురాలైన ఆషితకు 2017లో ప్రపోజ్ చేశాడు. పెద్దలు కూడా ఒప్పుకోవడంతో 2018లో వీరి పెళ్లి వైభవంగా జరిగింది. గతేడాది ఈ జంటకు ఓ బాబు జన్మించాడు. గత సీజన్ వరకు పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన మయాంక్‌ను ఈ ఐపిఎల్ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్ కొనుగోలుచేసింది. కానీ ఈ సీజన్‌లో మయాంక్ పెద్దగా ఆకట్టుకోవడం లేదు.

# బిజెపి మహిళా ఎంపిల సాయం కోరతాం: రెజ్లర్లు

**న్యూఢిల్లీ, మే 15:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల నిరసన మరోసారి తెరపైకి వచ్చింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. తాజాగా రెజ్లర్లు కీలక ప్రకటన చేశారు. సాక్షి మాలిక్, బజరంగ్ పునియా, వినేష్ ఫోగట్ మీడియాతో కీలక వ్యాఖ్యలు చేశారు. 22 రోజులైంది, ఇప్పటి వరకు బిజెపి నుంచి ఎవరూ తమ వద్దకు రాలేదని వివరించారు. ఒలింపిక్ విజేత సాక్షి మాలిక్ మాట్లాడుతూ, బిజెపి మహిళా ఎంపీల సాయం కోరుతూ లేఖ రాస్తామన్నారు. ఆ లేఖను వారి ఇళ్లకు అందచేస్తామని చెప్పారు. తాము చేస్తున్న ఆరోపణలు నిజమేనని, అందుకే అందరూ



మద్దతుగా రావాలని కోరారు. మంగళవారం ప్రజలంతా తమ తమ జిల్లా కేంద్రాలకు వెళ్లి మెమోరాండం ఇవ్వాలని వినేష్ ఫోగట్ విజ్ఞప్తి చేశారు. మే 16న సత్యాగ్రహం చేయాలని కోరారు. భారత రెజ్లింగ్ సమాఖ్యను ఒలింపిక్ సంఘం రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని రెజ్లర్ బజరంగ్ పునియా వ్యాఖ్యానించారు. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు గురువారం బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సెక్రటరీ వినోద్ తోమర్ వాంగ్మూలాన్ని కూడా పోలీసులు నమోదు చేశారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఢిల్లీ పోలీసులు గత నెలలో రెండు కేసులు నమోదు చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 797, మృతులు నలుగురు
# దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,81,475

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 797 కేసులు నమోదయ్యాయి. మృతి నలుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,81,475కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,35,204మంది కోలుకోగా 14,493మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,778చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,403కి చేరగా,80,18,997మంది వరకు కోలుకున్నారు.1,48,542మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,03,465కి చేరింది.అందులో 68,27,609మంది కోలుకున్నారు. 71,897మంది మరణించారు.

కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,779కి చేరింది.అందులో 40,47,042మంది కోలుకున్నారు.40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,303కి చేరింది.అందులో 35,71,766మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

## ట్రాక్టర్, వ్యాను ఢీ, చెలరేగిన మంటలు, 26 మంది సజీవదహనం

**మెక్సికో, మే 15:**మెక్సికోలో ఘోర ప్రమాదం జరిగింది. ట్రాక్టర్, వ్యాను ఢీకొన్న ఘటనలో 26 మంది దుర్మరణం చెందారు. రెండు వాహనాలు ఢీకొని మంటలు చెలరేగడంతో వీరంతా సజీవ దహనమయ్యారు. టమౌలిపాస్‌టలో ఆదివారం ఈ విషాద ఘటన జరిగింది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నారు. మృతదేహాలు, కాలిపోవడంతో వారిని అధికారులు గుర్తించలేకపోతున్నారు. అయితే వారి నేషనల్ ఐడీలు లభించడంతో వీరంతా మెక్సికన్లే అని ధ్రువీకరించారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ మరణించాడాల లేదా పరారయ్యాడా అనే విషయంపై స్పష్టత లేదని అధికారులు తెలిపారు. ట్రాక్టర్ కూడా ఘటన స్థలంలో లేదని వెల్లడించారు.



సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణ యాదవ్, సిద్దిరమేష్,కరాటే కళ్యాణి తదితరులు

## శ్రీకృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నాం: భారత యాదవ సమితి

**హైదరాబాద్, మే 15,ప్రభాతవార్త:** దేవుడి రూపంలో మానవ విగ్రహాలు పెడితే ధ్వంసంచేస్తామని భారత యాదవ సమితి హెచ్చరించింది. ఖమ్మం జిల్లా కేంద్రం లోని లకారం చెరువు మధ్యలో శ్రీకృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టిం చడాన్ని ఖండిస్తూ సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్‌లు, రాష్ట్ర వర్కిం గ్ ప్రెసిడెంట్ సిద్ది రమేష్ మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడి రూపంలో ఒక సినీనటుడు రాజకీయ నాయకుడైన ఎన్టీఆర్ విగ్రహాన్ని పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ అంటే తమకు కూడా అభిమానమేనని కానీ శ్రీకృష్ణుడు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఆరాధించే దేవుడు అన్నారు. కాబట్టి ఎన్టీఆర్ రూపంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని పెట్టి తమ మనోభావాలు దెబ్బ తీయొ ద్దన్నారు. అలాగే దేవుడి రూపంలో మానవ విగ్రహాలు పెట్టకుండా నిషేధించాలని దీనికి ప్రత్యేక చట్టం తేవాలన్నారు. అలాగే నిర్వాహకులు మే 28న విగ్రహావిష్క రణ నిలుపుదల చేయకుంటే విగ్రహాన్ని ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యాదవ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కన్వీనర్ మేకల కృష్ణ యాదవ్,శెట్టి హరికృష్ణ, ఆదిభట్ల కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షురాలు కరాటే కళ్యాణియాదవ్,భారతయాదవసమితి రాష్ట్రనాయకులు బొర్రాజు శ్రీనివాస్ యాదవ్,తోకల శ్రీనివాస్‌యాదవ్, కన్నెబోయిన రాముయాదవ్ పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల లక్ష్యం రూ.85 వేల కోట్లు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయాన్ని సమ కూర్చే వాణిజ్య పన్నుల శాఖపై తెలంగాణ సర్కార్ దృష్టిసారించింది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 85,412 కోట్ల రూపాయల మేరరాబడి లక్ష్యంగా తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రాబడి 72,525 కోట్ల రూపాయలు కంటే ఇది 12,887 కోట్ల రూపాయలు అధికం కావడం విశేషం. ఈ మేరకు ఆదాయ లక్ష్యాలను అధిగమించేందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థలు తాము నిర్వహిస్తున్న ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగా పన్నులు చెల్లిస్తున్నాయా లేదా అనే కోణంలో నిశితంగా పరిశీలిం చాలని అధికారులకు స్పష్టం చేసింది. పన్ను ఎగవేతదార్లను గుర్తించి వారి నుండి బకాయిలను వసూలు చేయాలని తెల్చిచెప్పింది.

## విత్తన సమాచారం కోసం పోర్టల్, యాప్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** విత్తనోత్పత్తి, నాణ్యమైన విత్తనాల సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్రం కేంద్రీకృత ఆన్‌లైన్ వ్యవస్థ అయిన సాథీ (విత్తన ట్రేస బిలిటీ, అథెంటికేషన్, హోలిస్టిక్ ఇన్వెంటరీ) పోర్టల్, మొబైల్ యాప్‌ను అదు బాటులో తీసుకొచ్చింది. ఈ పోర్టల్, మొబైల్ యాప్‌ను కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ రైతులకు ఉపయోగపడే విధంగా రూపొందించింది. ఉత్తమ్ బీజ్-సమృద్ధ్ కిసాన్ థీమ్‌పై వ్యవసాయ మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ దీన్ని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా వ్యవ సాయ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో ఇది ఒక విప్లవాత్మక అడుగని తెలిపింది. ఈ వ్యవస్థ ద్వారా నకిలీ విత్తనాల మార్కెట్‌ను పరిశీలించి, నాణ్యమైన విత్తనాలు రైతులకు చేరేలా ఇలాంటి వ్యవస్థను రూపొం దించినట్లు పేర్కొంది. ఈ విధానంలో క్యూఆర్ కోడ్ ఉంటుందని, దీని ద్వారా విత్తనాలను గుర్తించే వీలుంటుందని తెలియజేసింది.

## మరో మూడేళ్లలో రాష్ట్రంలో 3 వేలకు పైగా విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణలో 2025 సంవత్సరం నాటికి రాష్ట్ర పునరుత్పాదక శక్తి అభివృద్ధి సంస్థ (రెడ్కో) ఆధ్వర్యంలో 3 వేల విద్యుత్ చార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు కానున్నాయి. ఇప్పటి వరకు ఎక్కువగా హైదరా బాద్‌లోనే విద్యుత్ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు అవుతుండగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వీటిని ఏర్పాటు చేసేందుకు రోడ్ మ్యాప్ ఏర్పాటు చేయాలని నిర్ణ యించింది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో కేవలం హైదరాబాద్ లోనే దాదాపు 500 చార్జింగ్ కేంద్రాలను ఇప్పటికే ఏర్పాటు చేయడం జరిగింది. అయితే హైదరాబాద్‌లో విద్యుత్ వాహనాలు పెరుగుతుండటంతో అందుకు అను గుణంగా మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రం లోని ప్రతి మారుమూల ప్రాంతాల్లోనూ చార్జింగ్ కేంద్రాలను వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటోంది.



సోమవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న మహిళలు

## లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపిని అరెస్టు చేయాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 15 ప్రభాతవార్త:** మహిళా రెజ్లర్లపై లైంగిక వేధిం పులకు పాల్పడిన ఆల్ ఇండియా రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌సింగ్ వెంటనే అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనేక మంది మహిళలు ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పివోడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి, చైతన్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప తదితరులు మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడల్లో తెలువది భారతదేశానికి కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చిన రెజ్లర్లపై లైంగిక వేదిం పులకు బ్రిజ్‌భూషణ్‌సింగ్ పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు. ఇప్పటికే ఎంపి పైన 40కేసులు కేసులు ఉన్నాయని ఆయన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం పాకులాడుతుందన్నారు.సింగ్‌ను అరెస్టుచేయాలని డిమాండ్ చేస్తూ రెజ్లర్లు, ఆనేక మంది క్రీడాకారులు, మహిళలే ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్రంపట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. రెజ్లర్ల వేదింపు సం ఘటనపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగాఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా విధుల్లో చేరిన జెపిఎస్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** తమని రెగ్యులరైజ్ చేయా లంటూ 16 రోజులుగా సమ్మెబాట పట్టిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సోమవారంనాడు విధులకు హాజరయ్యారు. క్రమబద్దీకరణ సహా పలు డిమాండ్లతో ఏప్రిల్ 28 నుంచి 16 రోజులుగా తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేసిన విషయం తెలిసిందే. శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోపు విధుల్లో చేరాలని ప్రభుత్వం ఆదేశించడంతో చాలా మంది విధుల్లో చేరారు. దీంతో జెపిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ ఇతర ప్రతినిధులు శనివారం రాత్రి మహ బూబాబాద్‌జిల్లా తొర్రూరులో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కలిసి సమ్మె విరమిస్తున్నట్లు తెలిపారు. తాము యథావిధిగా విధులు నిర్వహిస్తామని తమకు తగిన న్యాయం చేయాలని మంత్రి ఎర్రబెల్లిని వారు కోరారు. వారి సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎర్రబెల్లి భరోసా ఇచ్చారు. దీంతో వారు మంత్రితో జరిపిన చర్చలు ఫలించడంతో సోమవారం నుంచి విధులకు హాజరవుతామని ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు. దీంతో పల్లె పాలనకు ఆటంకం తొలగినట్లయింది.

# వానాకాలం విత్తన ధరల ఖరారు

### వరి విత్తనాలు క్వింటాలు రూ.3,650
### కంది ధర రూ.11,300
### వరి, పప్పు విత్తనాలకు సబ్సిడీ నిల్
### పచ్చి రొట్ట విత్తనాలకే రాయితీ

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** వచ్చే నెలలో ప్రారంభం కానున్న వానాకాలం సాగుకు సంబంధించి రైతులకు సరఫరా చేయాల్సిన విత్తనాల ధరలను ఖరారు చేస్తూ తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి నిర్ణయం తీసుకుంది. కేవలం పచ్చిరొట్ట విత్తనాలకు మాత్రమే సబ్సిడీ ఇస్తుండగా, వరి, పప్పు, నూనె గింజలకు సంబం ధించిన విత్తనాలకు ఎటువంటి రాయితీ, సబ్సిడీలు లేకుండా రైతులకు చేయి చ్చింది. పచ్చిరొట్ట ఎరువులకు అవసరమైన జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనా లపై 65 శాతం రాయితీని ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన 35 శాతం ధరను రైతులు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి రైతు 30 కిలోల జీలుగ బస్తాకు 842 రూపాయలు,జనుముకు 918 రూపాయలు, పిల్లిపెసరకు 1,055 రూపాయలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. జీలుగ క్వింటాలుకు 8,025 రూపాయలు కాగా ఇందులో రాయితీ కింద 5,216 రూపాయలు పోను రైతులు 2,809 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది. జనుముకు క్వింటాలు 8,750 రూపాయలుగా ధర నిర్ణయించగా, సబ్సిడీ కింద 5,688 రూపాయలు పోను మిగిలిన 3,062రూపాయలు, పిల్లిపెసరకు క్వింటాలు 10,050 రూపాయలుగా ధరను నిర్ణయించగా, ఇందులో రాయితీ కింద 6,533 రూపాయలు పోను మిగిలిన 3,517 రూపాయలను రైతులు చెల్లించాల్సి ఉంటుంది. ఇక వరి, కంది, మొక్కజొన్న, నువ్వు, కుసుమ, పప్పు దినుసులకు సంబంధించిన విత్తనాలకు ఎటువంటి రాయితీని ఇవ్వకుండా రైతులకు మొండిచెయ్యి చూపించింది. పూర్తి ధరతో ఈ విత్తనాలను విక్రయించనుంది. మరోపక్క రానున్న వానాకాలం సీజనుకు 15 రకాల వరి వంగడాలను అందుబాటులోకి తెస్తోంది. ఇందులో సన్న రకాలు, దొడ్డు, రకాలకు సంబంధించిన కొత్త, పాత వంగడాలను ఇస్తోంది. వీటిని రైతులకు 25 కిలోల ప్యాకింగ్‌తో విత్తన బస్తాలను అందిస్తోంది. ఇందులో ఉమ వంగడం గత సీజన్ నుండే రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటి ధరలు వరి బిపిటి-5204 రకం క్వింటాలు విత్తనం ధర 3,550 రూపాయలు, ఆర్ఎన్ఆర్-15048 రకం 3,650 రూపాయలు, పీవీకే-హెచ్ఎంటీ రకం 3,650 రూపాయలు,యూఎంఎ వరి రకం విత్తనాలు క్వింటాలు 3,498 రూపా యలుగా ధరలు నిర్ణయించింది. ఇక పప్పు దినుసుల విత్తనాలు 4 కిలోల బ్యాగులలో విక్రయించేందుకు చర్యలు చేపట్టింది. అదేవిధంగా అవాలు ధరను 8,845 రూపాయలుగాను, కుసుమకు 8,585 రూపాయలు, కంది విత్తనాలకు 11,300 రూపాయలు, పెసరకు 10,810 రూపాయలు, మినుము విత్తనాల ధర 10,600 రూపాయలు, వేరుశెనగలో కే-6 రకం విత్తనానికి 9,550 రూపాయలు, కదిరి లేపాక్షి రకం విత్తనాలకు 9,025 రూపాయలు, మొక్క జొన్నలో డిహెచ్ఎం-117 రకం హైబ్రిడ్ విత్తనాలకు 12,000 రూపాయలుగా ధరలను నిర్ణయించింది.

# నేటి నుంచి దోస్త్ దరఖాస్తులు

### జూన్ 10 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్
### 20 నుంచి వెబ్ ఆప్షన్లు ప్రారంభం, జూన్ 16న సీట్ల కేటాయింపు, మూడు విడతల్లో సీట్లు భర్తీ

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2023 దరఖా స్తులను నేటి(మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. 20 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గత గురువారం జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది దోస్త్ ద్వారా మూడు విడతల్లో అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిషన్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1054 డిగ్రీ కాలేజీల్లో 3,86,544 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయి. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టి.. అదే రోజు నుంచి ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. మొత్తం మూడు విడతల్లో దోస్త్‌లో దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది బీఎస్సీ కంప్యూటర్ సైన్స్(హానర్స్) కోర్సుతోపాటు స్కిల్ ఓరియంటెడ్ కోర్సు లను ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ప్రారంభిస్తున్నారు. ఈ ఏడాది అదనంగా భారత్ పేతోనూ ఫీజును చెల్లించడానికి అవకాశం కల్పించారు. ఈ సారి దోస్త్ యాప్‌ను ప్రత్యేకంగా రూపొందించి విద్యార్థులకు అందుబాటులోకి తేనున్నారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తోపాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా విద్యార్థులు చూడవచ్చు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న చేపట్టి.. అదే రోజు నుంచి ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 17 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. మొత్తం మూడు విడతల్లో దోస్త్‌లో దరఖాస్తుకు అవకాశం కల్పించారు.

**రిజిస్ట్రేషన్ వివరాలు..**
మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 16 నుంచి జూన్ 10 వరకు
వెబ్ ఆప్షన్లు మే 20 నుంచి జూన్ 11 వరకు
మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 16న
ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ జూన్ 16 నుంచి 25వరకు
రెండోవిడత రిజిస్ట్రేషన్(రూ. 400తో)జూన్ 16నుంచి 26 వరకు చేపట్టనున్నారు.

# ప్రాజెక్టుల నిర్మాణం కాంగ్రెస్ హయాంలోనే..

### అధికారంలోకి వస్తే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం
### ఇచ్చిన హామీలు మరిచిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
### కాంగ్రెస్ సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క



సమావేశంలో మాట్లాడుతున్న సీఎల్పీ నేత బట్టి విక్రమార్క

**జిల్లెడు చౌదరిగూడ, మే 15,(ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది కేవలం కాంగ్రెస్ పార్టీ హయామంలోనేనని ఆ పార్టీ సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క అన్నారు. పిపుల్స్ మార్చ్‌పాదయాత్ర కార్యక్రమం సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ స్థలం వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కోయిల్‌సాగర్, కల్వకుర్తి, శ్రీశైలం తదితర ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి నీరు అందించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపనులు ప్రారంభించకపోగా కృష్ణానదిలో మనవాట తీసుకోని పరిస్థితి నెలకొందని అన్నారు. తెలం గాణ తెచ్చుకున్నది నీళ్ల, నిధులు, నియామకాల కోసం అని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నిధులు దోచుకుంటు ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనపు ఆయకట్టు డిజన్ చేసినట్లు పెర్కొన్నారు. మూడున్నర నుంచి నాలుగు లక్షల ఎకరాలకు నీరు అందించే విధంగా కల్వకుర్తి ప్రాజెక్టు ప్రారంభించినట్లు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టకపోతే ఓట్లు అడగమని ప్రకటనలు చేసిన ముఖ్యమంత్రి ఈ ఎన్నికల్లో ఓట్లు అడగవద్దని తెలిపారు. మాట తప్పిన నాయకులకు మల్లి అవకాశం ఇవ్వద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్ల ఏర్పాటుకు రూ.5లక్షలు ఇస్తామని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఆయన తెలిపారు. అలాగె రేషన్‌కార్డు కలిగిన వారందరికి 9రకాల నిత్యవసర సరుకులు ఉచితంగ పంపిణీ చేస్తామని పెర్కొన్నారు. ఇంట్లో వున్న ఇద్దరికి పెన్షన్ అందజేస్తామని అన్నారు. పిల్లలకు కేజి నుంచి పీజి వరకు ఉచిత విద్యను అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్, పరిగి మాజి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, అంజనేయులు, వెంకటనర్సింహారెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీల్లో చేరే విద్యార్థులు డిక్లరేషన్ ఇవ్వాలి

### డిక్లరేషన్ తీసుకోని ప్రైవేటు కాలేజీలపై చర్యలు తప్పవని బోర్డు ఆదేశం

హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు ఇంటర్ బోర్డు 2023-24 విద్యా సంవత్సరపు అనుబంధ గుర్తింపు ఇచ్చింది. ప్రభుత్వ జూనియర్ కాలేజీలే కాకుండా ఎయిడెడ్, గురుకుల, రెసిడెన్షియల్ కాలేజీలతోపాటు.. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు కూడా 2023-24 విద్యా సంవత్సరానికి అనుబంధ గుర్తింపును ఇంటర్ బోర్డు ఇవ్వాల్సి ఉంటుంది. సోమవారం సాయంత్రం వరకు రాష్ట్రంలో 419 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు గుర్తింపును ఇచ్చింది. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో గృహ, వాణిజ్య సముదాయం(మిక్స్‌డ్ అక్యుపెన్సీ)లో దాదాపు 450 కాలేజీలు కొనసాగుతు న్నాయి. వాటికి ఫైర్ ఎన్‌వోసీ జీవో నంబర్ 29 నుంచి రెండు సంవత్సరాల పాటు మినహాయింపు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది జీవో నంబర్ 29ని జారీ చేసింది. దీంతో ఆ జీవో గతేడాది అంటే 2022-23, 2023-24 విద్యా సంవత్సరానికి అమలు అవుతాయి. 2024-25 విద్యా సంవత్సరంలో మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న కాలేజీలు తిరిగి ఫైర్ ఎన్‌వోసీ తెచ్చుకోవాలి.. లేదా ప్రస్తుతం కొనసాగుతున్న భవనాల నుంచి ఇతర భవనాల లోనికి మారాలి. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీల్లో చేరే విద్యార్థులు సెల్ఫ్ డిక్లరేషన్‌ను ఇవ్వాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు సూచించింది. విద్యార్థులు ఇవ్వాల్సిన డిక్లరేషన్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో మిక్స్‌డ్ అక్యుపెన్సీలో కొనసాగుతున్న కాలేజీకి ఫైర్ ఎన్‌వోసీ లేదని తనకు తెలుసని, కేవలం 2023-24 విద్యా సంవత్సరంలో ప్రాథమిక గుర్తింపును ఇచ్చిందని తెలుసనని డిక్లరేషన్‌లో తెలిపాల్సి ఉంటుంది. అలాగే వచ్చే ఏడాది 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఈ కాలేజీ వేరే భవనం లోకి మారాల్సి ఉంటుందని.. ఒకవేళ వేరే భవనంలోకి మారకపోతే తాను వేరే ప్రైవేటు జూనియర్ కాలేజీలో చేరతానని డిక్లరేషన్‌లో పేర్కొనాల్సి ఉంటుంది. వేరే కాలేజీలో అడ్మిషన్‌కు సంబంధించి ఇంటర్ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ సంబంధంలేదని విద్యార్థి మిక్స్‌డ్ అక్యుపెన్సీ కాలేజీలో చేరే సమయంలోనే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. ఇక కాలేజీల యాజమాన్యాలు ప్రతి విద్యార్థి నుంచి డిక్లరేషన్‌ను తప్పకుండా స్వీకరించాల్సి ఉంటుందని ఇంటర్ బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థుల నుంచి డిక్లరేషన్ తీసుకో కపోతే.. కాలేజీలపై చర్యలు తీసుకునే హక్కు ఇంటర్ బోర్డుకు ఉంటుందని స్పష్టం చేసింది.



తాటిఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలిస్తున్న పల్లెరవికుమార్‌గౌడ్, కిశోర్‌గౌడ్, ఎండీ ఉదయ్‌ప్రకాశ్ తదితరులు

## చెన్నయ్‌లో తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని సందర్శించిన కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్

**హైదారాబాద్,మే 15,ప్రభాతవార్త:** చెన్నయ్ నగర శివార్లలోని మాధవరంలో గల సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌ఫామ్ ప్రొడక్ట్స్ (తాటి ఉత్పత్తులు) కేంద్రంను తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్ ,బిసి కమిషన్ సభ్యుడు కిశోర్‌గౌడ్, కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ ప్రకాశ్‌లు సోమవారం సంద ర్శించారు. ఈసందర్భంగా తాటి చెట్టు ఆకులు ,మట్టలు ,కల్లు నుంచి తాటి బెల్లం, తాటి షుగర్, నీరా ,అలంకరణ తదితర వస్తువులు తయారీ యూనిట్లను పరిశీ లించారు. అలాగే అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి అందుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకరన్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వివిఎస్‌రావు దగ్గరుండి పల్లె రవి కుమార్‌గౌడ్ బృందానికి సంస్థల్లో వివిధ యూనిట్ల పనితీరున వివరించారు. ఈసందర్భంగా పల్లెరవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తి కార్మికులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా గౌరవ ప్రథంగా వృత్తి చేసుకునేందుకు సిఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రమాదవశాత్తు తాటిచెట్టు మీద నుంచి కిందపడిపోయే కల్లుగీత వృత్తిదారులకు 5లక్షల భీమా త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. రూ.12కోట్లతో ఆత్యాధునిక సౌకర్యాలతో నీరా కేఫ్ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. వైన్‌షాపుల్లో 15శాతం గౌడ్‌లకు రిజర్వే షన్ కల్పించిందని కల్లుగీత వృత్తిదారుల సంక్షేమం కోసం ప్రత్యేక పెన్షన్ విధానం ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-11

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 11 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,44,050పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4447మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,66,429మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,800 మంది కోలు కోగా (99.50శాతం) సోమవారం 24 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 139కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 9 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## ప్రభుత్వ యూనివర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

### సిఎం కెసిఆర్‌కు తమ్మినేని వీరభద్రం లేఖ

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ యూని వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం తమ్మినేని లేఖ రాశారు.రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో 2100 ఖాళీలున్నప్పటికీ 1335 మంది అధ్యాపకులు కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులుగా గత 25 సంవత్సరాలుగా పని చేస్తున్నారని తెలిపారు. 2015లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం వారికి తగిన అర్హతలున్నప్పటికీ నేటికీ ఆ దిశగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోలేదని లేఖలో పేర్కొన్నారు. కొంత మేరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసినప్పటికీ రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రభుత్వం పెండింగ్‌లోనే ఉంచిందన్నారు. జీవో నంబర్ 16 ప్రకారం జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకుల సర్వీసులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిందని లేఖలో తమ్మినేని పేర్కొన్నారు. కానీ అదే తరహాలో అర్హులైన విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్య పరిష్కారం కాలేదన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నత విద్యాభివృద్ధికి, విద్యార్థు లను తీర్చిదిద్దడంలోనూ, పరిశోధనా రంగంలోనూ అధ్యాపకులు ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వ హామీమేరకు యూనివర్సి టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే క్రమబద్దీకరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కురాసినలేఖలో తమ్మినేని వీరభద్రం కోరారు.

### శేరిలింగంపల్లిలో మాదకద్రవ్యాలు, గంజాయి సీజ్...

## 5గురు నిందితుల అరెస్టు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మే 15 ప్రభాతవార్త:** సులభంగా డబ్బు సంపాదించడం కోసం ఉద్యోగులు,విద్యార్థులే మదకద్రవ్యాల వ్యాపారులుగా మారారు. ఓ ఆఫ్రికన్ వద్దనుంచి గంజాయి మదక ద్రవ్యాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నగరంలో విక్రయిస్తున్న 5గురుసభ్యుల ముఠాను చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టు కున్నారు. పోలీసులకు పట్టుబడిన నిందితుల్లో ప్రైవేటు ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగి, విద్యార్థిఉండడం విశేషం.చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... శేరిలింగంపల్లి పరిధిలోని ఆదర్శనగర్‌లో ఓ ముఠాగంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారని విశ్వసనీయ సమాచారమేరకు చందానగర్ పోలీసులు మియాపూర్ ఏసిపికి సమాచారం అందించారు. ఏసిపీ ఆదేశాలతో ఆదివారం రాత్రి ఆదర్శనగర్ బస్‌స్టాప్ సమీపంలో ఆకస్మిక దాడులు నిర్వహించిన పోలీసులు5గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మహారాష్ట్ర థానేకు చెం దిన ప్రైవేటు ఉద్యోగినిషాంత్ మహ్మద్ సయ్యద్(30), కోసల్‌వాడీకి చెందిన ప్రైవే టు ఉద్యోగిసుభమ్ సంతోష్ మన్నె(21), నగరంలోని ఎస్ఆర్‌నగర్‌లో నివాసం ఉంటున్న విద్యార్థి పటికనేటి వెంకటేష్(25), టోలిచౌకీలో నివాసం ఉండే ప్రైవేటు ఉద్యోగి అబ్దుల్ ఫిరోజ్(26),టోలిచౌకీకే చెందిన బ్యాంకు ఉద్యోగి మహ్మద్ సైఫ్(26)లు ఓ ముఠాగా ఏర్పడి గంజాయి మత్తుమందులను విక్రయించసాగారు. వీరు నైజీరియాకు చెందిన సమ్మీ అలియాస్ పాబిలో వద్ద 2వేల రూపాయలకు ఒక్కో ప్యాకెట్ లెక్కన కొనుగోలు చేసి హైటెక్‌సిటీ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో 4వేల రూపాయలకు ఒక్కోప్యాకెట్ ధరతో విక్రయిస్తున్నారు. కాగా ఆదివారం రాత్రి లింగంపల్లి ఆదర్శనగర్‌లో వీరు మదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు సమాచారం అం దుకున్న పోలీసులు 5గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 800గ్రాముల డ్రైగంజాయి, 3పెన్సిల్ ఇంజక్షన్లు, 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# దోస్త్ బయట ఉన్న డిగ్రీ కాలేజీల్లో పెరుగుతున్న సీట్లు.. తగ్గుతున్న అడ్మిషన్లు

### 2018-19లో 49 కాలేజీల్లో 24,587 సీట్లు
### 2022-23లో 63 కాలేజీల్లో 36,817 సీట్లు
### ప్రతి యేడాది తగ్గుతున్న అడ్మిషన్ల సంఖ్య

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడడ్ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ప్రత్యేకంగా డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్) పేరుతో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను నిర్వ హిస్తున్నారు. దోస్త్ ద్వారానే రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో గత 8 సంవత్సరాలుగా అడ్మిషన్లు జరుగుతున్నాయి. అయితే రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీలు దోస్త్ ద్వారా కాకుండా తామే సొంతంగా అడ్మిషన్లను చేపడుతున్నాయి. వాటిలో కొన్ని ప్రైవేటు డిగ్రీ కాలేజీలుండగా.. కొన్ని మైనారిటీ హోదా ఉన్న డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఈ రెండు రకాల కాలేజీలు దోస్త్ పరిధిలో లేవు. అయితే గత 5 సంవత్సరాలుగా దోస్త్ బయట ఉన్న కాలేజీల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూ వస్తోంది. కాలేజీల సంఖ్య పెరగడంతోపాటు.. కాలేజీల్లో మొత్తం సీట్ల సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే కాలే జీల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య మాత్రం ప్రతి ఏడాది తగ్గుతూ వస్తోంది. 2018-19 విద్యా సంవత్సరంలో దోస్త్ బయట 49 ప్రైవేటు, మైనారిటీ కాలేజీలు ఉండగా.. వాటిల 24,587 సీట్లు ఉన్నాయి. ఆ ఏడాది 21,878 సీట్లు భర్తీ అయ్యాయి. 2022-23 విద్యా సంవత్సరం నాటికి కాలేజీల సంఖ్య క్రమంగా పెరుగుతూ 63కి చేరగా.. సీట్ల సంఖ్య కూడా 36,817కి చేరింది. కానీ కాలేజీల్లో చేరిన విద్యార్థులసంఖ్య మాత్రం 2018-19 కంటే తక్కు వగా 18,421 మంది మాత్రమే చేరారు. అంటే కాలేజీల్లో ఉన్న సీట్లలో సగం(50శాతం) మాత్రమే భర్తీ అయ్యాయి. దోస్త్ బయట ఉన్న ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు సీట్లను అడగ గానే పెంచుతున్నారని కానీ ఆయా కాలేజీల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య మాత్రం పెరగడం లేదని ప్రైవేటు డిగ్రీ కాలేజీల అసోసియేషన్ నేతలు విమర్శిస్తున్నారు. చిన్న చిన్న కాలేజీలకు అదనంగా సీట్లు కావాలంటే సవాలక్ష ప్రశ్నలు.. సర్టిఫికెట్స్ పేరుతో పెంచకుండా కొన్ని కాలేజీలకే సీట్లను పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**5 సంవత్సరాల్లో దోస్త్ బయట ఉన్న కాలేజీలు.. సీట్ల సంఖ్య.. చేరిన విద్యార్థుల వివరాలు:** 2018-19 విద్యా సంవత్సరంలో 49 కాలేజీలుండగా.. వాటిలో 24,587 సీట్లున్నాయి. అందులో 21,878 మంది విద్యార్థులు చేరారు. 2019-20 సంవత్సరంలో 62 కాలేజీలు ఉండగా..వాటిలో 26260సీట్లున్నాయి. అందులో 17,736 మంది చేరారు. 2020-21 విద్యా సంవత్సరం లో 66 కాలేజీలు ఉండగా.. వాటిలో 28,013 సీట్లు న్నాయి.అందులో 14,822మంది చేరారు. ఇక 2021-22 విద్యా సంవత్సరంలో 65 కాలేజీలు ఉండగా .. వాటిలో 34,896 సీట్లున్నాయి. అందులో 16,637 మంది చేరారు. ఇక 2022-23 విద్యా సంవత్సరంలో అయితే గత ఏడాది కంటే కాలేజీల సంఖ్య తగ్గి.. సీట్ల సంఖ్య పెరిగింది. కానీ కాలేజీల్లో చేరిన విద్యార్థుల సంఖ్య మంత్రం గత ఏడాది కంటే తగ్గింది. 2022-23 విద్యా సంవత్స రంలో 63 కాలేజీలుండగా.. వాటిలో 36,817 సీట్లు న్నాయి. అందులో కేవలం 18,421 మంది మాత్రమే చేరారు.



# ...గురుద్వారా ఆవరణలో మద్యం తాగిన మహిళ..
# కాల్చి చంపేసిన సేవాదార్

**చండీగఢ్‌: మే 15:** పంజాబ్ పాటియాలో షాకింగ్ ఘటన జరిగింది. దుక్నివరణ్ సాహిబ్ గురుద్వారా కాంప్లెక్స్‌లో మద్యం సేవిస్తున్న ఓ మహిళపై అక్కడి సేవాదార్ తుపాకీతో కాల్పులు జరిపాడు. ఐదు రౌండ్లు షూట్ చేశాడు. దీంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఆస్పత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు. మృతురాలిని పర్వీందర్ కౌర్‌గా గుర్తించారు పోలీసులు. ఆమె వయసు 32ఏళ్లు. పెళ్లి కాలేదు. గురుబక్ష్ కాలనీలో నివాసముంటోంది. ఆదివారంసాయంత్రం గురుద్వారా ఆవరణలో మద్యం సేవించింది. ఈ సమయంలో ఆమెను చూసిన సాగర్ మల్హోత్రా అనే సేవాదార్ ఆపేందుకు ప్రయత్నించాడు. దీంతో అతనితో ఆమె వాగ్వాదానికి దిగింది. అనంతరం పర్వీందర్ కౌర్‌ను గురుద్వారా మేనేజర్ దగ్గరకు తీసుకెళ్తుండగా ఈ సమయంలో అక్కడున్న మరో సేవాదార్ మహిళ తీరుపై ఆగ్రహంతో ఆమెపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో సాగర్ మల్హోత్రాకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. ప్రస్తుతంఅతను రాజేంద్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మహిళ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# సమీర్ వాంఖడేపై సిబిఐ ఛార్జిషీట్
## షారుక్ తనయుడి కేసులో రూ.25 కోట్ల లంచం అడిగినట్లు అభియోగం



**న్యూఢిల్లీ: మే 15:** మాజీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారి సమీర్ వాంఖడేపై సీబీఐ ఛార్జిషీట్ నమోదు చేసింది. బాలీవుడ్ స్టార్ హీరో షారుక్ ఖాన్ కుమారుడు ఆర్యన్ ఖాన్‌పై డ్రగ్స్ కేసులో రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేసినట్లు అభియోగం మోపింది. ఈ కేసుకు సంబంధించి ముంబై, రాంచీ, ఢిల్లీ, కాన్పూర్‌లో సీబీఐ ఇప్పటికే సోదాలు కూడా నిర్వహించింది. సమీర్ వాంఖడేతో పాటు మరో నలుగురు అధికారులపై కేసు కూడా నమోదు చేసింది. ముంబై క్రూయిజ్ డ్రగ్స్ కేసు రెయిడ్ సమయంలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరోకు ముంబయి జోనల్ చీఫ్‌గా సమీర్ వాంఖడే ఉన్నారు. షారుక్ తనయుడు ఆర్యన్‌పై ఆరోపణలు వచ్చిన ఆరోపణలపై ఈయనే తొలుత దర్యాప్తు చేశారు. ఈయనపై అవినీతి ఆరోపణలు రావడంతో కేసు నుంచి తప్పించి, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ)కు పంపారు. ఆపై ముంబైలోని అనలిటిక్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్‌కు బదిలీ చేశారు. కింది ఏడాది నాన్-సెన్సిటివ్ పోస్టింగ్ మీద చెన్నైకు బదిలీ చేశారు.

ఇక ఆర్యన్ వ్యవహారంలో వాంఖడే వ్యవహరించిన తీరుపైనా దర్యాప్తు కోసం యాంటీ డ్రగ్స్ ఏజెన్సీ (ఎన్‌సిబి) ఒక సిట్ ఏర్పాటు చేసింది. ఈ విజిలెన్స్ టీమ్ వాంఖడేను పలుమార్లు ప్రశ్నించింది. మరోవైపు ఈ వ్యవహారంలో నాలుగు వారాల పాటు జైల్లో గడిపిన షారుక్ ఖాన్ తనయుడికి సరైన ఆధారాలు లేకపోవడంతో 2022 మేలో క్లీన్ చిట్ లభించింది.



# పదేళ్లు జైల్లో పెట్టేలా కుట్ర..
# అయినా తగ్గేదేలే: ఇమ్రాన్ ఖాన్

**ఇస్లామాబాద్; మే 15:** పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఖాన్ లోహార్‌లో తన నివాసంలో పీటీఐ నేతలతో సమావేశం నిర్వహించిన తదనంతరం పాక్ ఆర్మీ గురించి సంచలన వ్యాఖ్యలతో వరుస ట్వీట్లు చేశారు. పాక్‌లోని శక్తిమంతమైన సైనిక స్థాపన తనను పదేళ్ల పాటు జైల్లో ఉంచేందుకు ప్లాన్ చేస్తోందన్నారు. ప్రస్తుతం లండన్ ప్లాన్ ముగిసింది కాబట్టి ఆ దిశగా పావులు కదుపుతోందన్నారు. వారు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుని శిక్షలు అమలు చేసే దుశ్చర్యకు పాల్పడుతున్నారు.

తన భార్యని జైల్లో పెట్టి తనను అవమానపాలు చేసే యోచనలో కూడా ఉన్నట్లు తెలిపారు. దేశద్రోహం వంటి బలమైన చట్టాలను ఉపయోగించి పదేళ్ల వరకు జైల్లో మగ్గిపోయేలా చేసేందుకు పాక్ ఆర్మీ కుట్ర పన్నుతోందని ట్వీట్ చేశారు. అంతేగాదు, ఆ సమయంలో ప్రజాస్పందన రాకుండా జాగ్రత్త పడేలా రెండు కీలకమైన పనులు కూడా చేస్తారని అన్నారు. అందులో ఒకటి: ఉద్దేశపూర్వకంగా తన పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఊ) కార్యకర్తలు, సాధారణ పౌరుల గొంతును అణచివేసేలా హింసాత్మక దాడి, రెండోది మీడియాను నియంత్రించడం అని చెప్పుకొచ్చారు.

అలాగే అరెస్టు చేసే ముందే ఇంటర్నెట్ సేవలను నిలిపేసి, సోషల్ మీడియాను నిషేధించడం వంటివి చేస్తారు. ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యేలా పోలీసులు ఇళ్లలోకి చొరబడి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి దారుణాలకు ప్పాలడతారంటూ ఆర్మీపై ఆరోపణలు చేశారు ఖాన్. అలాగేఈ సందర్భంగా పాక్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తన చివరి రక్తపు బొట్టు వరకు హాకీకీ ఆజాదీ కోసం పోరాడతానని, క్రూరమైన మోసాలకు బానిసలవ్వడం కంటే మరణమే ఉత్తమమని అన్నారు. అయినా మనం చేసే ఇల్లా హ ఇల్లాల్లాహ్ అని ప్రతిజ్ఞను గుర్తు పెట్టుకోవాలని ప్రజలకు సందేశం ఇచ్చారు. మనం కేవలం అల్లాకు తప్ప మరెవరికీ తలవంచం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ప్రజలను కోరారు. ఇలాంటి అన్యాయపూరితమైన చట్టాలు దేశంలో ఎక్కువ కాలం పాటు మనుగడ సాగించలేవని చెప్పారు. కాగా ఇమ్రాన్‌ఖాన్ అరెస్టుతో పాక్ ఒక్కసారిగా హింసాత్మకంగా మారిపోయింది. ఈ ఘటనలో పీటీఐ కార్యకర్తలు, పౌరులతో సహా సుమారు 40 మంది వరకు పాక్ ఆర్మీ చేతిలో మృతి చెందినట్లు అధికారులు పేర్కొన్నారు.

# సిఎస్ శాంతికుమారితో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజా సోమవారంనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 15-17 తేదీలలో హైదరాబాద్‌లో జరగనున్న జి-20 అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సు ముందస్తు ఏర్పాట్ల సమీక్ష కోసం వచ్చిన మనోజ్ అహుజాతో పాటు జాయింట్ సెక్రటరీ యోగితా రాణాలను సిఎస్ శాంతికుమారి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు, పెద్దఎత్తున పెరిగిన వ్యవసాయోత్పత్తులు తదితర వివరాలను మనోజ్ అహూజాకు సిఎస్ శాంతికుమారి వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు కూడా ఉన్నారు.

# ఎవరీ డ్రగ్స్ కింగ్‌పిన్ హాజీ సలీం



**ఇస్లామాబాద్: మే 15:** అరేబియా సముద్రంలో రెండు రోజుల క్రితం కోట్ల విలువైన 2.5 టన్నుల మెథాంఫెటమిన్ మాదకద్రవ్యాన్ని సీజ్ చేశారు. భారత చరిత్రలో ఇంత విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారి. దీని ధర ఎంత లేదన్నా రూ.15,000 కోట్లు. అంతర్జాతీయ మార్కెట్లో రూ.25వేల కోట్ల వరకు ఉండొచ్చని ఎన్‌సీబీ అధికారులు చెబుతున్నారు. అంటే పాకిస్తాన్ వద్ద ఉన్న మొత్తం విదేశీ మారక ద్రవ్యంలో దాదాపు సగానికి సమానం అన్నమాట. ఐటీఏల కాలంలో పలుమార్లు మాదక ద్రవ్యాలను పట్టుకొన్నారు. వీటి విలువ వేల కోట్లలోనే ఉంటోంది. ఈ మొత్తం మత్తు వ్యాపారం వెనుక కింగ్‌పిన్ పాకిస్తాన్‌లో ఉన్నాడు. అతడి పేరు హాజీ సలీం. హాజీ సలీం ఎక్కడ ఒక చోట స్థిరమైన స్థావరంలో ఉండడని ఎన్‌సీబీ అధికారులు వెల్లడించారు. అతడు కొలంబియా డ్రగ్ లార్డ్ పాబ్లో ఎస్కోబార్ తరహాలో స్థావరాలను మార్చేస్తాడని పేర్కొన్నారు. ఇరాన్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల నుంచి తన వ్యాపారం నిర్వహిస్తుంటాడు. అతడికి ఐఎస్ఐ అండదండలు పుష్కలంగా లభిస్తాయి. పాకిస్తాన్‌లో అతడు బలోచిస్తాన్ ప్రావిన్స్‌లో ఉంటాడు. అతడి వెంట ఎప్పుడూ ఏకే-47లు, ఇతర అత్యాధునిక ఆయుధాలతో కూడిన బాడీగార్డుల వలయం ఉంటుంది. సలీం ఎల్లవేళలా శాటిలైట్ ఫోన్ వాడుతుంటాడు. మాల్దీవుల నుంచి పాకిస్తాన్ వరకు కమ్యూనికేషన్స్ నెరుపుతుంటాడు. ఇప్పటికే డీజీ స్థాయి సమావేశంలో భారత్ అతడి వివరాలను పాక్, ఇరాన్, ఆఫ్ఘన్‌లకు అందించింది. కానీ ఎటువంటి ఫలితం లేదు. ఇతడికి మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీంతో బలమైన సంబంధాలు ఉన్నాయి. డ్రగ్ డీల్స్ కోసం కరాచీలోని క్లిఫ్టన్ రోడ్డులో దావూద్ రహస్య స్థావరానికి ఇతడు వస్తుంటాడు. డ్రగ్స్ సరఫరాలో సలీం ఓ ప్రత్యేక శైలిని అనుసరిస్తాడు. మాదక ద్రవ్యాలను కార్టెల్స్‌కు సరఫరా చేసేందుకు ముందుగానే సొమ్మును తీసుకోడు. అప్పుపై వాటిని సరఫరా చేస్తాడు. తొలుత వాటిని విక్రయించి, ఆ తర్వాత వచ్చిన సొమ్మును హవాలా మార్గంలో చెల్లించమని చెబుతాడు. కొన్ని నెలల క్రితం భారత్‌లో అతడి తరఫున పనిచేస్తున్న వారిని ముంద్రా పోర్టు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది.

ఇక సలీం నుంచి వివిధ కార్టెల్స్‌కు సరఫరా అయ్యే మాదకద్రవ్యాల ప్యాకెట్లపై ప్రత్యేకమైన గుర్తులుంటాయి. ఇవి ఆ కార్టెల్స్‌కు మాత్రమే తెలుసు. వీటిల్లో 999, 777, రోలెక్స్ 555, తేలు, బిట్‌కాయిన్, ఎగిరే గుర్రం, కింగ్ 21 వంటి గుర్తులను ఎన్‌సీబీ, డీఆర్ఐ, ఎన్ఐఏ సంస్థలు గుర్తించాయి. ఇతడి నుంచి సరఫరా అయ్యే డ్రగ్స్ కనీసం ఏడు పొరలతో బలంగా ప్యాక్ చేస్తారు. వాటిని నీటిలో పడేసినా దెబ్బతినకుండా ఇలా చేస్తుంటారు. సలీం మాదకద్రవ్యాల సరఫరాల విషయంలో ఎవరికీ అనుమానం రాకుండా ఎక్కువగా శ్రీలంక పడవలను వాడుతుంటాడు. అవి ఖాళీగా ఇరాన్, పాక్ జలాలకు వెళ్లి అక్కడ వాటిల్లో సగటున 350 కిలోల డ్రగ్స్‌ను లోడ్ చేస్తారు. ఈ పడవలు కేరళ తీరంలో భారత్‌లోకి ప్రవేశిస్తాయి. భారత నౌకాదళ పడవల కదలికలు తెలుసుకోవడానికి స్థానిక మత్స్యకారులను వాడుకొంటారు. నౌకాదళం కదలికలు ఉంటే మాత్రం శ్రీలంక లేదా మాల్దీవులకు పారిపోతుంటారు. కానీ, చాలావరకు వీరు దొరికిపోతుంటారు. ఒకవేళ తీరం సమీపానికి చేరితే వీటిని 20-50 కిలోల బ్యాగులుగా విడదీసి ఇతర పడవల్లోకి మార్చేస్తారు. తాజాగా ఆపరేషన్ సముద్రగుప్త్‌లో కేరళ తీరంలోనే 2.5 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొన్నారు. పాక్‌లోని జివాని నుంచి బయల్దేరిన మదర్ షిప్స్‌పై అధికారులు దాడి చేయడంతో ఆ స్థాయిలో మత్తుపదార్థాలు దొరికాయి. ఆపరేషన్ సముద్రగుప్త్‌లో ఇప్పటివరకు భారత్ రూ.40 వేల కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకొంది.

- గతేడాది సలీం గ్యాంగ్ లిక్కరిస్ వంటి బియ్యానికి హెరాయిన్ పూత పూసి తరలిస్తుండగా ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ రూ.1,725 కోట్లు.
- 2022 భారత్‌లోని గుజరాత్ తీరంలో ఏటీఎస్, కోస్ట్‌గార్డ్ సిబ్బంది 50 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. దీని విలువ రూ.50 కోట్లు.
- గతేడాది దుబాయ్ నుంచి నవీ ముంబయి పోర్టుకు వచ్చిన కంటైనర్‌ను తీసుకోవడానికి ఎవరూ రాలేదు. దీనిని అధికారులు తనిఖీ చేయగా 72 కిలోల హెరాయిన్ బయటపడింది.

# రాష్ట్రంలో నిప్పుల కుంపటి

సంచారం లేక బోసిపోతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం 45నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలుస్తోంది. మంచిర్యాల , కొమరంభీమ్, నల్లగొండ, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో ఏకంగా 45 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు సమాచారం. ఇక హైదరాబాద్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. 42 డిగ్రీల ఉష్ణోగ్రతలతో భాగ్యనగరం ప్రజలు అల్లాడిపోతున్నారు. కరీంనగర్, జగిత్యాల, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరకున్నాయి. ప్రతి రోజూ ఈ జిల్లాల్లో 45 డిగ్రీలపైనే పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండల ప్రభావం నేపథ్యంలో 18 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. రానున్న రెండు మూడు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరగనుండటంతో పాటు వడగాలులు కూడా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వారం క్రితం వరకు అకాల వర్షాలతో నడి వేసవిలో వానాకాలన్ని తలపించిన వాతావరణంలో నాలుగురోజులుగా అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు లేని స్థాయిలో పలు జిల్లాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. సోమవారం మంచిర్యాల జిల్లా కొండాపూర్‌లో గరిష్టంగా 45.8 డిగ్రీలు, జన్నారంలో 45.8 డిగ్రీలు, బెల్లంపల్లిలో 45.4 డిగ్రీలు, నీల్వాయి 45.5 డిగ్రీలు,కొమ్మెర 44, జగిత్యాల జిల్లా జైనాలో 45.5 డిగ్రీలు, కొమురంభీం ఆసిఫాబాద్ కెరమెరిలో 45.4 డిగ్రీలు, నిజామాబాద్ జిల్లా ముష్కల్‌లో 45.1 డిగ్రీలు,నల్లగొండ జిల్లా పజ్జూరులో 45 డిగ్రీల సెంటీగ్రేడ్ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భద్రాద్రికొత్తగూడెంజిల్లా గరిమెల్లపాడులో 44.9 డిగ్రీలు, ములుగు జిల్లా తాడ్వాయిలో 44.8 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆర్లి(టీ) 44.8 డిగ్రీలు,పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో 44.8 డిగ్రీలు, కరీంనగర్ జిల్లా గంగిపల్లిలో 44.8 డిగ్రీలు, నిర్మల్ జిల్లా బుట్టాపూర్‌లో 44.7 డిగ్రీల మేర గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో సాధారణంకన్నా నాలుగు నుంచి ఐదు డిగ్రీలు మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు తెలిపారు. హైదరాబాద్ పరిసరప్రాంతాల్లో 38 నుంచి 41 డిగ్రీల సెంటిగ్రేడ్‌వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. వారంపాటు హైదరాబాద్ పరిధిలో గరిష్ట ఉష్ణోగ్రత 42 డిగ్రీల వరకు ఉంటుందని వెల్లడించారు.

మంచిర్యాల జిల్లాలో విషాదం నెలకొంది. వడదెబ్బకు తాళలేక పోలీసు కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. ఈఘటన రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారంరాత్రి చోటు చేసుకుంది. మూతే సంతోష్(42) అనే వ్యక్తి రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు, ఆదివారం తన విధులను ముగించుకుని ఇంటికి చేరుకున్నాడు. రాత్రి 10:30 గటల సమయంలో ఇంట్లోనే కూప్పకూలిపోయాడు. దీంతో ఆ కానిస్టేబుల్‌ను కుటంబ సభ్యులు లక్సెట్టిపేటకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి,చనిపోయినట్లు నిర్ధారించారు. వడదెబ్బ కారణంగానే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంతోష్ 2000 ఏడాదిలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో చేరారు. ఆయనకు భార్య,ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఐపిఎల్‌లో సన్‌రైజర్స్ ఖేల్‌ఖతమ్!
## 34 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్ గెలుపు



**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ కథముగిసింది. ప్లే ఆఫ్స్ రేసులో ఉండాలంటే గెలవాల్సిన మ్యాచ్‌లోసన్‌రైజర్స్ ఓటమి పాలయింది. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 34 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. 189పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 154పరుగులుమాత్రమేచేసింది. హెన్రిచ్ క్లాసెన్ 44 బంతుల్లో 64 ఫోర్లు చేసినా జట్టుకు మరెవ్వరూ రాణించలేకపోయారు. ఒకవిధంగా క్లాసెన్ ఒంటరిపోరాటంచేసాడు. భువనేశ్వర్‌కుమార్ 26 బంతుల్లో 27 పరుగులుచేసి కొంత అండగా నిలిచాడు. వీరిద్దరు మినహా ఇతర బ్యాటర్లు దారుణంగా విఫలం అయ్యారు. మహ్మద్‌షమీ మోహిత్‌శర్మలు చెరో నాలుగు వికెట్లతోమెరిపించారు. ఈ మ్యాచ్ విజయంతో గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించింది. బ్యాటింగ్ వికెట్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ పేలవంగా ఛేజింగ్‌ప్రారంభించింది. ఇంపాక్ట్‌ప్లేయర్ అన్మోల్‌ప్రీత్‌సింగ్ ఐదు, అభిషేక్‌శర్మ ఐదు, కెప్టెన్ మార్‌క్రమ్ 10, రాహుల్‌త్రిపాఠి ఒకే ఒక్కపరుగుతో పెవిలియన్‌కు చేరారు. తొలిమ్యాచ్ ఆడుతున్న సన్వీర్‌సింగ్ ఏడుపరుగులతో విఫలం అయ్యాడు. అబ్దుల్‌సమద్ నాలుగు, యాన్సెన్ మూడుపరుగరులతో నిరాశపరిచారు. దాంతో సన్‌రైజర్స్ ఒకదశలో 59 పరుగులకే ఏడు వికెట్లుకోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో సన్‌రైజర్స్ వందపరుగులుచేస్తుంగా అనిపించింది. అయితే భువనేశ్వర్‌కుమార్‌తోకలిసి క్లాసెన్ జట్టును ఆదుకున్నాడు. ఈ సీజన్‌లో సూపర్‌ఫామ్‌లో ఉన్న క్లాసెన్ ధాటిగా బ్యాటింగ్‌చేసాడు.ఎనిమిదవ వికెట్‌కు 68 పరుగులు జోడించారు. భారీ షాట్ ఆడే క్రమంలో క్లాసెన్ ఔట్ అయ్యాడు. దాంతోసన్‌రైజర్స్ ఓటమి ఖాయమయింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 188 పరుగులుచేసింది. శుభ్‌మన్‌గిల్ శతకవిహారం 58 బంతుల్లో 101 పరుగులుసాధించాడు. 13 ఫోర్లు ఒకసిక్స్ రాబట్టాడు. ఐపిఎల్‌లో గిల్‌కు ఇదే తొలిశతకం. సాయిసుదర్శన్ 36 బంతుల్లో 46 పరుగులుచేసాడు. భువనేశ్వర్‌కుమార్ ఐదు వికెట్లతోమెరిసాడు. టాస్‌గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ గుజరాత్ టైటాన్స్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సాహ ఖాతా లేకుండానే పెవిలియన్‌చేరాడు. సాయిసుదర్శన్‌కు లక్‌కూడా కలిసిరావడంతో పలుమార్లు రనౌట్, క్యాచ్ ఔట్ అయ్యేప్రమాదంనుంచి మిస్ అయ్యాడు. ఈ క్రమంలో ఇద్దరూ కూడా రెండో వికెట్‌కు ఏకంగా 147 పరుగులు జోడించారు. అనం తరం సాయిసుదర్శన్ ఔట్ అయ్యాడు. ఒపిగ్గా ఆడిన గిల్‌సెంచరీ పూర్తిచేసాడు. చివరిలో గుజరాత్ వెంటవెంటనే వికెట్లు నష్టపోవడంతో 200 మార్కు చేరుకోలేదు.

# త్వరలో రాజాసింగ్ సస్పెన్షన్ ఉపసంహారణ: కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** గోషామహల్ ఎమ్మెల్యే టి.రాజాసింగ్ త్వరలో తిరిగి బిజెపిలోకి వస్తారని, ఆయన సస్పెన్షన్ ఎత్తివేయడం జరుగుతుందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. తాము ఈ విషయంపై చర్చిస్తున్నామని, ఆయనపై సస్పెన్షన్‌ను త్వరలో ఉపసంహారించనున్నామని పేర్కొన్నారు. అయితే తుది నిర్ణయం మాత్రం హైకమాండ్‌దేనని, రాజాసింగ్ సస్పెన్షన్ పాలసీ విధానపరంగా తీసుకున్నదని పేర్కొన్నారు. ఈ విషయంపై జరిగే చర్చలో తాను పాల్గొంటానని, అయితే తుది నిర్ణయం సరైన సమయంలో తీసుకుంటామని పేర్కొన్నారు. పీడీ యాక్ట్ కింద ఇదివరలో అరెస్ట్ అయిన రాజాసింగ్ ప్రస్తుతంబెయిల్‌పై బయట ఉన్నారు. రాజాసింగ్‌పై మహారాష్ట్రలో రెండు కేసులుఉన్నాయి. అయితే వాటిపై ఇప్పటి వరకు చర్యలు లేవు.

# యువగళం పాదయాత్ర 100వ రోజు సందర్భంగా నారా లోకేష్‌బాబుకు కాసాని అభినందనలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే15:** తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర సోమవారంనాటికి 100 రోజులకు చేరుకున్న సందర్భంగా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం బండి ఆత్మకూరు సమీపంలో తెలంగాణ టిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ నేతలు ఆయన్ని కలిసి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేకును జ్ఞానేశ్వర్ కట్ చేసి లోకేష్‌బాబు పాదయాత్ర దిగ్విజయం కావాలని ఆకాక్షించారు. లోకేష్‌బాబుకు సంఘీభావం తెలిపిన వారిలో రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని వీరేశ్, పొగాకు జైరామ్, బి.సురేశ్, షకీలారెడ్డి ఇతర నేతలు కూడా ఉన్నారు.



# 166 శ్లోకాలు పారాయణంతో ముగిసిన బాలకాండ
## – రేపటి నుంచి అయోధ్యకాండ ప్రారంభం

**తిరుమల, మే 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచం లోని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, కరోనా మహమ్మారి నశించాలని కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం 166 శ్లోకాలు పారాయణంతో బాలకాండ పారాయణం ముగిసింది. చివరిరోజు సోమవారం ఉదయం బాలకాండలోని 74నుండి 77వ సర్గ వరకు 4సర్గలు యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం, అష్టాక్షర శ్రీరామమంత్ర స్తోత్రం కలిపి మొత్తం 166 శ్లోకాలను అవధాని పర్యవేక్షణలో పారాయణం చేశారు. తిరుమల నాదనీరాజనం వేదికపై 2021 జులై 25వతేదీ బాలకాండ పారాయణం మొదలైంది. బాలకాండలోని మొత్తం 77సర్గల్లో 2,232 శ్లోకాలను 649రోజుల పాటు పారాయణం చేశామన్నారు.



ప్రతి శ్లోకానికి అర్థంతో బాటు ప్రస్తుత సమాజానికి అన్వయించి పండితులు వ్యాఖ్యానం అందించారు. దివ్యక్షేత్రంతిరుమలలో అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామి, బేడి ఆంజనేయస్వామి సమక్షంలో నాదనీరాజనం వేదికపై బాలకాండ పారాయణం చేయడం గొప్పవిషయమని తిరుమల ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రమణ్య అవధాని తెలిపారు. రామనామస్మరణ ఎక్కడ జరిగితే అక్కడ హనుమంతుడు ఉంటారని, ఆ విధంగా ఇన్ని రోజులు హనుమంతుడు మనమధ్యనే ఉన్నారని చెప్పారు. బాలకాండ పారాయణం నిర్వహించిన ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం అధ్యాపకుడు డాక్టర్ ప్రవ రామకృష్ణసోమయాజులు, ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం పండితులు రామానుజాచార్యులు, మారుతి, శేషాచార్యులు,కార్యక్రమాన్ని కోట్లాదిమంది భక్తులకు చేరువచేసిన ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్,అద్భుతమైన కీర్తనలుఆలపించిన అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులకు ధన్యవాదాలు తెలిపారు.

**-రేపటి నుండి అయోధ్యకాండ పారాయణం:**

లోకం సుభిక్షంగా ఉండాలని, ప్రజలకు ఆయురారోగ్యాలు కలగాలని వేడుకుంటూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం నుంచి అయోధ్యకాండ పారాయణం ప్రారంభంకానుంది. ఉదయం 7గంటల నుంచి 8వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. అయోధ్యకాండలో మొత్తం 4,308 శ్లోకాలున్నాయి. ధర్మగిరి వేదవిజ్ఞానపీఠం శాస్త్ర పండితుడు రామానుజాచార్యులు పారాయణం చేస్తారు.

# ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నా
## తిరుపతి తాతయ్యగుంటగంగమ్మ జాతర
## -సారె సమర్పించిన ఎపి మంత్రి అంబటి

**తిరుపతి,మే 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి ప్రజలనేగాక రాష్ట్రప్రజలందరినీ చల్లగా చూడాలని తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లిని వేడుకున్నట్లు రాష్ట్రనీటిపారుదలశాఖామంత్రి అంబటి రాంబాబు తెలిపారు. గత ఏడాది కంటే ఈ సారి ఇంకా అద్భుతంగా జాతర జరుగుతోందని వివరించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలో తిరుపతిలో శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లి గంగమ్మతల్లికి జాతర నిర్వహిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. మరుగున పడుతున్న మన హైందవ సంస్కృతి,భక్తి మరుగున పడిపోతున్న దశలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చాలా పెద్ద ఎత్తున గంగమ్మ తల్లి జాతర చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. జాతరను రాష్ట్రప్రభుత్వ పండుగగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడం గర్వకారణమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి సంప్రదాయాల పట్ల, హైందవ మతం పట్ల ఉన్న గౌరవాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఈ ఏడాది కూడా గంగమ్మకు సారె సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం గంగ జాతరకు వచ్చి గంగమ్మను దర్శించుకోవడం జరిగిందన్నారు. సోమవారం ఉదయం మంత్రి అంబటి రాంబాబు కుటుంబసభ్యులతో కలసి సారెను తీసుకువచ్చారు. ఆలయం వద్ద మంత్రి అంబటి కుటుంబసభ్యులకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, గంగమ్మఆలయ కమిటీ ఛైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ ఎం.మునికృష్ణ ధర్మకర్తలు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# భగవన్నామస్మరణతోనే భక్తులకు సకలశుభాలు
## - కంచి పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామి



**తిరుమల, మే 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి నిత్యం భక్తులు భగవన్నామస్మరణ తోనే సకల శుభాలు కలుగుతాయని, లోకంలో శాంతి సౌభాగ్యం నెలకొంటుందని కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతి స్వామి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరుగుతుందన్నారు. శిష్యులతో కలసి సోమవారం ఉదయం తిరుమల ఆలయం వద్దకు విచ్చేసిన విజయేంద్రసరస్వతిస్వామికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి,పారుపత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామివారు తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వ రుని దర్శించుకుని కానుకలు సమర్పిం చారు. రంగనాయకుల మండపంలో వేదపడింతులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# రామ్ చిత్రం టైటిల్ 'డబుల్ ఇస్మార్ట్స్'




ఇస్మార్ట్ శంకర్ సినిమా వచ్చి దాదాపు నాలుగు సంవత్సరాలైంది.. ఉస్తాద్ రామ్, ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాధ్ కాంబినేషన్‌లో బిగ్గర్ ప్రాజెక్టు కోసం మళ్లీ కలుస్తోంది.. పూరి కనెక్ట్స్ పై పూరి జగన్నాధ్, చార్మి కలిసి నిర్మిస్తున్నారు. రామ్ పుట్టినరోజు సందర్భంగా ఈసినిమా టైటిల్, విడుదల తేదీని ప్రకటించారు.. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తున్న ఈచిత్రానికి డబుల్ ఇస్మార్ట్ అని పేరు పెట్టారు. ఇది ఈసారి రెట్టింపు మాస్ రెట్టింపు వినోదం ఇవ్వబోతోంది.. పూరి జగన్నాధ్ చాలా పెద్ద స్పాన్ కలిసిన కథను రాశారు.. హైబడ్జెట్‌తో రూపొందనుంది.. ఈచిత్రం పాన్‌ఇండిస్థాయిలో రిలీజ్‌కానుంది.. మహా శివరాత్రికి మార్చి 8, 2024న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. మరిన్ని వివరాలను త్వరలోతెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# రిలీజ్‌కు ముందే మంచి శకునాలు: నాని, దుల్కర్

స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డిదర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతోష్ శోభన్, మాళవిక నాయర్ జంటగా నటిసుత్నఆనరు.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం మే 18న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు నాగ్‌అశ్విన్, అనుదీప్, హను రాఘవపూడి, నాచురల్‌స్టార్‌నాని, దుల్కర్ సల్మాన్



తదితరులు పాల్గొన్నారు. నాని మాట్లాడుతూ, మేకర్స్ అంతా నా ఫ్యామిలీ అన్నారు. దర్శకురాలు నందినిరెడ్డి స్పెషల్ మూవీ చేశారన్నారు..అన్ని శాఖలు బాగాకుదిరాయని అనానరు.. అందరికీ గుర్తుండేలా ఈసినిమా స్పెషల్ మూవీ అవుతుందన్నారు. మే 18న మార్నింగ్ షోకు వస్తున్నానని అన్నారు. రిలీజ్‌కు ముందే మంచి శకునాలు కన్పిస్తున్నాని పేర్కొన్నారు.. దుల్కర్‌సల్మాన్ మాట్లా డుతూ, వైజయంతి మా ఫ్యామిలీ లాంటి సంస్థ అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, నటి గౌతమి, నాటి వాసుకి, సంతోష్ శోభన్, దర్శకుడు నాగ్ అశ్విన్, దర్శకుడు హను రాఘవపూడి, మరో దర్శకుడు అనుదీప్, సీనియర్ నరేష్, మాళవిక నాయర్, నిర్మాత అశ్వనీదత్, నందినిరెడ్డి , స్వప్న దత్ మాట్లాడారు.

# 'చెట్టుమీద దెయ్యం నాకేం భయం'



శ్రీ అన్నపూర్ణ క్రియేషన్స్, శ్రీలక్ష్మీ శ్రీనివాస్ ఫిలిమ్స్, క్రియేటివ్ థింగ్స్ గ్యాంగ్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం చెట్టుమీద దెయ్యం నాకేం భయం.తల్లాడ సాయికృష్ణ హీరోగా, మాధురి చిగురు హీరోయిన్‌గా నటిస్తున్నారు.. హారర్ కామెడీ సినిమాగా రూపొందనుంది. మదర్స్ డే సందర్భంగా ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈసందర్భంతా తల్లాడ మాట్లాడారు.. నేను చేసే ప్రతి సినిమా టైటిల్ ప్రేక్షకులకు చాలా దగ్గరగా ఉన్న పేరునే తీసుకుంటానని అన్నారు. చెట్టుమీద దెయ్యం నాకేం భయం అనే టైటిల్‌ను మనం చిన్నప్పటి నుంచి వింటున్నామని అన్నారు. హారర్ కామెడీ అంశాలు జోడించి తీసిన సినిమా ఇదని అన్నారు..సినిమా చాలా బాగా వచ్చిందని, త్వరలో విడుదల చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ మాధుర చిగురు, డాక్టర్ జానీ, తదితరులు మాట్లాడారు.

# తండ్రీ కొడుకుల ఎమోషనల్ జర్నీ




వీరయ్య అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్నా కొడుకుని మాత్రం ఎంతో ప్రేమగా చూసుకుంటూ ఉంటాడు.. వీరయ్య కొడుక్కి మాత్రం విమానం ఎక్కాలని ఆలోచనలతోఎపుడూ తన చుట్టూ ఉన్నవారిని ప్రశ్నిస్తూనే ఉంటాడు.. తండ్రిని కూడ విమానం ఎక్కించమని బతిమాలుకుంటూ ఉంటాడు.. బాగా చదువుకుంటే నువ్వే విమానం ఎక్కవచ్చని కొడుకుతో అంటుంటాడు వీరయ్య. తండ్రీ కొడుకుల మధ్య అసలు ఈ విమానం సంగతి ఏంటి తెలుసుకోవాలంటే విమానం సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్..తాజాగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. తండ్రి పాత్రలో సముద్రఖని నటించగా, కొడుకగా మాస్టర ధ్రువన్ చేశారు. శివ రపసాద్ యానాల దర్శకత్వంలో జీ స్టూడియోస్, కిరణ్ కొర్రపాటి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇందులో సుమత్రి పాత్రలో అనసూయ భరద్వాజ్ నటిస్తోంది.. రాజేంద్రన్, ధన్‌రాజ్, రాహుల్ రామకృష్ణ నటిస్తున్నారు..


# 'హ్యాపీ ఎండింగ్' టీజర్ రిలీజ్

యశ్ పూరీ, అపూర్వరావు జంటగా రూపొందుతున్న చిత్రం హ్యాపీ ఎండింగ్.. కౌశిక్‌భీమిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సిల్లీ మాంక్స్, హోమ్స్ టెక్‌ఫిల్మ్స్ నిర్మించాయి.. త్వరలో విడుదలకు ముస్తావుతోంది.. ఈచిత్రం టీజర్‌న శనివారం విడుదల చేశారు.. ఈసంద ర్భం గా నిర్మాత అనిల్ పల్లాల మాట్లాడారు.. మా బ్యారన్‌ల సినిమా చేస్తూనే , కొత్తగా వచ్చే నిర్మా



తలకు, ఆర్టిస్టులకు ఒక బ్రిడ్జ్‌గా పనిచేయటానికి సిద్ధం గా ఉన్నామన్నారు.. ఇక సినిమా విషయానికొస్తే.. మూ డేళ్ల క్రితం దర్శకుడు కౌశిక్ మా దగ్గరకు వచ్చాడని, అపుడు ఆయన మా దగ్గరే ఓ షార్ట్‌ఫిల్మ్ చేస్తున్నాడని, ఆ టైంలోనే యశ్ కూడ కలిశాడని అన్నారు. తర్వాత కౌశిక్ చెప్పిన ఓ లైన్ నచ్చి మళ్లీ పిలిపించామని, ఆ లైన్ నుంచి స్టార్ట్ అయిన సినిమానే హ్యాపీ ఎండింగ్ అన్నారు. దర్శకుడు కౌశిక్ మాట్లాడుతూ, అవకాశం ఇచ్చిన నిరా ్మతలకు ధన్యవాదాలు అన్నారు. చాలా ఫ్రెష్‌గా ఉంటుందన్నారు. అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో యాక్టర్ విష్ణు, నటుడు కార్తీక్ రత్నం, హీరో తిరువీర్, హీరో త్రిగుణ్, హీరోయిన్ అపూర్వరావు, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు శేఖర్ సూరి, చిత్ర దర్శకుడు కౌశిక్, హీరో యశ్ తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని త్వరలోనే సెన్సార్‌కు ఈచిత్రం సిద్ధమవుతోంది.

న్యూ ఫొటోషూట్
జాక్వెలిన్ ఫెర్నాండెజ్



# దుబాయ్‌లో టిఎఫ్‌సిసి నంది అవార్డుల వేడుక ఏర్పాట్లు

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాల సహాయ సహకారంతో తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్సు ఆధ్వర్యంలో 13 మంది జ్యూరీ సభ్యుల సమక్షంలో టిఎఫ్‌సిసి నంది అవార్డులు సౌత్ ఇండియా 2023 వేడుకలను ఆగస్టు12న దుబాయ్‌లో వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 13 మంది జ్యూరీ సభ్యులను సెలక్ట్‌చేసుకున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడారు. టిఎఫ్‌సిసి చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ, 2021, 22 కాలంలో విడుదలైన




చిత్రాల వాళ్లు టిఎఫ్‌సిసి వెబ్‌సైట్‌లో ఆప్లయ్ చేసుకోవచ్చన్నారు. చివరి తేదీ జూన్ 15 అనితెలిపారు. అర్హులు అనుకున్నవారికి అవార్డులన ప్రకటిస్తామన్నారు.. ఆగస్టు 12న దుబాయ్ ప్రిన్స్ చేతుల మీదుగా అవార్డులు అందించటం జరుగుతుందన్నారు. అతిథులుగా తెలంగాణ మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, శ్రీనివాస్ గౌడ్, బాల మల్లు, అనిల్ కూర్మాచలం, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్, ఎపి నుంచి మంత్రులు గోపాలకృష్ణ, జోగి రమేష్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, అలాగే కేరళ సిఎంను కూడా ఆహ ్వనించటం జరిగిందన్నారు. కర్ణాటక ఎమ్మెల్యే మధుబంగారప్ప,కన్నడ, తమిళ, మలయాళ, తెలుగు సినీ ప్రముఖులు , తెలుగు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ హాజరుకానున్నారని తెలిపారు.ఈ సమావేశంలో బి.గోపాల్, మురళీమోహన్, నటుడు సుమన్, రోజా రమణి, నిర్మాత రాజా, మిస్ ఏసియా రష్మీ ఠాగూర్ తదితరులు మాట్లాడారు.

# 'రూల్స్ రంజన్' నుంచి పాట

కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి జంటగా రత్నం కృష్ణ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం రూల్సరంజన్.. ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో స్టార్‌లైట్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై దివ్యాంగ్ లవానియా, మురళికృషణ వేమూరి నిర్మిస్తున్నారు.. రింకు కుక్రెజ సహనిర్మాతగా



వ్యవహరిస్తున్నారు.. అతికొద్ది కాలంలోనే యువతకు ఎంతగానో చేరువైన నాయకా నాయికలు కిరణ్ అబ్బవరం, నేహాశెట్టి కలయికలో వస్తున్న సినిమా కావటంతో రూల్స్ రంజన్ పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మొదటి పాటను విడుదల చేశారు. నాలో నేనే లేను.. అనే లిరికల్ వీడియోను సోమవారం విడుదల చేశారు.. తన ప్రేమను కథానాయికకు చెప్పటం కోసం కథానాయకుడు పడే తపన ఈ పాటలో చూపించారు.. చిత్ర నిర్మా తలు, దర్శకుడు మాట్లాడుతూ, వినోదమే ప్రధానంగా ఈచిత్రం రూపొందుతోందని అన్నారు. కిరణ్ అబ్బవరం గత చిత్రాలకు ఇమేజ్‌కు భిన ్నంగా ఈచిత్రం సరికొత్త గా ఉంటుందన్నారు. పూర్తిస్థాయి వినోదభరిత కథాచిత్రమన్నారు.. ప్రేక్షకుడు మనసారా వినోదానిన ఆస్వాదించే చిత్రం అవుతుందన్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలుజరుగుతున్నాయని, జూలైలో విడుదల చేస్తామన్నారు.

# ఆశిష్ ..సెల్ఫిష్ స్పెషల్ పోస్టర్



యంగ్ హీరో ఆశిష్‌రెడ్డి, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్‌ల శ్రీ వెంకటేశ్వరక్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం సెల్ఫిష్‌తో వస్తున్నారు. అందరికీ హను మాన్ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ మేకర్స్ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆశిష్ హనుమంతుని విగ్రహం ముందు నమస్కరించి చేతులు చాచాడు.. ఈ పోస్టర్‌లో ఆశిష్ సూపర్ స్టైలిష్‌గా ఉన్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఇవానా కథానాయికగా నటిస్తోంది. హర్షిత్‌రనెడ్డి, హన్షితరెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. సెల్ఫిష్ మూవీ ప్రస్తుతం షూటింగ్ హైదరాబాద్‌లోజరుగుతోంది.

# శివ కందుకూరి 'మను చరిత్ర'




యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా తెరకెక్కుతున్న చిత్రం మను చరిత్ర.. విడుదలకు సిద్ధమవుతంది.. ఈచిత్రంలో శివ సరన మేఘా ఆకాష్, ప్రగతి శ్రీవాస్తవ్ హీరోయిన్లుగా నటిస్తు న్నారు.. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మనుచరిత్ర వరంగల్ నేపథ్యంలో సాగే ఇంటెన్స్ లవ్‌స్టోరీగా. శివ ఇంటెన్సివ్ రోల్ ప్లే చేస్తున్నారు.. ఈచిత్రం జూన్23న వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. శ్రీ విజయ ఫిల్మ్స్ ఈసినిమా వరల్డ్ వైడ్ థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకుంది. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మిస్తున్నారు. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు.

# నిఖిల్ 'స్పై' టీజర్



సుభాష్ చంద్రబోస్ జీవితం వెనుక ఉన్న రహస్యాలు, ఆధా రంగా రూపొందిన నిఖిల్ నేషనల్ థ్రిల్లర్ స్పై టీజర్‌ను సోమవారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్ (రాజ్‌పథ్) లోవిడుదల చేశారు. ఈ ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లో లాంచ్ అయిన మొదటి సినిమా టీజర స్పై ్ర కావటం విశేషం.. భగవాన్ జీ ఫైల్స్ గురించి మకరంద్ దేశ్ పాండే తన టీంకి వివరించటంతో టీజర్ ప్రారంభమవుతుంది.. స్పై పాత్రలో నిఖిల్ అద్భుతంగా కన్పించారు. ఐశ్వర్యమీనన్ హీరో యిన్‌గా నటిస్తోంది. .సన్యాఠాకూర్ రెండో కథానాయికగా నటి స్తోంది.. ఆర్యన్ రాజేష్ తన కమ్‌బ్యాక్ లో ప్రత్యేకపాత్ర పోషిస్తు న్నారు. అభినవ్ గోమటం కీలకపాత్రలో నటిస్తున్నారు. నిఖిల్ మాట్లాడుతూ, టీజర్ లాంచ్ చేయటానికి ఢిల్లీకి వచ్చామని, కర్తవ్య మార్గ్ పవిత్రమైన, త్యాగానికి చిహ్నం అన్నారు. నేతాజీ కి సంబంధించి మీరు ఎపుడూ వినని అంశాలు, ఈచిత్రంలో ఉంటాయన్నారు. అందుకే మొదటి టీజర్‌ను నేతాజీ విగ్రహం వద్ద విడుదల చేయాలనుకున్నామని అన్నారు. ఆయన సమక్షంలో ఇక్కడ జరిపే అవకాశం రావటం మాకు లభించిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు.. భారత దేశానికి స్వాంత్ర్యం రావటానికి నేతాజీ, అజాద్ హింద్ ఫౌజ్ ప్రధాన కారణం అని అన్నారు. ఈచిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై కె.రాజశేఖర్‌రెడ్డి, సిఇఒగా చరణ్‌తేజ్ ఉప్పలపాటి భారీగా నిర్మించారు.ఈ ఏడాది జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం విడుదల కానుంది.

# పంజా వైష్ణవ్‌తేజ్ మూవీ 'ఆదికేశవ'



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్ నిర్మాణ సంస్థలు మంచి కంటెంట్ తోపాటు మంచి విలువల తో ప్రేక్షకులను అలరించేచిత్రాలను నిర్మిసుతన్నారు.. ఇపుడు పంజా వైష్ణవ్‌తేజ్ , శ్రీలీల జంటగా భారీ యాక్షన్ చిత్రానిన నిర్మిస్తున్నారు.. పంజా వైష్ణవ్‌తేజ్ తన కెరీర్‌లో తొలిసారి యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రాన్ని చేస్తుండటం విశేషం.. పంజా వైష్ణవ్ తన కెరీర్‌లో నాలుగో చిత్రంగా రూపొందుతున్న ఈ అదిరిపోయే యాక్షన్ ఫిల్మ్‌కు ఆదికేశవ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు.. ఈసినిమా ప్రపం చాన్ని అందులోని పాత్రలను పరిచయంచేస్తూ సోమవారం యూనిట్ ఓ భారీ యాక్షన్ ప్యాక్డ్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. గ్లింప్స్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈచిత్రంలో శ్రీలీల, అపర్ణాదాస్ నటిస్తున్నారు.. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఆదికేశవ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ మాలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. జూలై నెలలో ఈచిత్రం విడుదల కానుంది.


# 'అధర్వ' నుంచి లిరికల్ సాంగ్

సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో వచ్చే సినిమాల్లో రొమాంటిక్, లవ్‌ట్రాక్ సాంగ్స్ ఎక్కువగా ఉండవు. కానీ అధర్వ అనేచిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్, సాంగ్స్ ఉన్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి ఓ క్యాచీ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. ఈసినిమాలో



కార్తీక్ రాజు, సి మ్రాన్ చౌదరి, ఐరా హీరోహీ రోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాష్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ్ ., ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహ రిస్తున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల పుట్టినరోజు సందర్భంగా సినిమా నుంచి రంగా రంగా రోసీ అనే సాటను యూనిట్ విడుదల చేసింది.. దర్శకుడు మహేష్, చిత్ర నిర్మాత సుభాష్, హీరో కార్తీక్, హీరోయిన్ సిమ్రన్ చౌదరి, నటుడు గగన్, నటుడు కిరణ్ మచ్చ, కొరియో గ్రాఫర్ భాను మాస్టర్, నటుడు విజయ్ రామరాజు , రమణ మాట్లాడారు.

# 'చక్రవ్యూహం' హక్కులు



నటుడు అజయ్ ప్రధానపాత్రలో నటిస్తున్న మర్డర్‌మిస్టర్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ చక్రవ్యూహం... చెట్కూరి మధుసూదన్ దర్శకత్వంలో సహస్ర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మాత శ్రీమతి సావిత్రి నిర్మిస్తునానరు. ఈసినిమా అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జూన్ 2న విడుదల కానుంది..దర్శకుడు మాట్లాడుతూ, మర్డర్ మిస్టరీ, థ్రిల్లర్‌గా తెరకెక్కిన చక్ర వ్యూహం చిత్రంఫస్ట్‌లుక్‌ను విడుదల చేసిన దివంగత సూపర్‌స్టార్ కృష్ణగారికి ఘనంగా నివాళులర్పిస్తున్నా మన్నారు.. సినిమా చాలా బాగా వచ్చిందన్నారు.. అజయ్ ఈసినిమాలో పవర్‌ఫుల్ పోలీసు రోల్‌లోకన్పిస్తారని అన్నారు. జూన్2న విడుదల చేస్తున్నామని, ఈచిత్రం సీడెడ్, నైజాం డిస్ట్రిబ్యూషన్ హక్కులు మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ శశిధర్‌రెడ్డి దక్కించు కున్నారు.

# 'చూ మంతర్' ప్రారంభం



అద్వితీయ మూవీప్ పతాకంపై బి. కల్యాణ్ కుమార్‌ను దర్శకుడిగా పరి చయం చేస్తూ వెంకట్ కిరణ్ కాళ్ల కూరి నిర్మాతగా, చరణ్ లక్కరాజు , యశశ్రీ జంటగా నటిస్తున్న చిత్రం చూ మం తర్.. సోమవారం ఈచిత్రాన్ని ఫిల్మ్ నగర్‌లోని కాఫీషాపులో లాంచనంగా ప్రారంభించారు. తొలి సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సంజీవ్‌రెడ్డి క్లాప్ ఇచ్చారు. నిర్మాత కిరణ్ మాతృమూర్తి శ్రీలక్ష్మిన కెమెరా స్విచ్చాన్ చేశారు.. మరో దర్శకుడు శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. నిర్మాత మాట్లాడుతూ, తొలి షెడ్యూల్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైందని, గతంలో తన బ్యానర్‌లో గ్రే అనే సినిమాను నిర్మించినట్టు తెలిపారు. ఆ చిత్రం మే 26న విడుదల కానుందని అన్నారు. అలాగే హాష్ టాగ్ కృష్ణారావు అనే చిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. చూ మతర్ చిత్రం ఒసరికొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న తన బ్యానర్ లో నిర్మించనున్న మూడవ చిత్రమని అన్నారు.. రూపాలక్ష్మి, చిత్రం శీను, యెగా కత్తి, కుమరం, గడ్డం నవీన్ నటిస్తున్నారు.

# వేడిని తగ్గించే సగ్గుబియ్యం



**వేసవి తాపం నురంచి ఉపశమనానికి చల్లగా ఉండేవాటికే ప్రాధాన్యం ఇస్తాం. చల్లగా లేకపోయినా సగ్గుబియ్యంతోనూ ఒంటికి చలవే వీటిని ఏ రూపంలో తీసుకున్నా వేసవి అలసట నుంచి ఉపశమనం దొరుకుతుంది.**

వేసవి తాపం నుంచి ఉపశమనానికి చల్లగా ఉండేవాటికే ప్రాధాన్యం ఇస్తాం. చల్లగా లేకపోయినా సగ్గుబియ యయతోనూ ఒంటికి చలవే. వీటిని ఏ రూపంలో తీసుకున్నా వేసవి అలసట నుంచి ఉపశమనం దొరుకుతుంది. జావగా తాగితే దాహార్తి తీరుతుంది కూడా. సగ్గుబియ యయలో ప్రధానంగా కార్బోహైడ్రేట్స్, కొంత మేర కాల్షియం, పొటాషియం, ఇనుము ఉంటాయి. దీన్లో శక్తి ఎక్కువ. కొవ్వు తక్కువ. జీర్ణ ప్రక్రియలో పెద్దగా జోక్యం చేసుకోకుండానే శిశువులకు అవసరమైన శక్తిలో దాదాపు 50 శాతం అందిస్తుంది. కర్రపెండలంలో ఉండే అధిక ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. శరీరానికి అవసరమైన కాల్షియం కూడా కొంతమేర అందుతుంది. దీన్లోని ఇనుము శరీరంలో ఆక్సిజన్ రవాణాకు అవసరం. పిండి రూపంలోనూ మైదాకి బదులుగా సగ్గుబియ్యాన్ని వాడొచ్చు. దీనికి స్వతహాగా రుచి లేదు కాబట్టి సూప్ లేదా గ్రేవీలు గట్టిపడేందుకు ఉపయోగించవచ్చు. జ్వరం విరేచనాలు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు సగ్గుబియ్యాన్నిజావ రూపంలో తీసుకుంటే ఉపశమనం ఉంటుంది. ❑

# వేలమంది మహిళలకు ఉపాధినిస్తూ..



పదోతరగతి మాత్రమే చదివారామె. తీరిక దొరికినప్పుడు చీరలపై పెయింట్ వేయడం తన అభిరుచి. ఆ కళతోనే వ్యాపారాన్ని ప్రారంభించి నేడు 2 వేలమందికిపైగా ఉపాధినిస్తున్నారు. హైదరాబాద్‌కి చెందిన వేమిరెడ్డి గాయత్రిరెడ్డి.. ఈక్రమంలో తనకెదురైన సవాళ్లని తెలుసుకుందాం.

నెల్లూరు జిల్లా మైపాడు మా సొంతూరు. మావారు శ్రీనివాస్‌రెడ్డి, సివిల్ కాంట్రాక్టర్. 1991లో హైదరాబాద్‌కొచ్చాం. నేను చదివింది పదోతరగతే పెళ్లి తర్వాతే దూరవిద్యలో డిగ్రీ చేశా. ఆయన ఉత్తరాది రాష్ట్రాల్లో కాంట్రాక్టులు చేస్తుంటే నేను పిల్లలు, చదువుల కోసం హైదరాబాద్‌లోనే ఉండి పోయా. 2008లో ఆయనకు బిల్లులు రావడం ఆలస్యమైంది చాలా ఆర్థిక ఇబ్బందులెదురయ్యాయి. అప్పటికి పిల్లలు కాస్త ఎదిగారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఏం చేయగలనా అని ఆలోచించా. చిన్నప్పుడు పెయింటింగ్స్ బాగా వేసేదాన్ని, చీరలంటే ఇష్టం. ఈ రెండింటినీ కలిపితే! అన్న ఆలోచనొచ్చింది. 'గాయత్రీరెడ్డి ట్రెడిషనల్ డిజైనర్ స్టూడియో'ని ప్రారంభించా. అప్పట్లో నేత చీరలపై మాత్రమ ప్రింటింగ్ కనిపించేది. నేను ఉప్పాడ, వెంకటగిరి నేత చీరలపైనా ప్రింట్లు వేయించాలనుకున్నా. ఇద్దరు సిబ్బందితో ఆ పనిని ప్రారంభించా.

**22 గంటలు నిలుచునే..** పని మొదలు పెట్టినంత తేలిక్కాదు మార్కెట్‌లోకి వెళ్లడమని కొన్ని రోజులకే అర్థమైంది. చాలా సమస్యలెదుర్కొన్నా. మా ఉత్పత్తుల గురించి తెలియడానికి మూడేళ్లు పట్టింది. పట్టు చీరలపైనా ప్రింటెడ్ డిజైన్లు చేసేదాన్ని ఎంతో ఖర్చుపెట్టి చేసిన తర్వాత.. అమ్మో ఇంత ఖరీదా అనేవారు. అమ్ముడుపోయినా అవీ అరువు బేరాలు. డబ్బు కోసం రోజు తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. ఏదేమైనా ముడిసరకు సరఫరాదారులకు సిబ్బందికి డబ్బు చెల్లించాలి కదా. ఇలా చాలా ఇబ్బదులెన్నో దాటా. ఎవరైనా ప్రింటెడ్ డిజైన్లు కావాలని అడిగితే 22 గటలపాటు నిలబడే పని ఏసేదాన్ని పనిలో మా నాణ్యత, వైవిద్యం చూసి నెమ్మదిగా అమ్మకాలు పెరిగాయి.

**దేశవ్యాప్తంగా...** నాణ్యమైన వస్త్రం కోసం దేశమంతా తిరిగేదాన్ని అప్పటివరకు ఒంటరిగా కాలు బయట పెట్టని నేను, ఇతర రాష్ట్రాలకు వెళ్లేటప్పుడు భయం వేసేది. నాకు నేనే ధైర్యం చెప్పుకొనేదాన్ని. పెళ్లైన కొత్తలో ఉత్తరాదిన ఉండేవాళ్లం. అప్పుడే హిందీ నేర్చుకున్నా. అది నాకిప్పుడు ఉపయోగపడింది. కొత్తలో ఉత్తరాదిన ఉండేవాళ్లం.

అలా తమిళనాట 50 గ్రామాల నుంచి దాదాపు 100 మందికిపైగా చేనేత కళాకారుల నుంచి పట్టు వస్త్రాన్ని, ఉత్తరది నుంచి పట్టు మరికొన్ని రకాలను ఎంపికచేసి తెప్పిస్తున్నా. మొదట్లో ఒక్కోసారి ఇంత కష్టపడాలా అని నిరుత్సాహమొచ్చేది. ఆ వెంటనే.. వెనకడగు వేయకూడదు. ఎలాగైనా విజయం సాధించాలని అనుకునేదాన్ని. నా ప్రయత్నం ఫలించింది. ఏడేళ్లు కష్టపడ్డాక పూర్తిగా నిలదొక్కుకోగలిగా. ఇప్పుడు మగ్గం వర్క్, ప్రింటాంగ్.. ఇలా పలు విభాగాలు, కళాకారులు కలిసి మొత్తం 2 వేలమందికి ఉపాధినివ్వగలుగుతున్నా. వీళ్లలో వెయ్యిమందికి పైగా మహిళలే. మా ఉత్పత్తులు అమెరికా, లండన్ దేశాలకూ ఎగుమతి అవుతున్నాయి.

**కరోనాలో.....** అందరిలానే మేమూ సరకు అమ్ముడుపోక చాలా ఇబ్బందులు పడ్డాం. రూ.10 లక్షల ఉత్పత్తులు గోడౌన్‌లో ఉండిపోయాయి. ఏం చేయాలా అనుకున్నప్పుడు ఓ ఆలోచన వచ్చింది. ఆన్‌లైన్‌లో చీరల వీడియోలు పెట్టేదాన్ని వాటిని వేలమంది చూసేవారు. లాక్‌డౌన్ ఎత్తేసేసరికి మా షోరూం. ముందు కార్లు క్యూ కట్టాయి. వారం పదిరోజులు ఆ వీరంతా కిక్కిరిపోయింది. అలా పుంజుకున్నాం. మాతో కలసి పని చేస్తున్న చేనేత కళాకారులందరికీ కరోనా సమయంలో రూ.కోటి వరకూ సాయం చేశా. ఇప్పుడు మాకు హైదరాబాదు నగరంలో 4 అవుట్‌లెట్స్ ఉన్నాయి. ఏడాదికి రూ.60 నుంచి రూ.80 కోట్ల వరకూ వ్యాపారం చేస్తున్నాం. రాజకీయ ప్రముఖులు, నటీనటులు మా వినియోగదారులు అంటే గర్వంగా ఉంటుంది. మనసుకు నచ్చిన పనిచేస్తే గెలవడం సులభం. అలాగే చేసే పనిపై అవగాహన పెంచుకోవాలి. మీకంటూ కొత్త దారి వేసుకోవాలి. అప్పుడే విజయం మీదవుతుంది. ❑

# జుట్టును పెంచే గింజలు

**జుట్టుకు పైపైన ఎన్ని లేపనాలు పూసినా.. ఫలితం తక్కువ. పోషక విలువలున్న ఆహారానికి కొన్ని రకాల గింజలు జత చేసి తీసు కుంటేనే శిరోజాలు పెరుగుతాయంటున్నారు నిపుణులు..**

**నువ్వులు..** నలుపు, తెలుపు నువ్వుల్లో విటమిన్లు, పాలీ శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని రోజూ ఆహారంలో భాగంగా తీసుకుంటే జుట్టు కుదుళ్లను బలంగా ఉంచి రక్తప్రసరణ సవ్యంగా సాగేలా చేస్తాయి. హార్మన్ల అసమతుల్యతను సమన్వయం చేసి జుట్టు రాలకుండా చేస్తాయి.

**పొద్దు తిరుగుడు..** ఈ విత్తనాలు ఫ్రీరాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడేలా చేస్తాయి.



వీటిలోని జింక్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్-ఇ వంటివి శిరోజాల పెరుగుదలలో తోడ్పడతాయి. దీంతో ఒత్తైన, మృదువైన కురులు మీ సొంతమవుతాయి.

**అవిసె గింజలు :** ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, పీచు, ప్రొటీన్లు సహా మెగ్నీషియం, క్యాల్షియం వంటి పలురకాల ఖనిజాలు పుష్కలంగా ఉండే ఈ గింజలు శిరోజాలకు రక్తప్రసరణ బాగా జరిగేలా చేసి, ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి.

**గుమ్మడి..** రోజూ చెంచా గుమ్మడి విత్తనాలను తీసుకుంటే ఫలితాలెన్నో. ముఖ్యంగా వీటిలోని జింక్, సెలెనియం, మెగ్నీషియం, ఐరన్ క్యాల్షియం, కాపర్, ఎబిసి మిటమిన్లు కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మ రంధ్రాలను శుభ్రంగా ఉంచి చుండ్రు రానివ్వవు. ఒత్తయిన జుట్టును సొంతం చేస్తాయి.

**చియా..** ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే ఈ విత్తనాలు మాడును ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలో పుష్కలంగా ఉండే పీచు, ప్రొటీన్లు తదితర ఖనిజలవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలకుండా ఒత్తుగా ఉండేలా చేస్తాయి.

**మెంతులు ..** వీటిలోని ప్రొటీన్లు, నియాసిన్, అమైనో యాసిడ్స్, పొటాషియం శిరోజాల పెరుగుదలకు తోడ్పడతాయి. చెంచా పెరుగులో పావుచెంచా మెంతులను నానబెట్టి రోజూ తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా

పులిహోర కోసం అన్నం వండుతున్నపుడు ఎసరులో చెంచా వెనిగర్ లేదా రెండు చెంచాల నిమ్మరసం వేయండి. అన్నం అతుక్కోకుండా పొడిగా.. మల్లె పువ్వులా తెల్లగా వస్తుంది. ❑

# మేకప్ వేసుకోవడం కొత్తా..



**చిన్నా, పెద్దా వేడుక ఏదైనా.. ఇప్పుడు అంతా మేకప్‌ని వేసుకుంటున్నారు. ఆ అలవాటు కొత్తయినప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకుంటే అందంగా మెరిసిపోవచ్చు. అవేంటంటారా?**

◆ మేకప్ వేసుకునే ముందు ముఖాన్ని క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవాలి. అపై టోనర్, మాయిశ్చరైజర్ రాసుకుని ప్రైమర్‌తో అలంకరణ మొదలుపెట్టాలి. ఇది ఐషాడో, బ్లష్ వంటి వాటి ప్రభావం చర్మంపై పడకుండా కాపాడుతుంది.

◆ కన్సీలర్‌ను ఫౌండేషన్ కన్నా ముందే రాసుకోవాలని కొందరంటే, ఇంకొందరు ముందు ఫౌండేషన్ రాయడమే మేలంటాడు. ఈ సూత్రం చర్మం తీరుని బట్టి ఉంటుందన్న విషయం మరిచిపోవద్దు. ముందు ఓ సారి వేసుకుని చూశాకే..ఎలా రాస్తే మేలో మీరే నిర్ణయించుకోండి.

◆. అదయ్యాక..మేకప్ ఎక్కువ సేపు తాజాగా ఉండటానికి సెట్టింగ్ పౌడర్‌ని వాడాలి. మరీ ఎబ్బెట్టుగా కనిపించకూడదనుకునేవారు టాల్కం పౌడర్‌నీ వాడొచ్చు. చివరగా కనుబొమ్మలను పెన్సిల్‌తో దిద్ది, కళ్లకు కాజల్ పెడితే చాలు. పెదాలకు లిప్ పెదాలకు లిప్‌గ్లాస్ అద్దితే సరి.. మోము మెరిసిపోతుంది. ❑

# సోషల్ మీడియా మోజు..

ఈ తరం పిల్లలు ఫోన్లోనే ఎక్కువ సమయం గడుపుతు న్నారు. గంటకొక స్వీయ చిత్రం తీసుకుంటారు. వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసేం దుకు ఆరాటపడతారు. ఫేస్‌ముక్, ఇన్‌స్టా, ట్విటర్ వంటి వాటి వలలలో చిక్కుకుంటున్నారు. దాదాపు 95శాతం టీనేజర్లు సామాజిక మాధ్యమాలను వాడుతున్నారు. వాటిల్లో 45శాతం మంది నిరంతరం ఆన్‌లైన్లోనే ఉంటున్నారు. వాటిలో ంచి పిల్లల్ని బయటికి తీసుకురావటం కొంత కష్టమే కానీ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



◗ తల్లిదండ్రులు వృత్తి జీవితంలో బిజీగా ఉండి పిల్లల్ని సరిగా గమనించరు. వారికి విసుగు అనిపించకుండా ఫోను ఉందిగా అనుకుంటారు. దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో గమనించరు. పిల్లలతో రోజూ ఓ గంట కూర్చొని చక్కగా మాట్లాడి రోజెలా గడిచింది, వారి స్నేహితులు, చదువు గురించి ఆరా తీయండి.

◗ వారి పోస్టులకు లైకులు ఎన్ని వచ్చాయనే విషయంపై మానసిక సంఘర్షణకు గురవుతుంటారు. నిద్రాహారాలు మాని వేదన చెందుతారు. పిల్లలు కదా సున్నితంగా వ్యవహరించాలని ఆలోచిస్తున్నారా! కానీ పరిస్థితులు చేయి దాటి పోతున్నప్పుడు కొంత కఠినత్వం ప్రదర్శించాల్సిందే కాస్త గట్టిగా మందలించి నియంత్రించాలి.

◗. ఫోను ధ్యాసలో పడి చుట్టూ ఏం జరుగుతుందో కూడా మర్చిపోతారు. చదువుపై కూడా ధ్యాస పెట్టలేరు. కెరియర్ గురించి ఆలోచించే పెద్ద వయసు కాదని వెనకేసుకొని రాకుండా తల్లిగా బాధ్యత తీసుకోండి. దగ్గర కూర్చొని దానివల్ల జీవితంలో ఏమేం కోల్పోతారో వివరించి చెప్పండి.

◗ లైకులు వచ్చినప్పుడో లేదా బహుమతులు వచ్చినప్పుడో సంతోషంగా ఉంటారు. ఇవి మెదడులో డోపమైన్ అనే న్యూరోట్రాన్స్మిటర్‌ని విడుదల చేస్తుంది. ఇది యుక్త వయస్కులపై మరింత ప్రభావం చూపిస్తుంది. ఒక్కసారే వారి నుంచి ఫోన్ దూరం చేసినా కుంగిపోతారు. కాబట్టి రోజూ కొంత సమయాన్ని నియంత్రిస్తూ వచ్చి అదీ తగ్గించి పూర్తిగా ఆ వ్యాపకం నుంచి బయటకు వచ్చేలా చేయండి. ❑

# కుంగుబాటుకి లోనైతే..

సామాజికంగానూ ఆర్థికపరంగానూ వెనకడటంవల్లో లేదా కుటుంబ కలహాలూ వృద్ధాప్యంవల్లో కొంతమంది కుంగుబాటుకు లోనవుతారు. అలాగే అనువంశికంగా వచ్చే జన్యువులవల్ల కూడా కొందరు తీవ్రమైన కుంగుబాటుకు గురవుతుంటారు.

సామాజికంగానూ ఆర్థికపరంగానూ వెనకబడటంవల్లో లేదా కుటుంబ కలహాలూ వృద్ధాప్యంవల్లో కొంతమంది కుంగుబాటుకు లోనవుతారు. అలాగే అనువంశికంగా వచ్చే జన్యువులవల్ల కూడా కొందరు తీవ్రమైన కుంగుబాటుకు గురవుతుంటారు. ఆ సమయంలో వాళ్లకు ధైర్యానిస్తూ సన్నిహితులు అండగా ఉంటే



అందులో నుంచి బయట కు రాగలుగుతారు. వీళ్లందరితో పోలిస్తే సామాజికంగా దెబ్బతిన్న వైద్యులూ భర్తను కోల్పోయిన మహిళల్లో డిప్రెషన్ పాళ్లు మరింత ఎక్కువగా ఉన్నట్లు ఇటీవల చేసిన ఓ అధ్యయనం చెబుతోంది. ముఖ్యంగా మెడిసిన్ చదివే విద్యార్థుల్లో ఇంటర్న్‌షిప్ చేసేటప్పుడూ విపరీతమైన ఒత్తిడీ ఆందోళనా నెలకొంటాయనీ ఆ సమ యంలో వాళ్లకి సామాజికంగా ఏ చిన్న ఇబ్బంది ఎదురైనా తట్టుకోలేక ఆత్మహత్య లకు పాల్పడుతుంటా రని చెబుతున్నారు. కాబట్టి అలాంటప్పుడు ఇంటాబయటా ఎవరైనా అండగా ఉంటే వాళ్లు అంతే త్వరగా దాన్నుంచి కోలుకుంటారని చెప్పు కొస్తున్నారు మిషిగన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు. ❑



# అత్యంత బలశాలి హనుమంతుడు

కార్యదీక్షకు, ఏకాగ్రతకు, అచంచల భక్తికి మారుపే శ్రీ ఆంజనేయ స్వామి. ఆయన పేరు తలచుకుంటే చాలు ధైర్యం వస్తుంది. భూత ప్రేత పిశాదాలు ఆయన భక్తుల దరిచేరవు. హిందూ మతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొలువబడే దేవుడు. ఆంజనేయుడు, మారుతి, అంజీసుతుడు, హనుమంతుడు వంటి పేర్లతో స్వామిని ఆరాధిస్తారు. రక్షణకు, విజయానికి గ్రహాదోష నివారణకు, మృత్యుభయ విముక్తికి ఆంజనేయుని సుత్తించడం సర్వసాధారణం. హనుమంతుని గుడి లేని ఊరు ఉండదంటే మృత్యుభయ విముక్తికి ఆంజనేయుని స్తుతించడం సర్వసాధారణం. హనుమంతు ని గుడిలేని ఊరు ఉండదంటే అతిశయోక్తి కాదు. హనుమంతుడు ప్రతిచోటా వివిధరూపాలలో కొలువుదీరి పూజలందుకుంటూ దర్శనమిస్తు_న్నాడు. శ్రీరామచంద్రునికి అత్యంత ప్రీతిపాత్రుడు, సీతాదేవి శోకాన్ని నివారించినవాడు, లంకను దహించి రామకార్యం జయ ప్రదం కలిగించినవాడు, అత్యంత బలశాలి, కవిశ్రేష్టుడు హనుమంతుడు. ఎక్కడక్కడ భక్తులు శ్రీరామభజనలు చేస్తుంటారో అక్కడ ఆనంద భాషాలతో అంజలి ఘటిస్తూ చిరంజీవి అయిన ఆంజనేయస్వామి ప్రత్యక్షమవుతారని భక్తుల ప్రగాఢమైన విశ్వాసం. రామ రామన యుద్ధ సమయంలో మూర్ఛపోయిన లక్ష్మణుని బ్రతికింపఎందుకు సంజీవిని తెచ్చుటవటి పలు కార్యాలతో హనుమంతుని ఆదర్శవంతమైన, ఆరాధ్యమైన స్వామి భక్తి, త్యాగనిరతి, ధైర్య సాహసాలు ప్రదర్శించి పలువురి ప్రశంస లందుకున్నాడు. హను మజ్జయంతి నాడు సింధురపు పట్టువస్త్రాలు ధరించి, సింధూరపు వస్త్రాన్ని కళంపై ఉంచి ప్రసన్నాంజనేయ స్వామిని ఎర్రటి అక్షింతలు, ఎర్రటి పూలతో పూజి స్తారు. కనకాంబరాల మాలతో స్వామిని అలంకరించి, అప్పాలు, బూరెలు, దానిమ్మపండ్లు నైవేద్యంగా



సమర్పిస్తారు. శనివారం, మంగళవారం స్వామి వారికి చాలా ఇష్టమని చెబుతారు.

- కాయల నాగేంద్ర

ఆధ్యాత్మికం

# మామిడి పండ్లతో ఇడ్లీలు..

తియ్యటి మామిడి పండ్లంటే ఇష్టపడని వారుండరు. వేసవిలో మాత్రమే లభించే వీటి కోసం కళ్లు కాయలు కావేలా ఎదురుచూసేవాళ్లు ఎందరో? మామిడి పండుని ముక్కలుగా, రసంగా, ఇలా ఎన్నో రకాలుగా తీసు కోవడం తెలిసిందే. అఇయతే వీటితో నోరూరించే ఇడ్లీలు కూడా తయారుచేసు కోవచ్చు. మరి అదెలాగో చూద్దామా?



**కావాల్సినవి.....**

◗ మామిడి పండు గుజ్జు-రెండు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్ స్పూన్లు, ఇడ్లీ రవ్వ-రెండు కప్పులు, చక్కెరపొడి - అర కప్పు, యాలకుల పొడి-అర టీస్పూను, మిరియాలు పొడి-పావు టీస్పూను, పెరుగు-అరకప్పు, పాలు-అరకప్పు, ఉప్పు-రుచికి తగినంత, జీడిపప్పు-గార్నిష్‌కి తగినన్ని.

**తయారీ...** బాణలిలో రెండు స్పూన్ల నెయ్యి వేసి జీడిపప్పుని దోరగా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఆ నేతిలోనే ఇడ్లీ రవ్వను సన్నని మంట మీద వేయించుకోవాలి.

◗ ఒక పెద్ద బౌల్‌లో మామిడి పండు గుజ్జు, చెక్కర పొడి ఉప్పు, పెరుగు, యాలకుల పొడి, మిరియాల పొడి, వేయించిన ఇడ్లీ రవ్వ వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని రెండు గంటలాపాటు నానబెట్టాలి

◗ రెండు గంటల తర్వాత ఈ పిండిలో కొద్ది కొద్దిగా పాలు పోస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి.

◗ ఇడ్లీపాత్రకు నెయ్యి రాసుకుని పిండి వేయాలి. దోరగా వేయించిన జీడిపప్పుపలుకులను ఇడ్లీ పిండి పైన గార్నిష్ చేయాలి. 5. 20 నిమిషాల పాటు సాధారణ మంటపై ఇడ్లీను పూర్తిగా ఉడకనిస్తే ఎంతో రుచిగా ఉండే మామిడి పండు ఇడ్లీ రెడీ. ఐదు నిమిషాలాగి సర్వ్ చేసుకుంటే సరిపోతుంది. మామిడి పండ్లు దొరికే ఈ వేసవిలో వీటినిట్రై చేయచ్చు. ❑

# రక్తపోటు అదుపులో..

**కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే రక్తపోటు సాధారణంగా ఉండేలా చూసుకోవచ్చు.**

◗ సోడియం, పొటాషియం సమతౌల్యం కోసం శుద్ధి చేయని నల్ల ఉప్పు లేదా రాతి ఉప్పు వాడాలి. తెల్లని ఐయో డైజ్డ్ ఉప్పులో సోడియం మాత్రమే ఉంటుంది. ఆ ఉప్పులో పొటాషియం ఉండదు.

◗ బాగా వేగించిన ఆహారపదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్ పోషకాలను గ్రహించనీయవు. ఈ ఫుడ్స్ సోడియం, పొటాషియం శాతాన్ని, నీటి శాతాన్ని మారుస్తాయి. దీని ఫలితంగా రక్తపోటులో హెచ్చుతగ్గులు వస్తాయి.

◗ ఇంటి వద్ద తయారుచేసుకున్న పచ్చళ్లలో ఉండే ఆరోగ్యకర బ్యాక్టీరియా రక్తపోటును అదుపులో ఉంచడంలో సాయపడుతుంది. అలాగే రకరకాల చిరు, పప్పు ధాన్యాలతో తయారైన పాపడ్స్‌లోని నల్ల మిరి యాలు, జీలకర్ర ఆరోగ్యానికి మంచి చేస్తాయి.

◗ రక్తపోటు అదుపులో ఉంటే చాలా అనారోగ్యాలు దరిచేరవు. సరిపోను నిద్ర, విశ్రాంతి శరీరానికి చాలా అవసరం.

◗ రోజూ కాసేపు నడవడంవల్ల రక్తపోటు సాధరణంగా ఉం టుంది. కార్డియో, యోగ వంటి వ్యాయామాలు దీర్ఘకాలికంగా రక్తపోటును నియంత్రిస్తాయి. ❑

# మళ్లీ కాలుదువ్వుతున్న ఆర్సీబీ, ఎల్ఎస్జీ



**లక్నో:** ఐపిఎల్ 2023 సీజన్‌లో రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి లక్నో సూపర్ జెయింట్స్‌తో కాలుదువ్వుతోంది. పాయింట్లపట్టికలో ఆరోస్థానంనుంచి ఐదోస్థానానికి వచ్చిన ఆర్సీబీ మరోసారి ఎల్ఎస్జీపై తలపడుతోంది. చివరి రెండుమ్యాచ్‌ల్లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈనెల 18, గుజరాత్ టైటాన్స్‌తో 2ఈనెల 21తో విజయం సాధిస్తే ఆర్సీబీ నేరుగా ప్లే ఆఫ్స్‌చేరే అవకాశం ఉంది. అయితే ఇతర జట్ల ఫలితాలుకూడా ఆర్సీబీ అనుకూలంగా ఉంటేనే జరుగుతుంది. మూడునాలుగు స్థానాల్లోని ముంబయి, లక్నో జట్లు కనీసం ఒక్కోమ్యాచ్ ఆడాలి. పంజాబ్‌కింగ్స్‌కూడా ఓమ్యాచ్ ఆడితే ఆర్సీబీకి ప్లే ఆఫ్స్ సలువవుతుంది. ఆర్సీబీ విజయం నేపథ్యంలో ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఎల్ఎస్‌జితో తలపడే అవకాశం ఉందని ఫ్యాన్స్ చెపుతున్నారు. లక్నో సూపర్‌జెయింట్స్‌కూడా ఆర్సీబీని అభినందిస్తూ కయ్యానికి కాలుదువ్వుతున్నారు. ఎలిమినేటర్‌లో కలుసుకుందామని సవాల్ విసిరింది. ఇపుడు ఐపిఎల్‌లో లక్నో బెంగళూరు జట్లపోరాటం భారత్ పాక్ జట్ల మ్యాచ్‌గా మారిపోయింది. ఇటీవలే గౌతమ్‌గంభీర్, కోహ్లీలమధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఈరెండుజట్లు పతాకస్థాయిలోప్రచారానికి వచ్చాయి. ఇపుడు ఆర్సీబీ లక్నో మళ్లీ తలపడితే అసలు సిసలు మజా దక్కనుందని ఫ్యాన్స్ కామెంట్‌చేస్తున్నారు. అయితే ఎల్ఎస్జీ, ఆర్సీబీ ఎలిమినేటర్‌లో తలపడాలంటే ముంబయి ఇండియన్స్ తమ చివరి రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చూడాల్సిందే.





# స్టేడియం చుట్టూ కలియ తిరిగిన ధోనీ

## వచ్చే సీజన్‌కు సైతం ఆడతాడు: సిఎస్కే సిఇఒ

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాది ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ఇవ్వబోతున్నట్లు జోరుగా వార్తలు వస్తున్నాయి. కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సిఎస్కే ఆడింది. ఈమ్యాచ్ ముగిసాక స్టేడియం మొత్తం కలియ తిరిగి ధోనీ అభిమానులకు అభివాదంచేస్తూ థ్యాంక్స్ చెప్పాడు. అలాగే ధోనీవద్దకి వెళ్లిన దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆటోగ్రాఫ్ తీసుకోగా కొంతమంది యంగ్‌క్రికెటర్లు కూడా ఆతడిని అనుసరించారు. దాంతో ధోనీ ఈఏడాది ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పేస్తున్నాడని ప్రచారం ఊపందుకుంది. మ్యాచ్‌ముగిసాక ధోనీ స్టేడియం మొత్తం తిరగడానికి కారణం ఉంది. కరోనాకారణంగా మూడేళ్ల తర్వాత చేపాక్‌లో మళ్లీ చెన్నై టీమ్ మ్యాచ్‌లు ఆడింది. అలాగే ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై ఆడిన చివరి లీగ్‌మ్యాచ్‌కూడా ఇదే. దాంతో స్టేడియానికి పెద్దసంఖ్యలో చెన్నై ఫ్యాన్స్ వచ్చారు. అందుకోసమే ధోనీ వారికి థ్యాంక్స్ చెప్పాడు. ఇక రిటైర్మెంట్ రూమర్స్‌కు సైతం ఓకారణంగా ఉంది. ధోనీ గతంలో తాను చేపాక్‌లోనే ఐపిఎల్‌కి గుడ్‌బై చెప్పాన న్నాడు. కానీ సిఎస్కే సిఇఒ కాశీవిశ్వనాధన్ వివరణ ఇస్తూ ధోనీ నెక్స్ సీజన్‌లోకూడా ఆడతాడని, ఫ్యాన్స్ ఇలాగే సపోర్టు చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఇటీవలే సురేష్‌రైనా ధోనీ వచ్చే సీజన్‌లో కూడా ఆడతాడని చెప్పిన సంగతి తెలిసిందే. కాగా స్టేడియంలోకలియ తిరిగినధోనీ తన సీనియర్ సునీల్ గవాస్కర్ కోరికమేరకు ఆయన షర్ట్‌పై ఆటోగ్రాఫ్‌చేయడం అభిమానులను ఆకర్షించింది.

# టి20లనుంచి రోహిత్, కోహ్లీలను తప్పించాలి

## మాజీ హెడ్ కోచ్ సూచనలు



**ముంబయి:** భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీలను టి20 ఫార్మాట్‌నుంచి తప్పించి యువక్రికెటర్లకు ఛాన్స్ ఇవ్వాలని టీమిండియా మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సూచించాడు. వచ్చే ఏడాదిజూన్‌లో టి20 వరల్డ్‌కప్ 2024 జరుగుతుంది. అప్పటికి యువ క్రికెటర్లతో జట్టును సిద్ధంచేయాలని భారత సెలక్టర్లకు సూచించిన రవిశాస్త్రి ఫామ్‌లో ఉన్న యువ ఆటగాళ్లకుఛాన్స్ ఇవ్వాలనికోరారు. మెగా టోర్నీ ముంగిట జరిగే టి20 సిరీస్‌లో ఛాన్స్‌లు ఇవ్వడంద్వారా వారిని రాటుదేల్చ వచ్చన్నాడు. కోహ్లీ, రోహిత్‌లు ఇప్పటికే అన్నిఫార్మాట్లలో నిరూపించుకున్న ఆటగాళ్లని గుర్తుచేసిన రవిశాస్త్రి వాళ్ల సామర్థ్యం గురించి అందరికీ తెలుసన్నారు. దాంతో వారిని టి20నుంచి గతప్పించి వన్డే టెస్టులకు ఫ్రెష్‌గా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలనిసూచించాడు. బిజి షెడ్యూలు కారణంగా ఆటగాళ్లలో చికాకు పెరుగుతోందని వర్క్‌లోడ్‌మేనేజ్‌మెంట్‌పైనా శ్రద్ధపెట్టాలనికోరారు. భారత జట్టు జూన్ ఏడునుంచి ఆస్ట్రేలియాతో ఐసిసి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌ని ఆడనుంది. కానీ భారత జట్టులోని చాలామంది ఆటగాళ్లు ఈనెల 28వరకూ జరిగే ఐపిఎల్ 2023 ఆడుతూ బిజీగా ఉన్నారు. దాంతో ఆఫైనల్‌ముందు ప్లేయర్లకు తగినంత రెస్ట్ దొరికే అవకాశం లేదు. దీనిపైనా విమర్శలు వస్తున్నాయి. కోహ్లీ వయసు ప్రస్తుతం 34 కాగా రోహిత్‌శర్మ వయసు 36. ఫిట్‌నెస్, ఫామ్ ఆధారంగాచూసుకున్నా మూడు ఫార్మాట్లలోనూ ఇద్దరూ రెగ్యులర్‌గా మ్యాచ్‌లు ఆడటంకష్టం. దాంతో టి20లను వదిలేయడంద్వారా వన్డేటెస్టుల్లో ఆడుతూ మరికొంతకాలం కెరీర్‌ను పొడిగించుకోవచ్చని రవిశాస్త్రి చెప్పాడు. ఇంగ్లండ్; ఆసీస్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ప్లేయర్లు ఇలాగేచేస్తున్నారని, భారత సెలక్టర్లుకూడా ఈ దిశగా వేయాలన్నాడు.

## కెప్టెన్‌సహా జట్టుమొత్తానికి

# ఐపిఎల్ జరిమానా



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌పై విజయం సాధించి ప్లే ఆఫ్ ఆశలను సజీవంగా ఉంచుకున్న కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు షాక్‌తగిలింది. నిర్ణీత సమయంలో బౌలింగ్ పూర్తిచేయనందుకుగాను ఆ జట్టుకు జరిమానా పడింది. ఈ మేరకు మ్యాచ్ రిఫరీ కెప్టెన్ నితీష్‌రాణాకు 24 లక్షలు జరిమానా విధించారు. ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్‌తో పాటు మిగిలిన ఆటగాళ్లకు కూడా జరిమానా పడింది. ఆటగాళ్లకు ఆరులక్షలు లేదా మ్యాచ్‌ఫీజులో 25శాతం ఏది తక్కువైతే ఆమొత్తం జరిమానా విధించారు. ఈసీజన్‌లో గతంలోనే ఓమ్యాచ్‌లో కోల్‌కత్తా జట్టు స్లో ఓవర్‌రేటు నమోదుచేసింది. రెండోసారి కూడా నిర్ణీత సమయంలో ఒక ఓవర్ తక్కువగా వేయడంతోజరిమానా పడింది. అంతేకాకుండా చెన్నైతో మ్యాచ్‌చివరి ఓవర్‌లో కెకెఆర్ నిబంధనల ప్రకారం 30 యార్డ్స్ సర్కిల్ బయట నలుగురు ఫీల్డర్లతోనే మ్యాచ్‌ను పూర్తిచేయాల్సి వచ్చింది. ఐపిఎల్ లీగ్‌లో ప్రతిజట్టుకూడా నిర్ణీత 20 ఓవర్ల కోటాను 90 నిమిషాల్లోనే వేయాల్సి ఉంటుంది. మ్యాచ్‌మధ్యలో ఉండే రెండు స్ట్రాటజిక్ టైమౌట్‌లు డిఆర్ఎస్‌లు అంపైర్ రివ్యూలకు పట్టిన సమయానికి అందులోనుండి మినహాయింపు ఉంటుంది. తొలిసారి టైమ్‌కు ఓవర్లు పూర్తిచేయకపోతే కేవలం కెప్టెన్‌కకు మాత్రమే 12 లక్షలు ఫైన్‌వేస్తారు. రెండోసారి జరిగితే కెప్టెన్‌కు రెట్టింపు జరిమానా వేయడంతోపాటు ఆటగాళ్లకు కూడా జరిమానాలు వేస్తారు. మూడోసారి రిపీట్ అయితేమాత్రం కెప్టెన్‌కు 30 లక్షల జరిమానాతోపాటు ఓ మ్యాచ్ ఆడకుండా నిషేధం విధిస్తారు. మిగిలిన ఆటగాళ్లకు 12 లక్షలు లేదా మ్యాచ్‌ఫీజులో 50శాతం పెనాల్టీ వేస్తారు. ఆదివారం జరిగిన చెన్నై మ్యాచ్‌లో కోల్‌కత్తాజట్టు ప్లే ఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. అయితే అంతకుముందు మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో తొమ్మిది వికెట్లతేడాతో ఓడిపోవడం జట్టు నెట్‌రన్‌రేట్‌పై ప్రతికూల ప్రభావంచూపించింది. లీగ్‌దశలో భాగంగా కెకెఆర్ లక్నోసూపర్‌జెయింట్స్‌తో చివరి మ్యాచ్ ఆడనుంది. ఈమ్యాచ్‌లో విజయం సాధిస్తే ప్లేఆఫ్స్ ఉంటాయి. కానీ నేరుగా ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించదు. ఇతర జట్ల ఫలితాలు అనుకూలంగా వస్తేనే ముందంజలో ఉంటుంది.

# రద్దులపద్దులోకి 'సాఫ్ట్ సిగ్నల్' రూల్!

**న్యూఢిల్లీ:** క్రికెట్‌వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరిగిన సాఫ్ట్ సిగ్నల్ నిబంధనను రద్దుచేస్తున్నట్లు ప్రచారం జరగుతోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023 ఫైనల్ సందర్భంగా ఈమేరకు అంతర్జాతీయ క్రికెట్ మండలి తన నిర్ణయాన్ని అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ నుంచి ఈ రూల్ అదృశ్యం అవుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఔట్ క్యాచ్ లేదా నాటౌట్ విషయంలో సందేహం తలెత్తినపుడు ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించేముందు తమ విచక్షణకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునేందుకు వెసులుబాటు ఇచ్చే నిబంధనే సాఫ్ట్ సిగ్నల్. క్రికెట్ నిబంధనలు రూపొందించే ఎంసిసి ప్రకారం అంపైర్ ఔట్‌కానీ నాటౌట్‌కానీ ఏదో ఒక నిర్ణయాన్ని ఆన్‌ఫీల్డ్ అంపైర్ తనవైపునుంచి తప్పనిసరిగా ప్రకటించాలి. టెక్నాలజీ ఎంతపెరిగినా ఆపరేట్ చేసేది మనుషులే కాబట్టి పూర్తిగా సాంకేతికతపైనే ఆధారపడకుండా అంపైర్ల విచక్షణకు కూడా ఛాన్స్ ఇవ్వాలనేది సాఫ్ట్‌బాల్ సూత్రం. ఎల్బీడబ్ల్యుల విషయంలో అంపైర్స్‌కాల్‌ను అమలుచేస్తోంది.బౌలర్ ఎండ్‌నుంచి ఆన్‌ఫీల్డ్ అంపైర్ ఒక బ్యాటర్ ఔట్ అయ్యాడా లేదంటే నాటౌటా అన్న అంశాన్ని తన కళ్లతోపరీక్షించిన తర్వాత ఒకవేళ సందేహం ఉంటే తన నిర్ణయాన్ని చెప్పడంతోపాటు థర్డ్ అంపైర్ సహాయాన్నికూడా తీసుకుంటాడు. థర్డ్ అంపైర్ రీప్లేలో అంశాలు గమనించాక ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయాన్ని వ్యతిరేకించే రుజువులుంటే ఆతడి నిర్ణయాన్నే ఫైనల్ చేస్తాడు. రీప్లేలోకూడా స్పష్టంగా లేకుండా ఇన్‌కన్‌క్లూజివ్ విషయాల్లో ఆన్‌ఫీల్డ్ అంపైర్ డెసిషన్‌కే కట్టుబడి ఉంటారు. ఒక్కోసారి రీప్లేలో క్లియర్‌గా కనిపించినా ఆన్‌ఫీల్డ్ అంపైర్ నిర్ణయం ప్రకారమే నడుచుకోవడం వివాదాలకు సైతం దారితీసింది.

# క్రూడాయిల్ ధరలు డౌన్!

**ముంబై, మే 15:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర ప్రస్తుతానికి భారీగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కంటికి 73.80 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ ధర ఇంకా తక్కువగా నమోదైంది. 69.73 డాలర్ల వదనంద ట్రేడింగ్ రికార్డయింది. ఆదివారంతో పోలిస్తే ఈ రెండు చోట్లా క్రూడాయిల్ ధరలు తగ్గుదల కనిపించింది. ఈ పరిస్థితుల్లో ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను వెల్లడించాయి. 11 నెలలుగా వాటి రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఢిల్లీలో పెట్రోల్ లీటర్ ఒక్కంటికి రూ.96.72 పైసలు, డీజిల్ ధర రూ.89.62గా పలుకుతోంది. ముంబైలో పెట్రోల్ ధర రూ.111.35 నుంచి రూ.106.35కు చేరింది. డీజిల్ ధర రూ.94.28, కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.106.03గా ఉండగా, డీజిల్ ధర రూ.92.76గా ఉంది. చెన్నైలో పెట్రోల్‌ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24గా నమోదైంది. బెంగళూరులో పెట్రోల్ ధర రూ.101.94గా ఉండగా, డీజిల్‌ధర రూ.87.89 గా ఉంటోంది. లక్నోలో పెట్రోల్ ధర రూ.96.57గా ఉండగా, డీజిల్ ధర రూ.89.76గా ఉంది. విశాఖ పట్నంలో పెట్రోల్ ధర రూ.110.48గా ఉండగా, డీజిల్ ధర రూ.98.38గా ఉంది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38గా ఉంది. హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.109.66గా ఉండగా, డీజిల్ ధర రూ.97.82గా ఉంది. పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24గా ఉండగా 94.04 రూపాయలుగా ఉంది.



# దిగివచ్చిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, మే 15:** దేశీయ హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం గణనీయంగా తగ్గి మైనస్‌లోకి వెళ్లింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి నెల్లో అంటే ఏప్రిల్‌లో మైనస్‌గా నమోదైంది. ఏప్రిల్‌లో 0.92 శాతంగా నమోదైంది. మార్చిలో



డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం 1.34 శాతం మేర నమోదు కాగా, ఆ తర్వాతి నెల అంటే ఏప్రిల్‌లో 0.92 శాతానికి పడిపోయింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ వివరాలను వెల్లడించింది. హోల్ సేల్ ప్రైస్ ఇండెక్స్ ద్రవ్యోల్బణం మైనస్‌కి వెళ్లడం మూడు సంవత్సరాల తర్వాత ఇదే తొలిసారి. 2020జూన్‌లో కూడా డబ్ల్యూపిఐ ఇన్‌ఫ్లేషన్ మైనస్‌లో వెళ్లింది. ఆ స్థాయిలో పడిపోవడం మళ్లీ ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం పతనం కావడం వరుసగా ఇది 11వ నెల. ప్రాథమిక వస్తువుల ద్రవ్యోల్బణం మార్చిలోఓ 2.40 శాతం కాగా, ఏప్రిల్‌లో 1.60 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 0.93 శాతానికి తగ్గింది. అంతకుముందు నెలలో ఈ సంఖ్య 8.96 శాతంగా రికార్డయింది. తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మార్చిలో 0.77 శాతంగా నమోదు కాగా, ఏప్రిల్‌లో 2.42 శాతానికి పడిపోయింది. ఏప్రిల్‌లో ఆహార ధరల ద్రవ్యోల్బణం 0,17 శాతానికి తగ్గింది. మార్చిలో ఇది 2.32 శాతంగా ఉండేది. కొంతకాలంగా డబ్ల్యూపిఐ ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోన్న విషయం విదితమే. జనవరిలో 4.73 శాతంగా నమోదు కాగా, ఆ తర్వాత నెల అంటే ఫిబ్రవరిలో 3.855 శాతం, మార్చిలో 1.34 శాతానికి దిగజారింది. డబ్ల్యూపిఐ పతనం కావడం వల్ల రిటైల్ ధరలతో పాటు వాటి పెరుగుదలను నియంత్రించే అవకాశం ఉందంటున్నారు. ధరల తగ్గుదలపై సానుకూల ప్రభావం చూపుతుందనే అంచనాలు వ్యక్తమవుతోన్నాయి. దేశీయ కన్జ్యూమర్ ఇండెక్స్ ప్రైస్‌లో కూడా తగ్గుదల చోటు చేసుకుంది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో బాగా తగ్గింది. 18 నెలల కనిష్ఠ స్థితికి అంటే 4.70 శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంకు ప్రకటించిన మానిటరింగ్ పాలసీలో పొందుపరచిన విధానాల వల్ల ధరల పెరుగుదలకు సంబంధించిన ఈ కన్జ్యూమర్ ఇండెక్స్ ప్రైస్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం.

# వాణిజ్యం

## ఉద్యోగులకు ఇన్ఫోసిస్ భారీ గిఫ్ట్

### రూ.64 వేల కోట్ల షేర్లు కేటాయింపు

**ముంబై, మే 15:** దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ తమ ఉద్యోగులకు భారీ కానుక ప్రకటించింది. రనూ.64 కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. ఈ మేరకు 5,11,862 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు స్టాక్ ఎక్ఛేంజీలకు తెలియచేసింది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం, 5,11,862 షేర్ల విలువ దాదాపు రూ.64 కోట్లు. దీనికి సంబంధించి మరిన్ని వివరాలను తెలియచేస్తూ, 2015 స్టాక్ ఇన్వెంటివ్ కాంపెన్సేషన్ ప్లాన్ కింద 1,04,335 ఈక్విటీ షేర్లు, ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిమ్ ప్రోగ్రామ్ 2019 కింద 4,07,527 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ తెలిపింది. ఈ కేటాయింపు తర్వాత కంపెనీ విస్తరించిన షేర్ కేపిటల్ రూ.2,074.9 కోట్లకు చేరుకుంది. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రాం



2న019 కింద పొందిన షేర్లకు సంబంధించి ఎలాంటి లాక్-ఇన్ పీరియడ్ ఉండదు. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ 2019 ఉద్దేశం ఈ పనితీరు ఆధారిత స్టాక్ గ్రాంట్ ప్రోగ్రామ్ ద్వారా కీలక ప్రతిభను ప్రోత్సహించడం, నిలుపుకోవడం, ఆకర్షించడం. అలాగే కంపెనీలో ఉద్యోగుల యాజమాన్యాన్ని విస్తరించడం, ఇన్ఫోసిస్ ఉద్యోగులందరూ ప్లాన్‌లో పాల్గొనడానికి అర్హులు. ఈ ప్లాన్ కింద నిరోధిత స్టాక్ యూనిట్ల మంజూరు కోసం ఉద్యోగుల అర్హతను వారిస్థాయి, పనితీరు, ఇతరప్రమాణాల ఆధారంగా కంపెనీ నిర్ణయిస్తుంది. ఇన్ఫోసిస్ ఎక్స్‌పాండెడ్ స్టాక్ ఓనర్‌షిప్ ప్రోగ్రామ్ 2019 కింద ఇవ్వబడిన నిరోధిత స్టాక్ యూనిట్ వెస్టింగ్ వ్యవధి అవార్డు తేదీ నుంచి కనిష్టంగా సంవత్సరం, గరిష్టంగా మూడేళ్ల వరకు ఉంటుంది. ఉద్యోగిని తొలగించినప్పుడు లేదా రాజీనామా చేసిన సందర్భంలో వెస్టింగ్ ప్రమాణాలు సంతృప్తి చెందకపోతే సంబంధిత అవార్డు ఒప్పందం కింద మంజూరు చేసిన నియంత్రిత స్టాక్ యూనిట్లు రద్దు అవుతాయని కంపెనీ పేర్కొంది.

# భారత్ మార్కెట్లపై విదేశీ ఇన్వెస్టర్లకు ధీమా



**ముంబై, మే 15:** భారత ఈక్విటీ మార్కెట్లపై విదేశీ పెట్టుబడి దారులు మరింత విశ్వాసం పెంచుకుంటున్నారు. అమెరికా ఫెడ్ మరోసారి కీలక వడ్డీరేట్లను పెంచే అవకాశాలు తక్కువగా ఉండడం, దేశీయ ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉండడం, త్రైమాసిక ఫలితాల్లో కంపెనీలు రాణించడం వంటి పరిణామాల మధ్య ఈ నెల మొదటి పక్షం రోజుల్లో విదేశీ ఇన్వెస్టర్లు దేశీయ మార్కెట్లలో రూ.23,152 కోట్లకుపైగా పెట్టుబడి పెట్టారు. దీంతో విదేశీ పోర్ట్ ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)ల 2023లో ఇప్పటి వరకు రూ.8,572 కోట్లతో నికర కొనుగోలు దారులుగా మారారని గణాంకాలు తెలిపాయి. అమెరికా ఆర్థిక గణాంకాలు మార్కెట్ అంచనాలకు అనుగుణంగా ఉండడంతో ప్రపంచ మాంద్యం కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ క్షీణత కొనసాగడంతో రూపాయ పటిష్టమవడం విదేశీ ఇన్వెస్టర్లు దేశీయంగా పెట్టుబడులను కొనసాగించేందుకు కారణమని నిపుణులు అభిప్రాయపడ్డారు. డిపాజిటరీల డేటా ప్రకారం, మే 2-12 మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీల్లో రూ.23,152 కోట్ల నికర పెట్టుబడులు పెట్టారు. ఇదే సమయంలో ఈ యేడాది తొలిరెండు నెలల్లో ఎఫ్‌పిఐలు రూ.34వేల కోట్లకుపైగా నిధులను ఉపసంహరించుకున్నారు. రంగాల వారీగా చూస్తే ఫైనాన్స్‌లో విదేశీ ఇన్వెస్టర్లు అత్యధిక పెట్టుబడులు పెట్టారు. ఆ తర్వాత కేపటిల్‌గూడ్స్, ఆటోరంగాల్లో అధికంగా షేర్లను కొన్నారు.


# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే ధోరణిలో పయనించాయి. దీంతో వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాలు నమోదయ్యాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఐదు నెలల గరిష్టం వద్ద ట్రేడింగ్‌ను ముగించాయి. సెన్సెక్స్ చివరికి 317.81 పాయింట్లు లాభపడి 62,345.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.05 పాయింట్లు పెరిగి 18,398.85 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ 13 పైసలు క్షీణించి రూ.82.31 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, ఐటిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్, ఎల్అండ్‌టి, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. మారుతి సుజుకీ, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో టాటా మోటార్స్ ప్రకటించిన ఫలితాలు ఇన్వెస్టర్లను నచ్చడంతో ఈ షేర్లు 2.80శాతం పెరిగి రూ.530.45 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో 4శాతానికిపైగా పెరిగి యేడాది గరిష్టానికి చేరింది. మార్చితో ముగిసిన త్రైమాసికంలో కల్యాణ్ జ్యుయేల్లర్స్ సోమవారం ప్రకటించింది. ఏకీకృత ప్రాతిపదికన నికర లాభంలో 3.11 శాతం పెరిగింది. ఆదాయం రూ.3,396 కోట్లకు చేరింది. ఈ షేరు 1.84 శాతం క్షీణించి రూ.106.55 వద్ద నిలిచింది.



# డీమార్ట్ నికర లాభం రూ.505.26 కోట్లు

**ముంబై, మే 15:** డీమార్ట్ బహిరంగ మార్కెట్‌లో పోల్చుకుంటే అన్ని రకాల నాణ్యమైన వస్తువులను కాస్త తక్కువ ధరకే, ఒకేచోట లభించే హైపర్ రిటైల్ చైన్ మార్కెట్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపుపొందింది. డీ మార్ట్ ఈ ఆర్థిక సంవత్సరం నాలుగవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. నికర లాభం రూ.505.26 కోట్ల రూపాయలతో 8.3 శాతం మేర నెట్ ప్రాఫిట్‌ను నమోదు చేసింది. 2021-22 ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంతో పోలిస్తే 39 కోట్ల రూపాయలు అధికం. గత యేడాది ఇదే కాలానికి డీమార్ట్ 466.35 కోట్ల రూపాయలను ఆర్జించింది. ఈ సారి ఈ మొత్తం 505 కోట్ల రూపాయలకు చేరింది. మొత్తం ఆదాయంలో 21.11 శాతం మేర వృద్ధి కనిపించింది. 10,337.12 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ మొత్తం 8,606.09 కోట్ల రూపాయలుగా నమోదైంది. యేడాది మొత్తానికి ఎర్నింగ్ బిఫోర్ టాక్స్, డిప్రియేషన్స్ అండ్ అమోర్టైజేషన్‌ను పరిగణనలోకి నమోదైన రాబడి టాక్సులు పోనూ 783 కోట్ల రూపాయలుగా తేలింది. ఈ నాలుగో త్రైమాసికంలో దేశవ్యాప్తంగా 18 కొత్త డీమార్ట స్టోర్స్‌ను తెరిచింది అవెన్యూ సూపర్‌మార్ట్స్. దీనితో ఈ సంఖ్య 324కు చేరినట్లు కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. ఇక్కడి వరకు అంతా బాగానే ఉన్నప్పటికీ, ఫలితాలను వెల్లడించిన తర్వాత అవెన్యూ సూపర్‌మార్ట్స్ షేర్ల ధరలు భారీగా నష్టపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సోమవారం షేరు ధర రూ.138.20 మేర క్షీణించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.